ప్రజాశక్తి

బుధవారం 27 ఆగస్టు 2025

1

అనంతపురం

శ్రీ సత్యసాయి

రావయ్యా.. వినాయకా..!

- ఉమ్మడి జిల్లాలో చవితి వేడుకలు
- వీధుల్లోనే సందడి... ఇళ్లలో మొక్కుబడే..
- వాడవాడలా వినాయక విగ్రహాల ఏర్పాటు

మిగతా 5లో

ముఖ్యమంత్రి పర్యటనకు స్థల పరిశీలన

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సెప్టంబర్ 6వ తేదీన జిల్లా పర్యటనకు సంబంధించి స్థలాన్ని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. రాప్తాడు మండలం గంగులకుంట గ్రామం వద్ద, ఆటోనగర్ వద్ద ఉన్న స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కేశవనాయుడు, డీఎస్పీ వెంకటేశులు పాల్గొన్నారు.

నిత్యావసర సకులు అందజేస్తున్న నిత్యసురభి ట్రస్టు సభ్యులు

పేద కుటుంబానికి నిత్యావసరాలు పంపిణీ

అనంతపురం : నిత్యసురభి ఛారిటబుల్ ట్రస్టు, పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో ఛైర్‌పర్సన్ ఎస్.నిర్మలమురళి, ట్రస్టు సభ్యురాలు సౌధామని పేద ఒంటరి మహిళలకు రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులు అందించారు. ట్రస్టు సభ్యురాలు సౌధామణి కుమార్తె గౌరీ, మరో సభ్యులు వాణిశ్రీ, బద్రీనాథ్ కుమారుడు శ్రేయష్ పుట్టినరోజులను పురస్కరించుకుని మంగళవారం పుట్టినిల్లు ఆశ్రమంలో రెండు నెలలకు సరిపడా 35 రకాల వస్తువులతో పాటు ఒక బియ్యం ప్యాకెట్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు లక్ష్మి, సుమిత్ర, కావ్య, చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

వినాయక మండపాల వద్ద జాగ్రత్తలు పాటించాలి

డిఇఇ నాగేంద్రకుమార్

గుంతకల్లు : పట్టణ, గ్రామాల్లో వినాయక మహోత్సవ మండపాలు ఏర్పాటు చేసుకునే భక్తులు విద్యుత్ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్ శాఖ డివిజినల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు ఎస్.నాగేంద్రకుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినాయక మండపాలను విద్యుత్ లైన్లకు దూరంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. విద్యుత్ డెకరేషన్లు, ప్రకాశవంతమైన లైట్లు, వైర్లను అనుభవం ఉన్న వారితో ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రధాన విద్యుత్ లైన్లకు ఇష్టారాజ్యంగా వైర్లను తగిలించుకోరాదన్నారు. ఊరేగింపు రోజు విద్యుత్ లైన్లకు తగలకుండా జాగ్రత్తగా తీసుకెళ్లాలన్నారు. వినాయక మండపాల వద్ద విద్యుత్తు వైర్లకు జాయింట్ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

29న కౌన్సిల్ సమావేశం

గుంతకల్లు : ఈనెల 29న స్థానిక కౌన్సిల్ సమావేశం మందిరంలో కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ నయీమ్‌అహ్మద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ నంగినేని భవాని అధ్యక్షతన నిర్వహించనున్న సమావేశానికి కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, మీడియా ప్రతినిధులు హాజరు కావాలని కోరారు.

అంబేద్కర్ భవన్ ఏర్పాటుకు వినతి

బుక్కరాయసముద్రం :శింగనమల నియోజకవర్గం లోని బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో అంబేద్కర్ భవన్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ కోరారు. ఈమేరకు అనంతపురంలో నిర్వహించిన అనంతపురం జిల్లా టిడిపి పార్లమెంటు కమిటీ సమావేశానికి హాజరైన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామిని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బుక్కరాయసముద్రంలో అంబేద్కర్ భవన్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని ఎస్సిల సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రత్యేక నిధులు ఇవ్వాలని కోరారు. అలాగే ఎస్సీ విద్యార్థుల వసతి గృహాల్లో అదనంగా కొత్త భవనాల ఏర్పాటు, మౌలిక సదుపాయాల కోసం నిధులు ఇవ్వాలని తెలిపారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

మంత్రికి బహుమతి అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రావణిశ్రీ

మట్టి వినాయక ప్రతిమలను పూజిద్దాం

కలెక్టర్ వినోద్‌కుమార్

మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్

ప్రజాశక్తి-అనంతపురం

ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను మాత్రమే పూజించాలని కలెక్టర్ వినోద్‌కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం నగరంలోని రామ్‌నగర్‌లో ఉన్న ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి (ఎపిపిసిబి) ప్రాంతీయ కార్యాలయం సమీపంలో 'మట్టి వినాయకుడిని పూజిద్దాం – పర్యావరణాన్ని రక్షిద్దాం' అంటూ పర్యావరణ అనుకూల వినాయక చవితి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రజలకు ఉచితంగా మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రజలు మట్టి గణేష్ ప్రతిమలను మాత్రమే ఉపయోగించాలని మరియు ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాలను నివారించాలని కోరారు. ఎందుకంటే అవి నీటి వనరులను కలుషితం చేస్తాయని, పర్యావరణ పరిరక్షణలో వ్యక్తుల పాత్రను కూడా వివరించారు. ప్రజలకు అవగాహన కల్పించడానికి మట్టి గణేష్ విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేయడంలో ఏపిపిసిబి చొరవను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎపిపిసిబి పర్యావరణ ఇంజినీర్ బివై మునిప్రసాద్, తహశీల్దార్ హరికుమార్, ఎపిపిసిబి అధికారులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు చేపట్టని వారికి నోటీసులు

మాట్లాడుతున్న తహశీల్దార్ రమాదేవి

ప్రజాశక్తి-గుంతకల్లు రూరల్

ప్రభుత్వం ఇచ్చిన స్థలాల్లో ఇంకా నిర్మాణాలు చేసుకోని వారికి నోటీసులు చేయనున్నట్లు తహశీల్దార్ రమాదేవి తెలిపారు. మంగళవారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన అధికారుల సమావేశంలో తహశీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా పట్టాలు పొంది ఇళ్ల నిర్మాణం చేసుకోకుండా పునాది వేసుకున్న, ఖాళీ స్థలం ఉంచుకున్న వారిని గురించాలన్నారు. ఇలాంటి వారు డిసెంబర్ ఆఖరిలోపు ఇల్లు నిర్మాణం పూర్తి చేసుకోవాలని, లేనిపక్షంలో పట్టాలు రద్దు చేయనున్నట్లు తెలిపారు. అంతేకాకుండా మధ్యంతర నిర్మాణంలో ఉన్న వారు ఇంటి నిర్మాణం పూర్తి చేయకపోయినా రెవెన్యూ యాక్ట్ నిబంధనల మేరకు హౌసింగ్ ద్వారా పొందిన రుణాలు కూడా రికవరీ చేయనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో, హౌసింగ్, వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

శింగనమలకు 30 టన్నుల జిప్సం రాక

శింగనమల : మండలంలో 30 టన్నుల జిప్సం అందుబాటులో ఉందని ఎఒ అన్వేష్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 50 కిలోల జిప్సమ్ బస్తా పూర్తి ధర రూ.262.2 కాగా రాయితీ పోను రైతు రూ.187.2 చెల్లించాల్సి ఉంటుందన్నారు. కావున జిప్సం కావాల్సిన రైతులు తీసుకెళ్లాలని కోరారు.

అలరించిన వినాయక చవితి వృత్తాంతం

వినాయక చవితి వృతాంతాన్ని వివరిస్తున్న విద్యార్థులు

గుంతకల్లు : పట్టణంలోని కొనకొండ్ల రోడ్డులోని వివేకానంద ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో అధ్యాపకులు విద్యార్థులతో చేయించిన వినాయక చవితి వృత్తాంతం విద్యార్థులను అలరించింది. ఈ సందర్భంగా ఆ పాఠశాల కరస్పాండెంట్ ఓంకారప్ప మాట్లాడుతూ విద్యార్థులకు వినాయక చవితి వృత్తాంతం, పండుగను వేషధారణలతో నాటిక రూపంలో తెలియజేశామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ మంజునాథ, ప్రధానోపాధ్యాయని నాగమణి, సిఇఒ శ్రీనివాస్, ప్రైమరీ పాఠశాల హెచ్ఎం సరోజమ్మ, అధ్యాపకులు పాల్గొన్నారు.

సుఖసంతోషాలు వెల్లివిరియాలి

వైసిపి జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి

ప్రజాశక్తి-అనంతపురం

తొలి పూజలు అందుకునే గణనాథుడి అనుగ్రహం పొంది సర్వవిఘ్నాలు తొలి సుఖసంతోషాలు వెల్లివిరియాలని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మంగళవారం ఒక ప్రకనలో ఆకాంక్షించారు. భక్తిశ్రద్ధలతో వినాయక చవితి పండుగ జరుపుకుని ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. ప్రతి ఇంటా సుఖసంతోషాలు నిండేలా విఘ్నేశ్వరుడి దీవెనలు లభించాలన్నారు. పండుగ సందర్భంగా ప్రజలంతా శాంతి, సామరస్యాలతో జీవించేలా విఘ్నేశ్వరుడు ఆశీర్వదించాలని ఆకాంక్షించారు. గణనాథుడి ఆశీస్సులతో మంచి పనులకు విఘ్నాలు తొలగిపోవాలని, ప్రజలందరికీ విజయాలు సిద్ధించాలని అనంత తెలిపారు. అందరూ మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని పేర్కొన్నారు.

వికలాంగుల పింఛన్లు తొలగిస్తే ఉద్యమం

సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాసులు

ఆందోళన చేస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-గుంతకల్లు రూరల్

వికలాంగుల పింఛన్లు తొలగిస్తే ఉద్యమాలు చేస్తామని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బి.శ్రీనివాసులు హెచ్చరించారు. ఈమేరకు మంగళవారం మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయం ముందు సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మెడికల్ రీ వెరిఫికేషన్ పేరుతో లక్షలాది మంది వికలాంగులకు మనోవేదకు గురి చేస్తూ వారి ఆత్మహత్యలకు కారణం అవుతోందన్నారు. కళ్లు, కాళ్లు, మతిస్థిమితం లేని వారికి నోటీసులు ఇప్పించి వారిలో భయాందోళన సృష్టిస్తున్నారన్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో కుటుంబ పోషణభారంగా మారడంతో వికలాంగులను రోడ్లపాలు అవుతున్నారన్నారు. కొంతమంది డాక్టర్ల ధనదాహంతో చేసిన దొంగ సర్టిఫికెట్లను ఆధారం చేసుకుని పింఛన్లు తొలగించడానికి సిద్ధమైన ప్రభుత్వం తప్పుడు సర్టిఫికెట్లతో దోపిడీకే పాల్పడుతున్న డాక్టర్లపై ఎందుకు చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అర్హులందరికీ పింఛన్లు మంజూరు చేయాలని, లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మారుతీప్రసాద్, కసాపురం రమేష్, రాముడునాయక్, తిమ్మప్ప, బాషా, వికలాంగులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వేరుశనగ బస్తా రూ.3వేలతో కొనుగోలు చేయాలి

కౌలు రైతు సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వెంకటేసులు

వేరుశనగ కాయలను పరిశీలిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-ఉరవకొండ

45 కిలోల వేరుశనగ బస్తాను రూ.3వేలు చెల్లించి కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కౌలు రైతుసంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వెంకటేశులు, మండల నాయకులు సుంకన్న కోరారు. మంగళవారం మండల పరిధిలోని పెద్దముష్టూరు గ్రామానికి చెందిన కౌలు రైతులు కె.నరసింహులు, బి.మల్లప్ప సాగు చేసి పొలంలో ఆరబోసిన వేరుశెనగ కాయలను పరిశీలించారు. ఈ సందర్భంగా సాగుకు అయిన పెట్టుబడి, దిగుబడి, ధర వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతులు పండించిన వేరుశనగ కాయలు 40 నుంచి 45 కిలోల ప్రకారం కొనుగోలు చేయాల్సిన వ్యాపారస్తులు, దళారీలు కుమ్మక్కై 55 కిలోల చొప్పున ఇస్తేనే కొనుగోలు చేస్తామని కౌలు రైతులను దోపిడీ చేస్తున్నారన్నారు. రాత్రనకా పగలనకా కష్టపడి పండించిన పంటలను కొనుగోలు చేసే సమయంలో తూకాల్లో అక్రమాలకు పాల్పడుతూ రైతు కుటుంబాల కష్టార్జితాన్ని దోచుకుంటున్నారని వాపోయారు. తూకాల్లో మోసం జరగకుండా ఉండాలంటే విజిలెన్స్ అధికారులు తనిఖీలు చేపట్టాలన్నారు. అలాగే పంటలకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించాలన్నారు.

28న రామకృష్ణారెడ్డి సంస్మరణ సభ

ప్రజాశక్తి-తాడిపత్రి

యల్లనూరు మండలంలోని వెన్నపూసపల్లి గ్రామంలో ఈనెల 28వతేదీన గురువారం రైతుసంఘం జిల్లా నాయకులు రాజారామిరెడ్డి తండ్రి రామకృష్ణారెడ్డి సంస్మరణ సభ నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ కమ్యూనిస్టు సానుభూతి పరుడిగా రామకృష్ణారెడ్డి అనేక సేవలు చేశారన్నారు. ముఖ్యంగా తన మరణాంతరం నేత్రదానం చేసి మరొకరి జీవితానికి వెలుగునిచ్చారన్నారు. కాగా సంస్మరణ సభకు సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప, రైతుసంఘం జిల్లా కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి, అవయవ, నేత్రదాన ప్రోత్సాహికులు పల్లవోలు రమణ, కౌలు రైతుసంఘం జిల్లా కార్యదర్శి బాల రంగయ్య, ప్రగతిశీల కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు సృజన శీను, ప్రజా కళామండలి జిల్లా కార్యదర్శి చంద్రన్న, తదితరులు హాజరుకానున్నట్లు తెలిపారు. కావున జిల్లాలోని రైతులు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి

డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ప్లారెన్స్ దీప



ఆర్టీసీ కండెక్టర్‌కు మొక్క అందజేస్తున్న దీప

ప్రజాశక్తి-పెద్దవడుగూరు

పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతిఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ప్లారెన్స్ దీపా పిలుపునిచ్చారు. డిఎఫ్ఒ విఘ్నేష్ అప్పారావు ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద ప్రజలకు మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దీపా మాట్లాడుతూ వినాయక చవితి పచ్చదనంతో జరుపుకోవాలని చిన్నవడుగూరు, పెద్దవడుగూరు గ్రామాల్లో ఉచితంగా మొక్కలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రైతులకు మొక్కలు కావాలంటే ఒక్కో పట్టాదారు పాస్‌బుక్కుకు వంద మొక్కలను ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

రాజకీయ రచ్చ ... భూ ఆక్రమణ చర్చ

రచ్చకెక్కుతున్న రాజకీయం
పోటా పోటీగా టిడివి, వైసిపి ప్రెస్ మీట్లు
బహిరంగ చర్చకు రావాలని సవాళ్లు

ప్రజాశక్తి - చిలమత్తూరు

చిలమత్తూరులో మంగళవారం హైటెన్షన్ వాతావరణం నెలకొంది. ఇటీవల హుస్సేన్‌పురం ఘటనలో దాడికి గురైన వైసిపి ఎంపీపీ పురుషోత్తంరెడ్డి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించగా, టిడిపి నాయకులు అక్కడి చేరుకుని రోడ్డుపై కూర్చొని నిరసన తెలిపారు. మండలంలో అవినీతి జరుగుతుందని వైసీపీ నేతలు ఆరోపిస్తూ మీడియా సమావేశం నిర్వహించారు. అయితే ఈ కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు టిడిపి నాయకులు అక్కడికి చేరుకుని రోడ్డుపై కూర్చొని నిరసన నిర్వహించారు. దీనివల్ల రెండు వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం ఏర్పడి వాగ్వాదం చోటుచేసుకుంది. ఇరువర్గాలు పరస్పరం ఆరోపణలు, ప్రతిఆరోపణలు చేస్తూ నినాదాలు చేశారు. వైసిపి నేతలు హుసేన్‌పురం దాడికి టిడిపి మద్దతుదారులే కారణమని ఆరోపించగా, టిడిపి నేతలు వైసిపి తప్పుడు ప్రచారం చేస్తూ కూటమి ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. పరిస్థితి తీవ్రరూపం దాల్చే అవకాశం కనిపించడంతో పోలీసులు ఇరువర్గాలను అడ్డుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.

వైసిపి ఎంపీపీపై బహిరంగ చర్చకు టిడిపి సవాల్

చిలమత్తూరులో రాజకీయ ఉద్రిక్తత మధ్య టిడిపి నాయకులు నాగరాజు యాదవ్ వైసిపి ఎంపీపీ పురుషోత్తంరెడ్డిపై బహిరంగ చర్చకు సవాల్ విసిరారు. ఈ మేరకు మండల కేంద్రంలో ఆందోళన అనంతరం టిడిపి నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. చిలమత్తూరు టిడిపి నాయకుడు నాగరాజు యాదవ్ మాట్లాడుతూ ఎంపీపీ గతంలో భూకబ్జాలకు పాల్పడ్డారని, వాటిని కప్పిపుచ్చుకోవడానికి తనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. అనంతరం ఎంపీపీ పురుషోత్తం రెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి నాగరాజు భూకబ్జాలకు పాల్పడి వైసిపి కార్యకర్తలపై దాడులకు ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు.

రోడ్డుపై బైటాయించి నిరసన తెలుపుతున్న టిడిపి నాయకులు

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి నాయకులు

సెజ్ భూముల్లో అక్రమాలు జరిగాయి : ఎంపిపి

చిలమత్తూరులో ఇటీవల దాడికి గురైన వైసీపీ ఎంపీపీ పురుషోత్తం రెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. సమాచారం తెలుసుకున్న టిడిపి నాయకులు ప్రెస్ మీట్ ను అడ్డుకోవాలని ప్రయత్నించారు. సెజ్ భూముల వ్యవహారాలపై టిడిపి నాయకుడు నాగరాజు అక్రమాలకు పాల్పడ్డాడని వైసీపీ ఎంపీపీ తీవ్ర ఆరోపణలు చేశారు. వైసీపీ కార్యాలయం ఎదుట రోడ్డుపై ఆందోళనకు దిగిన టిడిపి నాయకులు, "జై బాలయ్య" నినాదాలు చేశారు. వైసీపీ నేతలు "జై జగన్" అంటూ నినాదాలతో ప్రతిస్పందించారు. టిడిపి దాడులను తీవ్రంగా ఖండిస్తూ, భూసేకరణలో అనేక అవినీతి జరిగిందని విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా పురుషోత్తం రెడ్డి డిమాండ్ చేశారు.

తనిఖీలు నిర్వహిస్తున్న అధికారులు

ఎరువుల దుకాణాలు తనిఖీ

ప్రజాశక్తి - ముదిగుబ్బ

మండలంలోని ఎరువుల దుకాణాలను వ్యవసాయ, రెవెన్యూ, పోలీసు శాఖలు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించాయి. ఈ సందర్భంగా ఎరువుల షాపుల లోని లైసెన్సులను, స్టాకు రిజిస్టర్లను, బిల్లుబుక్కు లను పరిశీలించారు. డీలర్లు తప్పనిసరిగా లైసెన్సు కలిగి ఉండాలన్నారు. అనుమతి లేని ఎరువులను అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా రెండు ఎరువుల దుకాణాల్లో స్టాకు వ్యత్యాసం కారణంగా రూ. 17, 84,210 విలువ చేసే ఎరువుల విక్రయాలను నిలుపుదల చేశారు. యూరియా కొరత ఉన్నందున డీలర్లు ఒక్కో రైతుకు 2–3 బస్తాలకన్నా ఎక్కువగా విక్రయించకుండా చూసుకోవాలన్నారు. ఇకనుంచి మండల టీములు షాపులను నిరంతరం తనిఖీలు చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కదిరి ఏడిఏ సనావుల్లా, తహశీల్దార్ నారాయణస్వామి, మండల వ్యవసాయ అధికారి రవీంద్ర, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

మదర్ థెరీసాకు నివాళి

ప్రజాశక్తి - తలుపుల

మండల కేంద్రంలోని మూడు రోడ్ల కూడలిలో రూరల్ డెవలప్‌మెంట్ ఫ్రెండ్స్ ట్రస్ట్ మన్సూర్ ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా జన్మదినవేడులకను మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా మదర్ థెరిస్సా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఐ నరసింహుడు వికలాంగులకు దుప్పట్లు పంపిణీ చేశారు.

నేత్ర, అవయవదానంపై అవగాహన

అవగాహన కార్యక్రమంలో విద్యార్థులు, అధికారులు

ప్రజాశక్తి - హిందూపురం

నేత్ర, అవయవదానం చేయడం వల్ల సమాజానికి ఎంతో దోహదపడుతుందని రోటరీ క్లబ్ ప్రతినిధులు పేర్కొన్నారు. మంగళవారం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సేవా మందిరం ఏ.ఎం. లింగన్న ఉన్నత పాఠశాలలో అవయవదానంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. రోటేరియన్ గోవర్ధన్ రెడ్డి విద్యార్థులకు నేత్ర, అవయవదానం యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. అన్ని దానాలలోకెల్లా ఉత్తమమైన దానం అవయవదానం అని, మరణానంతరం కూడా మరొకరికి జీవనం ప్రసాదించవచ్చని ఆయన తెలిపారు. అవయవదానం చేయడానికి ముందు ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించి, దానిపై అవగాహన పెంచాల్సిన అవసరాన్ని వివరించారు. రోటరీ క్లబ్ అధ్యక్షులు ఎం.ఏ.కళ్యాణ్ కుమార్ మాట్లాడుతూ, నేత్ర, అవయవదానం ఒక గొప్ప మానవతా దృక్పథం అని, దీనివల్ల నిస్సహాయ స్థితిలో ఉన్న ఎంతో మంది జీవితాల్లో వెలుగులు నింపవచ్చని చెప్పారు. ప్రతి ఒక్కరూ అవయవదానంపై అవగాహన పెంచుకొని, మరణానంతరం తమ అవయవాలను దానం చేయడానికి ముందుకు రావాలని కోరారు. క్లబ్ కార్యదర్శి ఏ.శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు అవయవదానంపై అవగాహన కల్పించడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు ఈ సందేశాన్ని తమ కుటుంబ సభ్యులకు, స్నేహితులకు తెలియజేసి, సమాజంలో అవయవదానంపై సానుకూల వాతావరణాన్ని సృష్టించాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు అవయవదానం ప్రాముఖ్యతపై వ్యాసరచన పోటీ నిర్వహించి, గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఓబుల కొండయ్య, పవిత్ర తదితరులు పాల్గొన్నారు.

ట్రైనర్లను సన్మానిస్తున్న మహిళలు

ముగిసిన ఉచిత కుట్టు శిక్షణ

ప్రజాశక్తి - పరిగి

మండలంలోని ఊటుకూరు పంచాయతీ పరిధిలోని నేతులపల్లి ఎర్రగుంట శాసనకోట గ్రామంలో మహిళలకు 90రోజుల పాటు నిర్వహించిన ఉచిత కుట్టు శిక్షణ ముగింపు కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఐదు గ్రామాలకు చెందిన 86మంది మహిళలు ఉచితంగా కుట్టు శిక్షణ పొందినట్లు ట్రైనర్లు వెల్లడించారు. శిక్షణ పొందిన మహిళలకు త్వరలో ప్రభుత్వం తరఫున కుట్టుమిషన్ సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో టిడిపి మండల కన్వీనర్ గోవింద్ రెడ్డి, సూర్యనారాయణ, బాలాజీ, సోమప్ప, వెంకటేష్, సంజీవ రాయప్ప,,చిన్నకృష్ణారెడ్డి, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - గాండ్లపెంట

మండల పరిధిలోని రెక్కమాను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు పోషకాహారంపై సామాజిక ఆరోగ్య అధికారి నాగేష్ హెల్త్ హెచ్ఓ విజయ్ కుమార్ తదితరులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. శుభ్రత పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఖాదర్‌బాషా,ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది శిరీష, భవాని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

జిల్లా ప్రజలకు, పోలీస్ కుటుంబ సభ్యులకు, మీడియా ప్రతినిధులకు జిల్లా ఎస్పీ వి.రత్న వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని కోరుకున్నారు. వినాయక చవితి వేడుకలు, గణేష్ నిమజ్జనం కార్యక్రమాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

108 సర్వీసుకు షెల్టర్ ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - ఓబుల దేవరచెరువు

అత్యవసర సేవలందించే 108 సర్వీస్ కు స్థలం కేటాయించి షెల్టర్ ఏర్పాటు చేయాలని 108 సర్వీస్ సిబ్బంది కోరారు. ఈ మేరకు తమ డిమాండ్లు కూడిన వినతి పత్రాన్ని తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డికి అందజేశారు. ఈసందర్భంగా మంగళవారం వారు మాట్లాడుతూ మండల ప్రజలకు 108 సర్వీస్ సేవలను గత 20 సంవత్సరాలు నుంచి అందిస్తున్నామన్నారు. అయితే 108 అంబులెన్స్ నిలుపుకొనుటకు, మెడికల్ ఇండెంట్ పెట్టుకోవడానికి, తాము ఉండడానికి రూము గాని షెల్టర్ గాని లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి స్థలాన్ని కేటాయించి షెల్టర్ ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది హేమలత, హరినాథ్, బాబా ఫక్రుద్దీన్, నరసింహులు ,ఇస్మాయిల్ ,సందీప్, తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ పంటల సాగుకు మొగ్గు చూపాలి : కలెక్టర్

ప్రజాశక్తి - తనకల్లు

ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుకు మొగ్గు చూపాలని కలెక్టర్ టిఎస్. చేతన్ పిలుపునిచ్చారు. మండల పరిధిలోని చిన్న రామన్న గారి పల్లిలో ఆదర్శ గ్రామ సంఘము, వరలక్ష్మి మహిళ సంఘం సభ్యురాలు బి.రత్నమ్మ విజయ కుమార్ రెడ్డి అనే రైతు తన పొలంలో సీడ్‌నెట్ ద్వారా పండించిన కీరదోస పంటను కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. అదేవిధంగా చౌడేశ్వరి ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ ఇన్‌పుట్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ కెన్. నరసయ్య, జిల్లా ఉద్యానశాఖ అధికారి చంద్రశేఖర్, డిపిఎంఎల్‌హెచ్ రామ్మోహన్, ఎఫ్‌పిఒ అధ్యక్షురాలు సరోజమ్మ, ఎపిఎం జయంతి, రమణప్ప,సీసీ లు, రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రి తనిఖీ

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని కలెక్టర్ చేతన్ తనిఖీ చేశారు. హాజరు పట్టికను ఆన్లైన్ చేయాలని, అదేవిధంగా ఓపి పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. రోగుల కోసం ఏర్పాటుచేసిన గదిని వేరే చోటికి మార్చాలని సూచించారు. చిన్న పిల్లల వైద్యులు నిత్యం అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు ఆయనను కోరారు. అందుకాయన స్పందిస్తూ త్వరలోనే చిన్న పిల్లల వైద్యులు అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఆక్సిజన్ ప్లాంట్ ను వార్డులను పరిశీలించి తగు సూచనలు సలహాలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో మండల వైద్య అధికారి డాక్టర్ విజయకుమార్, వైద్యులు రమేష్, ఆసుపత్రి డైరెక్టర్ సోంపాల్యం నాగభూషణం వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వ్యసాయ అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

వంట గ్యాస్ సరఫరాలో జాప్యం...!

ఇబ్బందుల్లో వినియోగదారులు

ప్రజాశక్తి-బొమ్మనహాల్

మండల వ్యాప్తంగా పలు గ్రామాలకు వంట గ్యాస్ సిలిండర్ల సరఫరాలో జాప్యం జరుగుతోందని వినియోగదారులు పేర్కొంటున్నారు. ప్రధానంగా బొమ్మనహాల్, ఉద్దేహాల్, గోవిందవాడ, పొన్నూరు శ్రీధరఘట్ట, నేమకల్, గోనెహాల్, బొల్లనగుడ్డం, చంద్రగిరి, కురవల్లి, లింగదహాల్, కృష్ణాపురం, ఉప్పరహాల్, దేవగిరి గ్రామాల్లో బుక్ చేసిన 20 రోజులకు కూడా ఇండేన్ గ్యాస్ సిలిండర్ సరఫరా చేయడం లేదని వినియోగదారులు వాపోతున్నారు. అధికార పార్టీ నాయకులు, గ్యాస్ ఏజెన్సీ నిర్వాహ కుల మధ్య ఒప్పందం కుదరకపోవడం వల్లనే గ్రామాలకు గ్యాస్ సరఫరాలో జాప్యం జరుగుతోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. దీనికి తోడు కణేకల్‌లోని గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు బొల్లనగుడ్డం, బొమ్మనహాల్, కొలగానహల్లి, శ్రీధరఘట్ట, ఉప్పరహాల్, సింగేపల్లి గ్రామాలకు గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తే అదనంగా రూ. వంద వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులు ఉన్నాయి. ప్రస్తుతం బుక్ చేసి 20 రోజులైనా గ్యాస్ సిలిండర్లు సరఫరా చేయకపోవడంతో విధిలేని పరిస్థితుల్లో వినియోగదారులే సొంత ఖర్చులతో బైక్‌లు, ఆటోల ద్వారా గ్యాస్ సిలిండర్ తెచ్చుకుంటున్నారు. ఈ విషయమై తహశీల్దార్ మునివేలును వివరణ కోరగా సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

'మల్బరీ' పెంపకంతో రైతులకు అధిక లాభాలు

సెరికల్చర్ శాస్త్రవేత్త డాక్టర్ రమ్య, జెడి శోభారాణి

మల్బరీ తోటను సాగు చేస్తున్న సెరికల్చర్ శాస్త్రవేత్త డాక్టర్ రమ్య, జెడి శోభారాణి

ప్రజాశక్తి-అగళి

మల్బరీ తోటల పెంపకం ద్వారా రైతులకు అధిక లాభాలు గడించవచ్చని సిరికల్చర్ శాస్త్రవేత్త డాక్టర్ రమ్య, జిల్లా సిరికల్చర్ జెడి శోభరాణి, ఆర్ఎస్ఆర్ఎస్ డైరెక్టర్ మురళీకృష్ణ తెలిపారు. మండలం లోని దాసేగౌడనహళ్లి గ్రామంలో మంగళవారం మడకశిర ఎడి హనుమంతరాయప్ప ఆధ్వర్యంలో పట్టు రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మల్బరీ తోటలకు అధిక ప్రాధాన్యత, ప్రోత్సాహకాలు ఇస్తున్నాయన్నారు. కావున రైతులు మల్బరీ తోటలు పెంచుకునేందుకు ముందుకు రావాలన్నారు. మల్బరీ తోటలు సాగు చేస్తే అధిక లాభాలు పొందవచ్చని తద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని తెలిపారు. మండలంలో 300 మంది రైతులు 480 హెక్టార్లలో మల్బరీ తోటలు సాగు చేశారన్నారు. మల్బరీ మొక్క నాటి నప్పటి నుంచి కోతకు వచ్చేంత వరకూ ప్రభుత్వం అన్ని రకాల సదుపాయాలు అందిస్తుందన్నారు. మల్బరీ షెడ్లు నిర్మించుకునేందుకు సాయం చేస్తుందన్నారు. మల్బరీ తోటలు పెంచే విధానం, ఆకు నాణ్యత, తెగుళ్లు, నివారణ మందులు, తదితర విషయాలను వివరించారు. పట్టు గూళ్ల పెంపకంలో జాగ్రత్తలు, సలహాలను సూచించారు. అనంతరం ఆ గ్రామంలో రైతు కుమార్ సాగు చేసిన మల్బరీ తోటను పరిశీలించారు. రైతులు సిరికల్చర్ అధికారులకు శాలువా కప్పి సన్మానించారు. సదస్సులో పుట్టపర్తి ఎస్ఒ నవీన్, సిబ్బంది నాగరాజు, జయరామ, మల్లప్ప, మూడ్లగిరియప్ప, గురుమూర్తి, మల్లికార్జున, నాగరాజు, సునీల్, పట్టు రైతులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థిని జె.శ్రావణితో హెచ్ఎం, ఉపాధ్యాయులు

రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు విద్యార్థిని ఎంపిక

ప్రజాశక్తి-రొద్దం

రాష్ట్ర స్థాయి సీనియర్ సాఫ్ట్ బాల్ పోటీలకు మండలంలోని కోగిర ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థిని జె.శ్రావణి ఎంపికైనట్లు హెచ్ఎం హరి కిరణ్, ఎంఇఒ-1 అరవింద్, పిడి మహేష్ తెలిపారు. వారు మాట్లాడుతూ ఇటీవల అనంతపురంలోని ఆర్‌డిటి స్టేడియంలో జరిగిన సీనియర్ బాలికల ఎంపిక పోటీల్లో 7వ తరగతి విద్యార్థిని జె.శ్రావణి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపికైంద న్నారు. ఈ నెల 30, 31 తేదీల్లో గుంటూరు జిల్లాలోని సత్తెనపల్లిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో శ్రావణి పాల్గొంటుందని తెలిపారు. శ్రావణి రాష్ట్ర స్థాయి పోటీలతో పాటు జాతీయస్థాయి పోటీల్లో రాణిం చాలని వారు అభినందించారు.

ప్రత్యేక అలంకరణలో దుగ్గిలమ్మ

వైభవంగా మారెమ్మ జాతర

ప్రజాశక్తి-రాయదుర్గం

పట్టణంలో మంగళవారం మారెమ్మ జాతర అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. మారెమ్మ జాతర సందర్భంగా పట్టణంలోని దుగ్గిలమ్మ, కోట మారెమ్మ, కొల్హాపురమ్మ, దండు మారెమ్మ, గద్వాల్ ఎల్లమ్మ, తదితర ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేలాది మంది ప్రజలు అమ్మవారి ఆలయాలను సందర్శించారు. సిఐ జయనాయక్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

గ్రామీణ విద్యార్థులకు రవాణా కష్టాలు..!

- విద్యాసంస్థల వేళలకు రాని ఆర్టీసీ బస్సులు..
- స్టూడెంట్ పాసుల జారీలోనూ జాప్యం..

విద్యార్థులు రోజూ రాకపోకలు సాగించే ప్రైవేటు వాహనాలు ఇవే..

ప్రజాశక్తి-గుడిబండ

మండలంలోని మారుమూల గ్రామాల విద్యార్థులు పడుతున్న కష్టాలు అన్నీ ఇన్నీ కావు. దాదాపు అన్ని గ్రామాల్లో చదువుకునే విద్యార్థులు ఉన్నా రు. వారు రోజూ పాఠశాలలు, కళాశాలలకు వేళకు వెళ్లాలన్నా ముగిసిన తర్వాత త్వరగా ఇంటికి చేరుకోవాలన్నా వారి పడుతున్న బాధలు వర్ణనాతీతం. మండలం లో 63 గ్రామాలుండగా సుమారు 40కి పైగా పల్లెలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం లేదు. ఒక వేళ బస్సులు ఉన్నా విద్యార్థుల వేళలకు అనుగుణంగా నడపడం లేదు. మరోవైపు ఆర్టీసీ ఉన్నతాధికారులు విద్యార్థులక బస్సు పాసులు జారీ చేయడంలో జాప్యం చేస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో ఆయా గ్రామాల విద్యార్థులు, విద్యార్థిను లు విధి లేని పరిస్థితుల్లో ప్రైవేటు వాహనాలను ఆశ్రయి స్తున్నారు. ఇదే అదనుగా భావించిన ఆటోలు, టాటా ఏస్, టాటా మ్యాజిక్, తది తర వాహనాల డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించి తరలిస్తు న్నారు. ఆయా వాహనాల్లో ఆరు, ఏడు గురు ప్రయాణికులను ఎక్కించాల్సి ఉండగా పదుల సంఖ్యలో తరలిస్తున్నారు. ఇలాంటి సందర్భాల్లో ప్రమాదవశాత్తూ జరిగిన ప్రమాదంలో ఇప్పటికే పలువురు విద్యార్థులు మృతి చెందగా మరికొందరు అంగవైకల్యానికి గురయ్యారు. కొందరు విద్యార్థులైతే కనీసం ఆటోలో వెళ్లడానికి డబ్బులు లేక 2, 3 మూడు కిలోమీటర్లు నడిచి పాఠశాలలు, కళాశాలలకు చేరు కుంటున్నారు. దీనికి తోడు ఆర్టీసీ అధికారులు విద్యార్థులకు బస్సు పాసుల జారీ లో కూడా తీవ్ర జాప్యం చేస్తున్నట్లు గ్రామీణ విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. ఈ ఏడాది విద్యాసంస్థల్లో తరగతులు ప్రారంభమై సుమారు మూడు నెలలు పూర్తవుతుందని, ఇకనైనా ఆర్టీసీ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి అన్ని గ్రామాలకు విద్యాసంస్థల వేళలకు అనుగుణంగా ఆర్టీసీ బస్సులను నడపడంతో పాటు అర్హులైన విద్యార్థులందరికీ బస్సు పాసులు ఇవ్వాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

వికలాంగుల పింఛన్లను పునరుద్ధరించాలి: సిపిఎం

పెనుకొండలో కమిషనర్ సతీష్‌కుమార్‌కు వినతిపత్రం ఇస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-పెనుకొండ

కూటమి ప్రభుత్వం రీ వెరిఫికేషన్ పేరుతో తొలగించిన వికలాంగుల పింఛన్లను పునరుద్ధరించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు హరి డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం సిపిఎం ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ సతీష్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ మండలం లో 10, 15 ఏళ్లుగా లబ్ధి పొందుతున్న 193 మంది పింఛన్లు తొలగించారని, అందులో నగర పంచాయతీ పరిధిలో 53 మంది ఉన్నారన్నారు. ప్రభుత్వం అర్హులైన వికలాంగుల పింఛన్లు తొలగించడం దుర్మార్గం అన్నారు. కొందరు విక లాంగులు పింఛన్లపైనే ఆధారపడి జీవిస్తు న్నారని, అలాంటి వారికి పింఛను తొలగించడం వల్ల ఆ కుటుంబాలు వీధిన పడ్డాయన్నారు. ప్రభుత్వం వెంటనే అర్హులందరికీ పింఛన్లను పునరుద్ధరించాలన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు బాబావలి, మహబూబ్ బాషా, వెంకటరాముడు, తదితరులు పాల్గొన్నారు.

రొద్దం : మండలంలో తొలగించిన వికలాంగుల పింఛన్లను వెంటనే పునరుద్ధరించాలని సిపిఎం మండల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. సిపిఎం నాయకులు ఫక్రుద్దీన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రీ వెరిఫికేషన్ పేరుతో అర్హులైన వికలాంగుల పింఛన్లు తొలగించడం తగదన్నారు. తొలగించిన పింఛన్లను తక్షణమే పునరుద్ధరించాలని, లేనిచో సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

గర్భిణులకు భోజనం వడ్డిస్తున్న ఎంపిటిసి పూజారి ఈశ్వరయ్య, లక్ష్మీదేవి

గర్భిణులకు పౌష్టికాహారం అందజేత

సోమందేపల్లి : స్థానిక పిహెచ్‌సిలో మంగళవారం ఎంపిటిసి పూజారి ఈశ్వరయ్య, లక్ష్మీదేవి దంపతులు గర్భిణులకు ఉచితంగా పౌష్టికాహారం అందజేశారు. వైద్యులు మాట్లాడుతూ గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలని, తద్వారా తల్లితో పాటు పుట్టబోయే బిడ్డ కూడా ఆరోగ్యంగా ఉంటుందన్నారు. గర్భిణులు క్రమం తప్పకుండా సమయానికి ఆహారం తీసుకోవాలన్నారు. మారుమూల ప్రాంతాల నుంచి వచ్చిన గర్భిణులకు భోజనం సమకూర్చడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో మండల వైద్యులు ఓంకార్, సూపర్వైజర్స్ రవీంద్ర, తొగటవీర క్షత్రియ సంఘం అధ్యక్షుడు సిసి.హరిదాస్, ఎగువింటి రామంజి, సిఎన్.సురేష్, వెంకటేశులు, డైరెక్టర్ రంగనగోపాల్, గట్టు మహేంద్ర, బాబు, అనిల్, దాము, బండారు అంజి, పూజారి సూర్యనారాయణ, పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

మడకశిర టౌన్ : పట్టణంలోని బాలికోన్నత పాఠశాలలో హెచ్ఎం శకుంతల ఆధ్వర్యంలో విద్యార్థుల చేత మట్టి వినాయకుల ప్రతిమలను తయారు చేయించారు. ఉపాధ్యాయురాలు సుగుణ, పిడి విజయకుమారి తదితరులు విద్యార్థులకు మట్టి వినాయకులను తయారు చేసేలా ప్రోత్సహించారు. అలాగే మట్టి వినాయకుడి ప్రతిమలను ఏర్పాటు చేసి పూజించడం వల్ల కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు వారు వివరించారు. అలాగే గుండుమల గ్రామ జడ్పీ హైస్కూల్‌లో హెచ్ఎం సుకన్య, ఉపాధ్యాయులు మట్టితో తయారు చేసిన గణేష్ విగ్రహాల ప్రాధాన్యతను వివరించారు. అలాగే విద్యార్థుల చేత గణపతి మట్టి విగ్రహాలను తయారు చేయించారు. అనంతరం విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎన్‌జిసి కోఆర్డినేటర్ చంద్రమోహన్‌రెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

బిఎస్ఎన్ఎల్ ఫ్రీడం ప్లాన్‌ను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి-రాయదుర్గం

భారత స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్(బిఎస్ ఎన్ ఎల్) ఆగస్టు 1వ తేదీ నుంచి ఫ్రీడం ప్లాన్‌ను అమలు చేస్తుందని, అందులో రూపాయికి రోజుకు 2 జిబి డేటా, 100 ఎస్ఎంఎస్‌లు, అపరిమిత వాయిస్ కాల్స్‌ను నెల రోజుల పాటు అందజేస్తుందని ఆ సంస్థ అనంతపురం బిజినెస్ ఏరియా ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ షేక్ ముజీబ్ పాషా మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ పథకం కింద ఇప్పటి వరకు అనంతపురం జిల్లాలో 10 వేల మంది సబ్ స్క్రైబర్లు చేరినట్లు చెప్పారు. ఈ పథకం ఆగస్టు నెలాఖరు వరకూ అమలులో ఉంటుందన్నారు. ఇందులో చేరిన వారికి యాక్టివేట్ చేసిన తేదీ నుంచి నెలరోజుల పాటు ఆ సేవలు వర్తిస్తాయన్నారు.

టిడిపిని బలోపేతం చేద్దాం

రొద్దం : మండలంలో టిడిపిని మరింత బలోపేతం చేద్దామని ఆ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. ఆ పార్టీకి చెందిన పలువురిని ఇటీవల మంత్రి ఎస్.సవిత వివిధ పదవుల్లో నియమించింది. రొద్దం పంచాయతీ కన్వీనర్‌గా చిరంజీవి, మండల ప్రధాన కార్యదర్శిగా రామకృష్ణ, మండల తెలుగు యువత అధ్యక్షునిగా రుద్ర, మండల బిసి సెల్ అధ్యక్షుడిగా గోబ్బరంపల్లి రవి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులుగా మహబూబ్‌బాషా, ఉపాధ్యక్షునిగా పెద్దగువ్వలపల్లి బాషా, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులుగా భూచర్ల గ్రామానికి చెందిన నారాయణ, మండల విభిన్న ప్రతిభావంతుల సంఘం అధ్యక్షునిగా శ్రీరాములు, రైతు సంఘం మండల ఉపాధ్యక్షుడిగా పెద్దచిక్కలరెడ్డిలను నియమించారు. వారిని మంగళవారం పెనుకొండ-పావగడ ప్రధాన రహదారిలోని టిడిపి కార్యాలయంలో మండల నాయకులు ఘనంగా సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. కొత్తగా ఎన్నికైన వారు మాట్లాడుతూ మాపై నమ్మకం ఉంచి ఈ అవకాశం కల్పించిన మంత్రి సవితకు కృతజ్ఞతలు తెలిపారు.

నూతనంగా పదవులు అలంకరించిన వారిని అభినందిస్తున్న నాయకులు

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ వైసిపి నాయకులు మహానంద రెడ్డి

ప్రకాష్‌రెడ్డీ.. అసత్యాలు మానుకో..?

కార్యకర్తల డబ్బులతో ఎన్నికల్లో గెలిచిన చరిత్ర నీది

మాజీ వైసిపి నాయకులు మహానంద రెడ్డి

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

అవాస్తవాలు, ఆరోపణలు అవాకులు చవాకులు మాట్లాడే పద్ధతిని రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మానుకోవాలని వైసిపి మాజీ నాయకుడు మహానందరెడ్డి ఘాటుగా విమర్శించారు. మంగళావారం అనంతపురం ప్రెస్‌క్లబ్‌లో ప్రసన్నాయపల్లి గ్రామస్తులు, వారి కుటుంబ సభ్యులు, ఇటీవల వైసిపి నుంచి సస్పెన్షన్‌కు గురైన వారితో కలిసి విలేకరులతో మాట్లాడారు. ప్రకాష్‌రెడ్డి కేవలం క్యాష్‌రెడ్డి అన్నారు. అధికారంలో ఉన్నన్ని రోజులూ సొంత పార్టీ నాయకులు, కార్యకర్తలను ఇబ్బందులు పెట్టి ప్రతిపక్ష పార్టీ నాయకులతో లోపాయికారి ఒప్పందాలు కుదుర్చుకుని నీచమైన రాజకీయాలు చేశాడన్నారు. పార్టీ కోసం నిబద్ధతతో పని చేస్తున్న తమపై జగన్మోహన్‌రెడ్డికి లేనిపోని అపద్దాలు చెప్పారన్నారు. 2019 ఎన్నికల్లో తాను తన బంధువుల నుంచి రూ.35 లక్షల పార్టీ ఫండ్ ఇప్పించానని చెప్పారు. డబ్బులు ఇవ్వడంతో పాటు అతని గెలుపునకు విశేష కృషి చేశామన్నారు. నమ్మి పని చేసినందుకు పార్టీ నుంచి సస్పెండ్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తన అన్న ప్రసాద్ రెడ్డిని టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే హత్యకు గురయ్యాడని చెప్పారు. పరిటాల కుటుంబానికి తాను సరెండర్ అయ్యానంటూ ప్రకాష్‌రెడ్డి దిగజారుడు మాటలు మాట్లాడం సిగ్గుచేటన్నారు. ఎన్నికల్లో ఓడిపోగానే రాప్తాడు నియోజకవర్గం వదిలి వెళ్లి దాక్కున చరిత్ర ప్రకాష్‌రెడ్డిది అన్నారు. ఆయన వెంట తిరిగే వారు రాప్తాడులో వైసిపి, అనంతపురంలో టిడిపి, ధర్మవరంలో బిజెపి నాయకులు, కార్యకర్తలుగా చలామణి అవుతున్నారన్నారు. తాము అలాకాకుండా వైసిపి కోసం అహర్నిశలూ కృషి చేశామన్నారు. ఇప్పటికైనా ప్రకాష్‌రెడ్డి వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని, లేకుంటే మరోసారి ప్రజలు బుద్ధి చెబుతారన్నారు.

ఎరువుల దుకాణాలు తనిఖీ

ప్రజాశక్తి-మడకశిర టౌన్

మండలంలోని ఎరువుల దుకాణాలను మంగళవారం తహశీల్దార్ హసీనాబేగం, సిఐ నగేష్‌బాబు, మండల వ్యవసాయ అధికారి తిమ్మప్ప తనిఖీ చేశారు. వారు దుకాణాల్లో ఎరువుల నిల్వలు, రిజిస్టర్లను పరిశీలించారు. ఎరువులు కొనుగోలు చేసిన రైతులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని, ఎమ్మార్పీ కంటే అధిక ధరకు అమ్మితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎరువుల నిల్వలు, ధరలను స్టాక్ బోర్డులో ప్రదర్శించాలన్నారు. తద్వారా రైతులకు ఏఏ ఎరువులు అందుబాటులో ఉన్నాయో, వాటి ధరలు స్పష్టంగా తెలుస్తాయని తెలిపారు.

మహాత్మ జ్యోతిబా పూలే పాఠశాలలో విద్యార్థులకు డైరీలు పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు

విద్యార్థులకు డైరీలు పంపిణీ

ప్రజాశక్తి-రొద్దం

స్థానిక మహాత్మ జ్యోతిబా పూలే బాలుర గురుకుల పాఠశాలలో మంగళవారం ఎస్ఆర్ఆర్ ఛారి టబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో టిడిపి మండల నాయకులు 8, 9, 10 తరగతుల విద్యార్థులు 112 మందికి డైరీలు పంపిణీ చేశారు. నాయకులు మాట్లాడుతూ మంత్రి సవిత వారి తండ్రి రామచంద్రారెడ్డి జ్ఞాపకార్థం ఎస్ఆర్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ పేరు మీదుగా అనేక కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. అందులో భాగంగానే విద్యార్థులకు డైరీలు పంపిణీ చేస్తున్నారన్నారు. అనంతరం వారు అడిగిన ప్రశ్నలకు విద్యార్థులు సరైన సమాధానాలు చెప్పడంతో ప్రిన్సిపల్, ఉపాధ్యాయ బృందాన్ని ప్రశంసించారు.

రావయ్యా.. వినాయకా..!

ఉమ్మడి జిల్లాలో చవితి వేడుకలు

వీధుల్లోనే సందడి...ఇళ్లలో మొక్కుబడే..

వాడవాడలా వినియక విగ్రహాల ఏర్పాటు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

ఉమ్మడి జిల్లాలో వినాయక చవితి వేడుకలు సంబరంగా మొదలయ్యాయి. వాడవాడలా వినాయకుడు వెలిశాడు. నగరాలు..పట్టణాల్లోనే కాదు... పల్లె వాడల్లోనూ వినాయకుడి విగ్రహాలు ఏర్పాటయ్యాయి. ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఎక్కడ చూసినా వినాయక చవిత ఉత్సవ సంబరం నెలకొంది. శనివారం ఉదయం పండుగ కావడంతో రెండు రోజుల ముందు నుంచే ప్రతి వీధిలోనూ వినాయ మంటపాల ఏర్పాటు, డెకరేషన్ల పనుల్లో యువత మునిగి ఉన్నారు. విగ్రహాలను కొనుగోళ్లుగా జోరుగా సాగాయి. పెద్దపెద్ద విగ్రహాలను ట్రాక్టర్లలోనూ, మిని లారీల్లోనూ ఆయా ప్రాంతాలకు తరలిస్తున్న సమయంలో యువత కేరింతలతో తీసుకెళ్లారు. ప్రతి వీధిల్లోనూ మంటపాల ఏర్పాటుతోపాటు వాటికి విద్యుత్ దీపాలు, డీజెలతో అలంకరణలు చేపట్టారు.

వీధుల్లోనే సందడి...ఇళ్లలో మొక్కుబడి పండుగే...

వీధుల్లో అంతటా పండుగ సందడి కనిపిస్తున్నా... ఇళ్లలో మాత్రం బొజ్జగణపయ్య బొజ్జనింపలేని పరిస్థితులు నెలకొన్నాయి. గతేడాది వర్షాభావంతో పంటల్లేవు... ఆదాయం లేకపోవడంతో పండుగ చేసుకోలేకపాయారు. ఈ ఏడాది అదే పరిస్థితి పునరావృతం అయ్యింది. ఖరీఫ్ సీజన్‌లో వర్షాలు లేక కనీసం విత్తనం కూడా రైతులు వేసుకోలేదు. కీలకమైన జులైనెలలో వర్షాల్లేకపోవడంతో 50 శాతం కూడా పంటలు సాగవలేదు. ఆగస్టు రెండవ వారం తరువాత నుంచి వర్షాలు పడినా విత్తనాలు వేసుకునేందుకు పెద్దగా ఉపయోగపడలేదు. నీరు దండిగా వచ్చినా అదును దాటడంతో ప్రత్యామ్నాయ పంటలతోనే సరిపెట్టుకోవాల్సి వస్తోంది. ఈ ఏడాది రైతుకు ఆదాయం వచ్చే అవకాశం లేకపోవడంతో పండుగ మొక్కుబడిగానే ముగించుకునేందుకు సిద్ధమయ్యారు. మరోవైపు పెరిగిన ఖర్చులు, కలిపి పండుగను ఉన్న కాడికి చేసుకుంటున్నారు. దుకణాల్లో వ్యాపారాలు కూడా తక్కువగానే జరిగాయని వ్యాపారులు వాపోతున్నారు.

డిజెలు...డ్రమ్స్‌కు గిరాకీ

వినాయక చవితి అంటూనే డిజెలు, డ్రమ్స్ గుర్తుకొస్తాయి. జిల్లాలో మూడు రోజులు, ఐదు రోజుల పాటు విగ్రహాలను ఏర్పాటు చేస్తారు. విగ్రహాలు ఏర్పాటు ఉన్నంత వరకు డిజెలు ఉండాల్సిందేనన్నట్టు ఉంది. అదే విధంగా విగ్రహాల నిమజ్జనం రోజు డ్రమ్స్ మోత మోగుతాయి. అందుకోసం డిజె, డ్రమ్స్ అమ్మే దుకాణాలు కిటకిటలాడుతున్నాయి. విద్యుత్ అలంకరణల దుకాణాలు కూడా సందడి నెలకొంది.

మట్టి వినాయకుని ప్రతిమలు పంపిణీ చేస్తున్న జెవివి నాయకులు

వినాయకుని మట్టి ప్రతిమలు పంపిణీ

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం రూరల్

మట్టి వినాయకున్ని పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం.. అని ప్రముఖులు పిలుపునిచ్చారు. వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా మంగళవారం కంబదూరు మండలంలోని ములకనూరు జడ్పీ హైస్కూల్‌లో దాత ఎ.విజయ్‌కుమార్ సహకారంతో వినాయకుడి మట్టి ప్రతిమలను పంపిణీ చేశారు. జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు కె.చిత్తప్ప మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు కాకుండా మట్టితో చేసిన వినాయకుడి ప్రతిమలను ఏర్పాటు చేసి పూజించాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఎస్.పరమేశ్వరప్ప, ప్రైమరీ పాఠశాల హెచ్‌ఎం బి.మాధవిలత, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించుకోండి

ప్రజాశక్తి-రాయదుర్గం

పట్టణ ప్రజలు వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని మున్సిపల్ ఛైర్‌పర్సన్ పొరాలు శిల్ప సూచించారు. పట్టణంలోని ఛైర్‌పర్సన్ ఛాంబర్‌లో మంగళవారం అధికారు లు, పట్టణంలోని వినాయక ఉత్సవ కమిటీల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. శిల్ప మాట్లాడుతూ మండపాల వద్ద, నిమజ్జనం ఊరేగింపులో అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. మున్సిపల్, పోలీస్, విద్యుత్, ఎక్సైజ్ శాఖల అధికారులు, సిబ్బంది వినాయక మండపాల వారికి పూర్తి సహకారాలు అందిస్తారని తెలిపారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ దివాకర్‌రెడ్డి, తహశీల్దార్ నాగరాజు, సిఐ జయనాయక్, ఎక్సైజ్ ఎస్ఐ, వైసిపి చేనేత విభాగం రాష్ట్ర కార్యదర్శి పొరాలు శివ, వినాయక ఉత్సవ కమిటీల నిర్వాహకులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ ఛైర్‌పర్సన్ పొరాలు శిల్ప

పూజలు చేస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు

'సాయివిజ్ఞాన్'లో చవితి సంబరాలు

అనంతపురం : నగరంలోని 3వ రోడ్డులో ఉన్న సాయివిజ్ఞాన్ పాఠశాలలో వినాయక చవితి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులతో మట్టి వినాయక ప్రతిమలను చేయించారు. ఈ సందర్భంగా పండుగ విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు ఎంపి శ్రీనివాసులు, సి.కరుణాకర్‌బాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.లావణ్యారామ్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

2685 మెట్రిక్ టన్నుల ఎరువులు రాక

రెక్ పాయింట్‌కు వచ్చిన ఎరువులను పరిశీలిస్తున్న ఎడిఎ అల్తాఫ్

అనంతపురం : కోరమాండల్ కంపెనీకి చెందిన 2685 మెట్రిక్ టన్నుల ఎరువులు మంగళవారం జిల్లాకు రేక్ పాయింట్‌కు వచ్చినట్లు అనంతపురం ఎడిఎ జిఎం.అల్తాఫ్ అలీఖాన్ తెలిపారు. ఇందులో 20.20.0.13 ఎరువులు 1339.8 మెట్రిక్ టన్నులు, 0.14.35 ఎరువులు 1317 మెట్రిక్ టన్నులు వచ్చినట్లు వివరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు మార్క్‌ఫెడ్‌కు 36 టన్నులు, ప్రయివేట్ డీలర్లుకు 2,233 మెట్రిక్ టన్నులు, సత్యసాయి జిల్లాకు 386 టన్నులు కేటాయించి నట్లు తెలిపారు.

సింగంపల్లి చెరువుకు హంద్రీనీవా నీరు

ఆత్మకూరు : మండల పరిధిలోని సింగంపల్లి చెరువుకు హంద్రీనీవా నీటిని వదిలారు. దీంతో రైతులు కెనాల్ వద్ద గంగపూజ చేశారు. అంతేగాకుండా సింగంపల్లి చెరువుకు నీరు రావడంతో సింగంపల్లి తండా, వై.కొత్తపల్లి గ్రామాల్లో భూగర్భ జలాలు పెరుగుతాయని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి గుండారపు నరసింహచౌదరి, రైతు అధ్యక్షుడు చల్లా శ్యామ్‌చౌదరి, మాజీ సర్పంచు తలారి నరసింహులు, సింగం పల్లి తండా శ్రీనివాస్‌నాయక్, కొత్తపల్లి రామాంజనేయులు, డీలర్ శివయ్య, భీమన్న, అంజనప్ప, ఫీల్డ్ అసిస్టెంట్ రజినీకాంత్, పాములపాటి రాజప్ప తదితరులు పాల్గొన్నారు.

మదర్‌థెరీసాకు నివాళి

యాడికి : మదర్‌థెరీసా జయంతిని పురస్కరించుకుని మంగళవారం మండల కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీలో అగాపే ఆశ్రమంలో చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం నిరాశ్రయులకు మిఠాయిలు పంపిణీ చేశారు. పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు బత్తుల ప్రసాద్ మాట్లాడుతూ జాలి, దయ, కరుణ, ప్రేమాభిమానం ఉన్న మదర్‌థెరిస్సాను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలన్నారు.

పామిడి : మదర్‌థెరిస్సా జయందిని పురస్కరించుకుని సోమవారం పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో మండల క్రిస్టియన్ మైనార్టీ మండల అధ్యక్షుడు అనిల్‌కుమార్ రాజా, ప్రధాన కార్యదర్శి బుజ్జి బాబు అధ్యక్షతన పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ముందుగా మదర్‌థెరిస్సా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శివ, వెంకట్, వైపి బాబు, సుల్తాన్, ప్రభుత్వ ఆసుపత్రి ప్రధాన వైద్యాధికారి శివకార్తీక్‌రెడ్డి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

పండ్లు పంపిణీ చేస్తున్న వైద్యులు, నాయకులు

వార్డుల్లో సమస్యలు పట్టవా..

కౌన్సిల్ సమావేశంలో సభ్యుల ప్రశ్న

కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న సభ్యులు

ప్రజాశక్తి-గుత్తి

మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల్లో నెలకొన్న సమస్యలను అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని కౌన్సిలర్లు అన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని సభా మందిరంలో ఛైర్‌పర్సన్ డి.వన్నూరుబి అధ్యక్షతన సాధారణ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు వి. వరదరాజులు, వెంకటసుబ్బయ్య, రమణ వాల్మీకి శివ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో కుక్కల బెడద అధికంగా ఉందన్నారు. వీధి కుక్కలు ప్రజలని కరుస్తున్న అధికారుల్లో ఎలాంటి చలనం లేదన్నారు. కుక్కల బెడదను అరికట్టాలన్నారు. పలు కాలనీల్లో వీధి దీపాలు మరమ్మతులు గురయ్యాయని వాటిని సరి చేయడం లేదని వైస్ ఛైర్ పర్సన్ బి.వరలక్ష్మి, కౌన్సిలర్ రూపవతి అన్నారు. పలు వీధుల్లో 24 గంటలు వీధి దీపాలు వెలుగుతున్నాయన్నారు. వాటికి స్విచ్ లు ఏర్పాటు చేసి విద్యుత్ ఆదా చేయాలన్నారు. ప్రవేట్ కేబుల్ సంస్థలు విచ్చలవిడిగా వార్డుల్లో త్రవ్వకాల సాగిస్తున్నారని కౌన్సిలర్ వి.వరద అన్నారు. నూతనంగా నిర్మించిన సిసి రహదారులను కేబుల్ పనుల కోసం త్రవ్వకాలను సాగించి అలాగే వదిలేశారన్నారు. వాటి ప్యాచ్ వర్క్ ల కోసం మున్సిపాలిటీకి సొమ్మును ఏమైనా చెల్లించారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి.జబ్బార్‌మియా, మేనేజర్ రాంబాబు, డిఇఇ హేమచంద్ర, ఆర్ఒ కమలాకర్ సతీష్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ మహబూబ్‌బాషా, మెప్మా సిఒ చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు

సాగుపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

ప్రజాశక్తి-ఉరవకొండ

వ్యవసాయ సాగులో యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయ అధికారి పెన్నయ్య సూచించారు. మంగళవారం విడపనకల్లు మండల పరిధిలోని అంచనహాల్, పోలికి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా కంది, సజ్జ అంతర పంటగా వేసిన పొలాలను రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు.రైతులకు కంది ప్రస్తుతం 35 నుంచి 60 రోజుల మధ్యలో సాకీయ దశ అనగా వెజిటేటివ్ దశలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఇఒ కైలాష్, విఎఎ లక్ష్మన్న, రైతులు మేకల కృష్ణమూర్తి, భీమలింగ, తదితరులు పాల్గొన్నారు.

ఫర్టిలైజర్స్ షాపులు తనిఖీ

మండల పరిధిలోని గడేకల్ గ్రామంలో ఉన్న శ్రీరామ్ ట్రేడర్స్, దుర్గా ఎంటర్ప్రైజెస్, మల్లేశ్వర ఫర్టిలైజర్స్ షాపులను మండల వ్యవసాయ అధికారి పెన్నయ్య మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా యూరియా, డిఎపి, కాంప్లెక్స్ ఎరువులకు సంబంధించిన స్టాక్ వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. ప్రతి రైతుకు కచ్చితంగా రెండు బస్తాల యూరియాను పంపిణీ చేయాలని, ప్రభుత్వం నిర్ణయించిన ఎమ్మార్పీ ధరలకే ఎరువులు అమ్మాలని సూచించారు.

గ్రంథాలయం తనిఖీ

గుత్తి : పట్టణంలోని శాఖా గ్రంథాలయాన్ని గ్రంథాలయ సంస్థ జిల్లా కార్యదర్శి పి.రమ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా గ్రంథాలయంలోని పలు రికార్డులను పరిశీలించి పన్నులకు సంబంధించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రంథాలయానికి రావలసిన బకాయి పన్నులను వసూలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి హెచ్.రామాంజనేయులు, సిబ్బంది సిద్ధార్థ్, పాఠకులు కంబగిరి, కార్తీక్, సాయి, రాఘవ, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పండుగ చేసుకోండి

పుట్లూరు : మండలంలో వినాయక చవితి వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలని సిఐ సత్తిబాబు సూచించారు. మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన వినాయక మండల కమిటీ సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మూడు రోజులపాటు ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు. అలాకాకుండా సమస్యలు సృష్టించుకుని గొడవల జోలికి వెళ్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

హెచ్‌ఎం సుంకన్నకు సత్కారం

గుత్తి : పట్టణంలోని జడ్పీ బాలిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుంకన్నను మంగళవారం పలువురు సత్కరించారు. ప్రధానోపాధ్యాయుల అసోసియేషన్ డివిజన్ అధ్యక్షులుగా సుంకన్న ఎన్నికయ్యారు. దీంతో జడ్పీ బాలిక ఉన్నత పాఠశాలలో ఆయనను శాలువా పూలమాలలతో పలువురు ఉపాధ్యాయులు సత్కరించి, అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి హెచ్‌ఎం మంజుల, ఉపాధ్యాయులు రాజేశ్వరి, రాధిక, మాధవి, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలో తాడిపత్రి విద్యార్థిని ప్రతిభ

అనంతపురం సిటీ : ఎపి ఎయిడ్స్ నియంత్రణ మండలి రాష్ట్రస్థాయిలో నిర్వహించిన రెడ్ రిబ్బన్ క్విజ్ పోటీలో తాడిపత్రి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న డి.గౌసియా మొదటి బహుమతి సాధించింది. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి ప్రతిభ కనబరిచిన విద్యార్థినిని డిఎంహెచ్ఒ ఇబి దేవి, జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ అనుపమ జేమ్స్, జిల్లా వొకేషనల్ ఎడ్యుకేషన్ అధికారి, ప్రాంతీయ పర్యవేక్షక అధికారి వెంకట రమణనాయక్, తదితరులు అభినందించారు.

29న జాబ్‌మేళా

అనంతపురం సిటీ : నగరంలోని కోర్టు రోడ్డులో ఉన్న ఉపాధి కల్పనా కార్యాలయంలో ఈనెల 29న జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు ఉపాధి కల్పనాధికారి ఎస్.పల్లవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జాబ్‌మేళాకు హాజరయ్యే యువతులు 17 నుంచి 27ఏళ్ల మధ్య వయస్సు ఉండి ఇంటర్, డిగ్రీ, ఐటిఐ డిప్లొమా ఉత్తీర్ణులైన వారు తమ ఒరిజినల్, జిరాక్స్ సర్టిఫికెట్స్ రావాలని కోరారు.

అక్రమ రిజిస్ట్రేషన్‌పై విచారణ

విచారణ చేస్తున్న డిప్యూటీ కలెక్టర్ ఆనంద్

ప్రజాశక్తి-గుత్తి

ఓ రైతుకు చెందిన భూమిని తన కుమారుడు అక్రమంగా చేయించుకున్న రిజిస్ట్రేషన్ వ్యవహారంపై గుత్తిలో మంగళవారం పిఎబిఆర్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ హెచ్.ఆనంద్ విచారణ చేపట్టారు. మండలంలోని ఉబిచెర్ల గ్రామానికి చెందిన రైతు చాకలి రంగనాయకులుకు సర్వే నంబర్ 99-బి2లో 3.85 ఎకరాల భూమి ఉంది. రంగనాయకులుకు నాగరాజు, సుధాకర్ అనే ఇద్దరు కుమారులు ఉన్నారు. కుమారులకు సమానంగా పెంచాల్సిన భూమిని పెద్ద కుమారుడైన నాగరాజు తన భార్య సుజాత పేరు మీదుగా అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని జిల్లా ఉన్నతాధికారులకు రైతు రంగనాయకులు, అతని చిన్న కుమారుడు సుధాకర్ ఫిర్యాదు చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఆ గ్రామ వీఆర్వో శివారెడ్డి, బాధితులను విచారించారు. రికార్డులను పరిశీలించారు. విచారణ చేసి తమకు న్యాయం చేయాలని బాధితులు డిప్యూటీ కలెక్టర్‌కు విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జి.పుణ్యవతి, సబ్ రిజిస్ట్రార్ మంజునాథ్, పాల్గొన్నారు.

ఈసారైనా ఎస్సీ ఎస్టీల సమస్యలపై చర్చ జరిగేనా?

ప్రజాశక్తి-గుంతకల్లు రూరల్

డివిజన స్థాయిలో ఆర్‌డిఒ ఆధ్వర్యంలో ఈనెల 28వ తేదీ నిర్వహించనున్న ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీలో ప్రజా సమస్యలపై చర్చలు జరిగేనా..? అన్న అనుమానాలు తలెత్తుతున్నాయి. ఎస్సీ, ఎస్టీలు ఎదుర్కొన్న సమస్యలు, జీవనోపాధాలకు అవరోధాలు, అసాంఘిక కార్యకలాపాలపై చర్చించాల్సిన కమిటీ సమావేశం మొక్కుబడిగా సాగుతున్నట్లు కమిటీ సభ్యులు విమర్శిస్తున్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే ఆర్డీవో స్థాయి సమావేశంలో కమిటీ సభ్యులు ఆయా పరిధిలో తిరిగి సమస్యలు తెలుసుకుని అధికారుల దృష్టికి తీసుకురావాలి. కానీ సమావేశాన్ని మొక్కుబడిగా సాగుతోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సమావేశానికి గుంతకల్లు పట్టణంలోని అధికారులు సగం మంది కూడా హాజరు కావడం లేదని సభ్యులు చెబుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత మానిటరింగ్ ముఖ్య అధికారి సమావేశంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని డివిజన్ పరిధిలోని అన్ని మండలాల శాఖల అధికారులు హాజరయ్యేటట్టుగా చర్యలు తీసుకోవాలని ఎస్సీ, ఎస్టీ ప్రజా సంఘాలు కోరుకుంటున్నాయి.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

జెడ్పీ సిఇఒ శివశంకర్

గ్రామంలో పర్యటిస్తున్న జెడ్పీ సిఇఒ శివశంకర్

ప్రజాశక్తి-ఆత్మకూరు

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని జెడ్పీ సిఇఒ శివశంకర్ సూచించారు. మంగళవారం మండల పరిధిలో పంపనూరు గ్రామంలో జిల్లా పరిషత్ సిఇఒ జి.శివశంకర్ పర్యటించి ఇంటింటి చెత్త సేకరణ, పారిశుధ్య పనులు, ఎస్‌డబ్లుపి షెడ్డును పరిశీలించారు. గ్రామ పంచాయతీలో పారిశుధ్యం, చెత్త సేకరణ కార్యక్రమాలు ఎలా జరుగుతున్నాయని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించుకోవాలన్నారు. అలాగే పంపనూరు ఆలయ సిబ్బంది కూడా వారి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ జి.లక్ష్మీనరసింహ, పంచాయతీ కార్యదర్శి శిరీషా, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అర్హుల పింఛన్లు తొలగించడం బాధాకరం

యాడికి : అర్హుల పింఛన్లు తొలగించడం బాధాకరమని వైసిపి మండల కన్వీనర్ సంజీవరాయుడు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో వికలాంగులతో కలిసి ఎఒకు నాగేశ్వరరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా పింఛన్లు పొందుతున్న వికలాంగులకు అర్హత లేదంటూ పింఛన్లు తొలగించడం చాలా బాధాకరమన్నారు. కావున ప్రభుత్వ అధికారులు ఒకటికి రెండుసార్లు పరిశీలించి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా వికలాంగుల విభాగం అధ్యక్షులు ఉపేంద్రగౌడ్, తాడిపత్రి నియోజకవర్గ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు శివప్రసాద్, నాయకులు చందన వెంకటరామిరెడ్డి, మనోహర్‌రెడ్డి, రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

అర్హుల పింఛన్లను పునరుద్ధరించండి : సిపిఎం

హిందూపురంలో వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

చిలమత్తూరులో వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ప్రజాశక్తి - హిందూపురంరూరల్

తొలగించిన వికలాంగుల పింఛన్లను వెంటనే పునరుద్దరించాలని సిపిఎం జిల్లా నాయకులు జడ్పీ శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఏవోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మండలంలోని 13 పంచాయతీలలో ఉన్న 16 సచివాలయాల పరిధిలో తొలగించిన వికలాంగుల పింఛన్లు వెంటనే ఇవ్వాలని పర్సంటేజ్ ల పేరుతో కూటమి ప్రభుత్వం తొలగించడం ఏమాత్రం సరైనది కాదని అన్నారు. హిందూపురం రూరల్ పరిధిలో ఉన్న పంచాయతీలవారీగా బాలంపల్లి-5, బీరేపల్లి-12, చలివెందల-6, చౌలూరు-18 గొల్లపురం-13, కగ్గల్లు-14, కిరికెర-22, కొట్టిపి-6, మలుగూరు-6, పూలకుంట-12, సంతెబిదనూరు-5, తూమ కుంట-13 మంది వికలాంగుల పింఛన్లను తొలగించడం అన్యాయమన్నారు. వికలాంగులకు ఇచ్చిన నోటీసులు వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆయా పంచాయతీలలో ఉన్న వికలాంగులతో కలసి ఎంపీడీవో కార్యాలయం ముందు ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి రాము, కుల వివక్ష వ్యతిరేక డివిజన్ కార్యదర్శి రమణ, నందీష్, మూర్తి పాల్గొన్నారు.

ముదిగుబ్బ : మండల పరిధిలో అర్హులైన వికలాంగుల పింఛను పునరుద్దరించాలని సిపిఎం నాయకులు కోరారు. ఈ మేరకు ఆపార్టీ నాయకులు ఆటోపెద్దన్న ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్న అర్హులైన వికలాంగులకు పింఛను పునరుద్ధరించాలన్నారు. సదరం సర్టిఫికెట్లను రీ వెరిఫికేషన్ చేసి అర్హులైన వారిని గుర్తించి న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బండల వెంకటేష్, సిపిఎం నాయకులు గుంజేపల్లి పోతలయ్య, ఆవాజ్ కమిటీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

చిలమత్తూరు : మండలంలో అనర్హత పేరుతో అర్హులైన వికలాంగుల పింఛన్లు తొలగించడం అన్యాయమని సిపిఎం మండల కార్యదర్శి వెంకటేష్ అన్నారు. ఈ మేరకు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సిపిఎం ఆధ్వర్యంలో ఎంపీడీవో రమణమూర్తి కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వికలాంగులు 15 సంవత్సరాలుగా పింఛను తీసుకుంటున్న తమ పింఛన్లు నిలిపిస్తే తమ జీవనం ఎలా అని ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే వెరిఫికేషన్ చేసి అర్హులైన వికలాంగులందరికీ పింఛన్లు పునరుద్ధరించాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఫిరంగి ప్రవీణ్ కుమార్, నరసింహ, వికలాంగులు లక్ష్మీనారాయణ, ఆదినారాయణప్ప, నరసింహమూర్తి, శివప్ప తదితరులు పాల్గొన్నారు.

నల్లమాడ : అర్హులైన వికలాంగుల పింఛన్లను పునరుద్ధరించాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు మంగళవారం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంపిడిఒకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు గోవిందు, మల్లిఖార్జున, మాధవరెడ్డి, గంగులప్ప తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం రూరల్ : మండలంలోని అర్హులైన వికలాంగులకు పింఛన్లు పునరుద్ధరించాలని సిపిఎం నాయకులు జంగాలపల్లి పెద్దన్న, మారుతి, జేవి రమణ, వెంకటస్వామి, పోతులయ్య కోరారు. ఈ మేరకు వారు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీడీవో సాయి మనోహర్‌కు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన వికలాంగులకు 15 వేల రూపాయలు సెప్టెంబర్ నెల నుంచి వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని తాము డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అయూబ్ ఖాన్, ఎస్ హెచ్ భాష, నిజాముద్దీన్, ఆదినారాయణ, మల్లికార్జున పాల్గొన్నారు.

గొర్రెల కాపరి అనుమానాస్పద మృతి

ప్రజాశక్తి - తాడిమర్రి

మండల పరిధిలోని చిల్ల కొండయ్య పల్లికి చెందిన ఆరవేటి నాగరాజు (46) అనే గొర్రెల కాపరి సోమవారం సాయంత్రం అనుమానాస్పద స్థితిలో మృతిచెందాడు. నాగరాజు మూడు రోజులుగా అనారోగ్యంతో బాధపడుతుండేవాడని కుటుంబసభ్యులు తెలిపారు. దీంతో నాగరాజు భార్య గొర్రెలను మేపడానికి సోమవారం వెళ్లింది. తిరిగి సాయంత్రం 6:30 సమయంలో ఆమె గొర్రెల దగ్గర నుండి వచ్చి చూడగా ఇంట్లో నాగరాజు మృతిచెంది ఉండటాన్ని గమనించింది. అయితే నాగరాజుది సహజ మరణం కాదని అనుమానాస్పదంగా మతి చెందినట్లు కుటుంబసభ్యులు అనుమానం వ్యక్తం చేశారు. దీంతో ఎస్ఐ కృష్ణవేణి మంగళవారం సంఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం రిపోర్టు ఆధారంగా పూర్తి వివరాలు తెలిసే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు

చేనేత కార్మికుడు ఆత్మహత్య

ప్రజాశక్తి - చిలమత్తూరు

మండల పరిధిలోని లాల్లేపల్లికి చెందిన చేనేత కార్మికుడు సోమశేఖర్‌రెడ్డి (38) మంగళవారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గ్రామానికి చెందిన సోమశేఖర్‌రెడ్డి అప్పుల భారంతో తీవ్ర మనోస్తాపానికి గురయ్యాడు. ఈ నేపథ్యంలో తన స్వగ్రామంలో ఉరేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని పంచనామా నిమిత్తం హిందూపురం తరలించారు.

కేబుల్ వైరు చోరీ

ప్రజాశక్తి - చిలమత్తూరు

మండల పరిధిలోనినేసేవాండ్లపల్లి గ్రామంలో పంచాయతీ బోరుబావి కి సంబందించిన కేబుల్ వైరును గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేసినట్లు సర్పంచి జయ శంకర్ రెడ్డి చెప్పారు. మోటారు రిపేరీ కావడంతో సోమవారం ఉదయం రిపేరీకి తీసుకువెళ్లామన్నారు. మంగళవారం ఉదయం వెళ్లి చూసే సరికి అక్కడున్న 300 మీటర్ల రూ . 40 వేలు విలువ చేసే వైరును దొంగలు ఎత్తుకెళ్లినట్టు గుర్తించామన్నారు. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సర్పంచి తెలిపారు.

ఘర్షణ కేసులో నిందితులకు రిమాండ్

ప్రజాశక్తి బత్తలపల్లి

టిడిపిలోని రెండు వర్గాలపై కేసులు నమోదు చేసి నిందితులను అరెస్టు చేసి మంగళవారం రిమాండ్ కు పంపినట్లు బత్తలపల్లి ఎస్ఐ సోమశేఖర్ తెలిపారు. కట్టకిందపల్లికి చెందిన విశ్వనాథనాయుడుతో మరో ఐదుగురు, గంటాపురం జగ్గుతో పాటు మరో ఇద్దరిపై కేసులు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు తెలిపారు. అక్రమంగా ఆయుధం కలిగి ఉన్న నల్లబోయనపల్లి గ్రామానికి చెందిన బెస్త కౌశిక్ తో పాటు గంటాపురం జగ్గు,ముస్టురు సాంబ ప్రమేయం ఉన్నట్లు విచారణలో తెలియడంతో కౌశిక్ తో పాటు అప్పస్వామిని అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపినట్లు ఎస్ఐ సోమశేఖర్ తెలిపారు.

ఫారెస్టు అధికారులకు జింక పిల్ల అప్పగింత

ప్రజాశక్తి - బత్తలపల్లి

మండలంలోని ఓ రైతు పొలంలో జింక మంగళవారం జింక పిల్లను ప్రసవించింది. ఇదే సమయంలో కుక్కలు గమనించగా జింక తన పిల్లను వదిలేసి పారిపోయింది. ఈ నేపథ్యంలో పాత్రికేయుడు మంజుల రాధాకృష్ణ జింక పిల్లను కుక్కల బారి నుంచి రక్షించిం ఇంటికి తీసుకువచ్చాడు. అనంతరం ఫారెస్టు అధికారులకు ఫోన్ చేసి వివరాలు అందించారు. సమాచారం అందుకున్న బీట్ ఆఫీసర్లు అక్కులప్ప, గిరిలు వచ్చి జింక పిల్లను స్వాధీనం చేసుకున్నారు. సంఘటనాస్థలాన్ని చూపాలని వారు కోరడంతో పొలం వద్దకు వెళ్ణి జింక ప్రసవించిన స్థలాన్ని చూపించారు. ఆ జింక పిల్లను నేలకోట పారెస్టులో జింకల మందలో వదిలేసేందుకు అధికారులు తీసుకువెళ్లారు.

జింకపిల్లను స్వాధీనం చేసుకుంటున్న ఫారెస్టు అధికారులు

జాతీయ రహదారి పనులను వేగవంతం చేయండి

రోడ్డు పనులను పరిశీలిస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

నవంబర్‌లో జరగనున్న శ్రీ సత్యసాయి నూరవ జయంతి లోపు జాతీయ రహదారి పనులు పూర్తి కావాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన మంగళవారం పుట్టపర్తి నుండి కోడూరు వరకు జరుగు రహదారి పనులను పరిశీలించారు. తొలుత పుట్టపర్తి మండలం గంటల మారెమ్మ గుడి వద్ద రివిట్మెంట్, గువ్వల గుట్టపల్లి వద్ద , గుట్టలను తొలిచే పనులు, గుమ్మయగారి పల్లి ఫ్లైఓవర్ పనులు, బూడిది గడ్డపల్లి వద్ద కాజ్‌వే నిర్మాణ పనులను పరిశీలించారు. అక్కడ పనిచేస్తున్న వారిని పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. అక్టోబర్ నెలాఖరుకు గుమ్మయిగారి పల్లి బైపాస్ మినహా మిగిలిన పనులు పూర్తి కావాలని కాంట్రాక్టర్‌ను, సంబంధిత అధికారులను ఆదేశించారు. సత్యసాయిబాబా నూరవ జయంతికి వచ్చేయి విఐపిలు, వివిఐపిలకు ఎలాంటి ఆటంకము కలగకుండా, జాతీయ రహదారి పనులను 90 శాతం మేర పూర్తిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమలో జాతీయ రహదారి డీఈ గిడ్డయ్య, జేఈ కావ్య, కాంట్రాక్టర్ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూర

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి అందించే ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పల్లె సింధూర సూచించారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలో రెండు కుటుంబాలకు మంజూరైన 1,31,752 రూపాయల విలువైన చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.

2013 భూసేకరణ చట్టంపై దృష్టి సారించాలి

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-నంబులపూలకుంట

2013 భూసేకరణ చట్టం ఆవిష్కరణ పుస్తకాన్ని మండల కేంద్రం కదిరి రాయచోటి రోడ్డులో ఏపీ రైతు సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయం, పరిశ్రమల అభివద్ధికి రెండు చక్రాలు లాంటివని, భూములు ఇవ్వడానికి రైతులు తిరస్కరిస్తున్న సమయంలో ప్రభుత్వాలు బలవంతపు భూసేకరణ చేపడుతున్నాయని విమర్శించారు. కార్పొరేట్ సంస్థలకు ప్రభుత్వం వేల ఎకరాలు వశం చేసుకుని అంబానీ,అదానీ కంపెనీలకు కార్పొరేట్ల ఒత్తిళ్లకు తలొగ్గి భూములను అప్పగిస్తున్నారన్నారు. రైతుల అభిప్రాయం మేరకే భూసేకరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి, సోమిరెడ్డి, ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'ఫ్రీడమ్ ప్లాన్' కు అనూహ్య స్పందన

హిందూపురం : స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బిఎస్ఎన్ఎల్) కేవలం ఒక రూపాయికే అందుబాటులోకి తీసుకొచ్చిన 'ఫ్రీడమ్ ప్లాన్' కు వినియోగదారులనుంచి మంచి స్పందన లభిస్తోందని ఆ సంస్థ ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాపార జనరల్ మేనేజర్ షేక్ ముజీబ్ పాషా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఆగష్టు 1వ తేదీ నుండి ప్రారంభమైన ఈ ప్రత్యేక ప్లాన్‌ను ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఇప్పటివరకు సుమారు 10 వేల మంది వినియోగదారులు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ ప్లాన్ ద్వారా వినియోగదారులకు రోజుకు 2 జీబీ డేటా, 100 సంక్షిప్త సమాచారాలు, అపరిమిత వాయిస్ కాల్స్ వంటి ప్రయోజనాలు ఆక్టివేట్ చేసిన రోజు నుండి నెల రోజుల పాటు కేవలం ఒక్క రూపాయికే లభిస్తున్నాయని తెలిపారు. ఈ ప్రత్యేక ఆఫర్ ఆగష్టు 31వ తేదీ వరకు మాత్రమే అందుబాటులో ఉంటుందని, ఆసక్తి గల వినియోగదారులు వీలైనంత త్వరగా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

ప్రజాశక్తి కి 45వ వార్షికోత్సవం
మరియు వినాయకచవితి శుభాకాంక్షలు...
ప్రతి అక్షరం ప్రజల పక్షంగా ఉంటూ
దినదినాభివృద్ధిలో భాగంగా నేడు
45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న ప్రజాశక్తి
దిన పత్రిక మరింత ముందుకు వెళ్లాలని ఆకాంక్షిస్తూ...
ప్రజలకు, అధికారులకు, మా శ్రేయోభిలాషులకు
వినాయకచవితి శుభాకాంక్షలు....
45వ వార్షికోత్సవం
నల్లపల్లి విజయ భాస్కర్
రాష్ట్ర అధ్యక్షుడు,
ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్,
సెల్: 9441143500.

గౌ॥శ్రీ॥ నారా చంద్రబాబు నాయుడు గారు
రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు
గౌ॥శ్రీ॥ పవన్ కళ్యాణ్ గారు
ఉప ముఖ్యమంత్రి వర్యులు
గౌ॥శ్రీ॥ నారా లోకేష్ గారు
ఐటి, విద్యాశాఖ మంత్రి వర్యులు
గౌ॥శ్రీ॥ పయ్యావుల కేశవ్ గారు
ఆర్థికశాఖ మంత్రి వర్యులు
గౌ॥శ్రీ॥ సత్యకుమార్ యాదవ్ గారు
వైద్యశాఖ మంత్రి వర్యులు
శ్రీమతి సవితమ్మ గారు
రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు
గౌ॥శ్రీ॥ వినోద్ కుమార్ గారు
అనంతపురం జిల్లా కలెక్టర్
ప్రసాద్ బాబు
జిల్లా విద్యాశాఖ అధికారి,
అనంతపురం
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ, వినాయకచవితి శుభాకాంక్షలు...
ప్రతి అక్షరం ప్రజల పక్షం అనునినాదంతో ముందుకు సాగుతూ
ప్రజాసమస్యల పరిష్కారంకోసం నిరంతరం వార్తా కథనాలను
వ్రాస్తూ నిజాలను నిర్భయంగా వ్రాసే పత్రిక ప్రజాశక్తి దినపత్రిక
45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభసందర్భంగా
పాఠకులకు, ప్రజలకు ప్రజాశక్తి అభిమానులకు
సిబ్బందికి ఇవే మా
శుభాకాంక్షలు....
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం
జిల్లా విద్యాశాఖ, అనంతపురం

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.....
బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అక్షర సమరం సాగిస్తూ
ప్రత్యామ్నాయ జర్నలిజానికి వేదికగా నిలిచి 45వ
వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా ప్రజాశక్తి
దినపత్రికకు, అధికారులకు, నాయకులకు, ప్రజలకు
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.......
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం
కరమతోటి అశోక్ నాయక్
అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం,
అనంతపురం జిల్లా అధ్యక్షులు

ACHARYA ACADEMY
S.V.JUNIOR COLLEGE
(Recognised by Govt. of A.P.) College Code : 25138
Opp S.V. Degree College, Jesus Nagar, Anantapur.
2024-25 విద్యా సంవత్సరంలో S.V.జూనియర్ కళాశాల విద్యార్థి P.భవిష్య ప్రతిష్టాత్మకమైన NEET ఫలితాలలో తన సత్తా చాటింది.
720 మార్కులకు 520 మార్కులు సాధించి, All India Rank-32281, State Lavel Rank-1020 ను కైవసం చేసుకుంది.
అత్యుత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థిని వారి తల్లిదండ్రుల సమక్షంలో కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపింది.
2024-25 ఆచార్య ప్రభంజనం
Congratulations
Congratulations
SECOND YEAR STUDENTS
MPC B.YERRISWAMY 985/1000 HT.NO. 2525220331
MPC V. MANOJ KUMAR 981/1000 HT.NO. 2525226664
MPC P.K.ANANYA 980/1000 HT.NO. 2525216434
MPC C.POTHULAIAH 978/1000 HT.NO. 2525217187
BiPC J. DIVYA SRI 971/1000 HT.NO. 2525226546
MPC B.E. HANSIKA 971/1000 HT.NO. 2525211266
వాస్తవాలను వెలుగులోకి తెస్తూ ప్రజాశక్తి పత్రిక దినదినాభివృద్ధి చెందుతున్న సందర్భంగా "ప్రజాశక్తి" దినపత్రికకు 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు..
FIRST YEAR STUDENTS
U. NIKHIL GANESH 461/470 MPC
K. KARTHIK 461/470 MPC
T. KEERTHANA 461/470 MPC
K. THARUN 461/470 MPC
MPC - EAPCET, JEE, IIT
BIPC - EAPCET, NEET
MBIPC
CEC - CA, CPT
MEC - CA, CPT
RESIDENTIAL
SEMI RESIDENTIAL
DAY SCHOLOR
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం
C.H. KHAJA VALI DEAN & PRINCIPAL 76759 07116
K. MALLIKARJUNA RAO DIRECTOR 62812 56214
M. MOUNESH DIRECTOR 72879 05295
CELL : 81258 81231, 62812 56214, 72879 05295, 97042 71270.

ప్రజాశక్తికి 45వ వార్షికోత్సవ,
వినాయకచవితి
శుభాకాంక్షలు
సంతోష్ కుమార్
APSPDCL CMD,
డా॥వి.వినోద్ కుమార్
జిల్లా కలెక్టర్
అనంతపురం
శేషాద్రి శేఖర్
APSPDCL SE
అనంతపురం
రాజశేఖర్
APSPDCL.EE
కళ్యాణదుర్గం డివిజన్
విద్యుత్ వినియోదారులు
నాణ్యమైన విద్యుత్ కోసం
ఏపీఎస్‌పీడీసీఎల్ సంస్థకు
అండగా నిలబడి సహకరించాలని,
విద్యుత్ వినియోగంలో
జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి.
అనునిత్యం ప్రజా సమస్యల పట్ల
స్పందిస్తూ, శ్రామిక వర్గ ప్రజల పక్షపాతిగా
వారి సమస్యలు వెలుగులోకి తెస్తూ,
ప్రభుత్వం సాధించిన ప్రగతిని వెలుగులోకి తెస్తూ,
సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ
ముందుకు సాగుతున్న
ప్రజాశక్తి కి 45వ వార్షికోత్సవం మరియు
వినాయకచవితి శుభాకాంక్షలు
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం
వెంకటసుబ్బయ్య
ఏపీఎస్‌పీడీసీఎల్ ఏడీఈ
డివిజన్‌లోని ఏఈలు, సిబ్బంది, కాంట్రాక్టర్లు

సమన్వయంతో చవితి ఉత్సవాలను విజయవంతం చేసుకుందాం...

ఎస్పీ రత్న

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ రత్న

ప్రజాశక్తి - హిందూపురం

స్వీయ నియంత్రణ, వ్యక్తిగత క్రమశిక్షణతో ఈ ఏడాది గణేష్ ఉత్సవాలను ప్రమాద రహితంగా నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ వి.రత్న సూచించారు. కులమతాలకు అతీతంగా అందరూ సమన్వయం పాటించి విజయవంతం చేసుకుందామన్నారు. మంగళవారం హిందూపురం పట్టణంలోని పరిగి రోడ్డు కంచి కామాక్షి కళ్యాణ మండపంలో గణేష్ ఉత్సవ కమిటీల నిర్వాహకులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ డి ఈ రమేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, హిందూపురం డిఎస్పీ మహేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వి. రత్న మాట్లాడుతూ హిందూపురం ప్రజలు ఈసారి గణేష్ ఉత్సవాలను మరింత జాగ్రత్తగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్ తర్వాత అంతే ఘనంగా గణేష్ వేడుకలు నిర్వహించే సాంప్రదాయం హిందూపురంలో ఉందన్నారు. గత ఏడాది హిందూపురంలో జరిగిన చిన్న చిన్న సంఘటనలను దృష్టిలో ఉంచుకొని ఈ ఏడాది పూర్తి ప్రమాద రహితంగా వేడుకలు నిర్వహించి కొత్త ట్రెండ్ సెట్ చేద్దామని వివిధ సంఘాల నాయకులు, గణేష్ ఉత్సవ కమిటీల నిర్వాహకులు, యువతకు పిలుపునిచ్చారు. గణేష్ ఉత్సవాల్లో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తుగా రాష్ట్రవ్యాప్తంగా డీజీపీ కార్యాలయం ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తున్నారన్నారు. అన్ని జిల్లాలకు గణేష్ ఉత్సవాల నేపథ్యంలో ఎప్పటికప్పుడు సలహాలు, సూచనలు అందిస్తున్నారన్నారు. ట్రాఫిక్ కు అంతరాయాలు కలగకుండా విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. విగ్రహాలు ఏర్పాటు ఏర్పాటు చేసిన రోజు నుండి నిమజ్జనం చేసే వరకు మండపాల వద్ద ఉత్సవ కమిటీ సభ్యులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జిల్లా వ్యాప్తంగా గణేష్ ఉత్సవ కమిటీల నిర్వాహకులతో పోలీసు శాఖ ఆధ్వర్యంలో తగిన సలహాలు ఇస్తున్నామన్నారు. ఏడాది గతం కన్నా గణపతి విగ్రహాల పరిమాణాన్ని, డీజే శబ్ద కాలుష్యాన్ని తగ్గించాలని ఉత్సవ కమిటీల నిర్వాహకులు నిర్ణయించడం అభినందనీయమని ఎస్పీ పేర్కొన్నారు. డీజేల శబ్ద స్థాయి తగ్గించడం వల్ల ఆరోగ్యపరంగా ఎంతో మేలు జరుగుతుందన్నారు. ప్రత్యేక యాప్ ద్వారా విగ్రహాలు ఏర్పాటు తదితర వాటికి అనుమతులు పొందాలన్నారు. భక్తి భావంతో జరుపుకునే వినాయక వేడుకలను ఎంతో బాధ్యతాయుతంగా నిర్వహిస్తేనే విజయవంతం అవుతాయన్నారు. అందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎస్పీ కోరారు. కర్ణాటక సరిహద్దు ప్రాంతంలో ఉన్న హిందూపురం ప్రజలు సౌమ్యులని, శాంతి, అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తుండడం శుభ పరిణామమన్నారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బిఎస్ విద్యాసాగర్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జెపికె. రాము, సీఐలు కరీం, రాజగోపాల్ నాయుడు, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, గణేష్ ఉత్సవ కమిటీ రాష్ట్ర కార్యదర్శి నిమ్మకాయల రాము, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు రాయల్ గోపాల్, శ్రీనివాసులు, జనార్దన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయక ప్రతిమల పంపిణీ

ప్రజాశక్తి - పుట్టపర్తి క్రైమ్

పుట్టపర్తి పట్టణంలో టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలను ఏర్పాటు చేశారు. సోమవారం సత్య సాయి మేనేజింగ్ ట్రస్టీ ఆర్ జె రత్నాకర్ గృహంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఈ ప్రతిమలను పాత్రికేయులకు ఆర్ జే రత్నాకర్ పంపిణీ చేశారు. మట్టి వినాయక విగ్రహాలను ఉపయోగించి పర్యావరణాన్ని పరిరక్షిద్దాం అని పిలుపునిచ్చారు. వినాయక ప్రతిమలతో పాటు ఒక జామ చెట్టు, ఉసిరి చెట్టు పంపిణీ చేశారు.

విగ్రహాన్ని, చెట్టును అందజేస్తున్న రత్నాకర్

అనంతరం హనుమాన్ సర్కిల్ లో ఏర్పాటుచేసిన మట్టి గణేష్‌తో పాటు పండ్ల మొక్కలను ఆర్డీవో సువర్ణ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ప్లాస్టిక్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలను వాడడం వల్ల జల, వాయు కాలుష్యం ఏర్పడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలను వినియోగించి పండుగను సంతోషంగా జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు శివరామకష్ణ, గోపాల్, సాయికుమార్, నాగరాజు, అంజి ప్రసాద్, సాయి ప్రసాద్, మురళి, సతీష్ బాబు, గంగాధర్, రమణ, సోము తో పాటు తదితరులు పాల్గొన్నారు.

యువకుడిపై దాడి

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం టౌన్

ఓ యువకునిపై ముగ్గురు వ్యక్తులు దాడి చేసి సెల్‌ఫోన్, ద్విచక్ర వాహనం లాక్కెళ్లిన ఘటన మంగళవారం మండలంలోని బోరంపల్లి వ్యవసాయ పొలాల్లో చోటుచేసుకుంది. మద్యం మత్తులో నలుగురు వ్యక్తులు ఒకే ద్విచక్ర వాహనంపై బోరంపల్లి సమీపంలోని గుట్టల్లోకి వచ్చారు. వారిలో ఓ యువకునిపై మిగతా ముగ్గురు బండారాలతో దాడి చేయడంతో పాటు అతడి వద్ద ఉన్న బైక్, సెల్‌ఫోన్ కూడా లాక్కెళ్లారు. సమీపంలో ఉన్న పశువుల కాపరులు గమనించి కేకలు వేయడంతో వారు అక్కడి నుంచి పరారయ్యారు. కాపరులు గాయపడిన వ్యక్తిని ఆరా తీయగా శెట్టూరు మండలంలోని లక్ష్మణపల్లి గ్రామానికి చెందిన జాఫర్ అని తెలిపాడు. బాధితుడు తెలిపిన వివరాల మేరకు స్థానికులు అతడి బంధువులకు సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి తీసుకెళ్లారు. కాగా దాడి చేసిన వారు ముసుగులు వేసుకుని వచ్చి రాళ్లతో దాడి చేశారని చెబుతుండడంతో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గ్రామస్తులు కళ్యాణ్ రూరల్ పోలీసులకు సమాచారం అందించారు.

పేకాటజూదరులు అరెస్ట్

ప్రజాశక్తి-బ్రహ్మసముద్రం

బ్రహ్మసముద్రంలో శివారులో మంగళవారం పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ. 13,300 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ నరేంద్రకుమార్ తెలి పారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పోలీసులతో కలిసి పేకాట స్థావరంపై దాడులు చేశామన్నారు. పేకాట ఆడుతున్న వడ్డే శ్రీనివాసులు, తిమ్మారెడ్డి, బ్రహ్మయ్యలను అదుపులోకి తీసుకెళ్లి వారి నుంచి రూ. 13,300 నగదు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

రైలు ఢీకొని 20 గొర్రెలు మృతి

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం రూరల్

మండలంలోని నారాయణపురం గేట్ వద్ద మంగళవారం రైలు ఢీకొని 20 గొర్రెలు మృత్యువాత పడ్డాయి. ఎర్రంపల్లికి చెందిన రాజశేఖర్ గొర్రెలను మేతకు తీసుకెళు న్న క్రమంలో రైల్వే ట్రాక్‌ను దాటి స్తుండగా ఈ సంఘటన జరిగిందని, దీంతో బతుకుతెరువు కోల్పోయానని బాధితుడు వాపోయాడు.

ఎస్ఎస్ఎ పోస్టుల నియామకాల్లో కలెక్టర్ జోక్యం చేసుకోవాలి

యుటిఎఫ్ నాయకులు

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

శ్రీ సత్య సాయి జిల్లా సర్వ శిక్ష అభియాన్ పోస్టుల నియామకాల్లో కలెక్టర్ జోక్యం చేసుకోవాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జయచంద్రారెడ్డి, సుధాకర్ డిఆమండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ౦ జిల్లాలో ఖాళీగా ఉన్న 10 రకాల పోస్టుల కొరకు జిల్లాలో మొత్తం 34 మంది అభ్యర్థులకు మార్కులను బహిర్గతం చేయకుండా ఇంటర్వ్యూలు నిర్వహించారన్నారు.. దీనిని వ్యతిరేకిస్తూ సోమవారం యుటిఎఫ్ జిల్లా శాఖ గ్రీవెన్స్‌లో కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చిందన్నారు. కలెక్టర్ ఆదేశాల మరకు అభ్యర్థుల మార్కులను బహిర్గతం చేశారన్నారు. 11 రకాల క్వాలిఫికేషన్స్ కు 85 మార్కులు కేటాయించారన్నారు. ఒక్కొక్క అభ్యర్థికి 11 రకాల క్వాలిఫికేషన్ ప్రకారం మార్కులు కేటాయించినప్పుడు అన్నీ పోస్టులకు ఒకే వెయిటేజీ మార్కులు రావాలన్నారు. అలా కాకుండా ఒక్కొక్క పోస్టుకు వేర్వేరు మార్కులు ఎలా వస్తాయని ప్రకటించారు. ఒక్కొక్క పోస్టుకు, 11 రకాల క్వాలిఫికేషన్ కు వచ్చిన మార్కులు విడుదల చేయకుండా గుంపగత్తుగా మొత్తం మార్కులు విడుదల చేయడం, నిబంధనలకు విరుద్ధమన్నారు. ఇది సమంజసం కాదని అన్నారు. ఒకవేళ ఇంటర్వ్యూ లో మార్కులు తేడా వచ్చాయనుకుంటే, అన్నీ పోస్టులకు ఒకే ఇంటర్వ్యూ నిర్వహించారన్నారు. ఎస్ఎస్ఎలో జరుగుతున్న అవకతవకలపై జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని దీనిపై సమగ్ర విచారణ జరిపి, పారదర్శకంగా నియామకాలు జరిపేటట్లు చూడాలని యుటిఎఫ్ గౌరవాధ్యక్షులు భూతన్న, సహాధ్యక్షులు బాబు, సీతా మాలక్ష్మి, కోశాధికారి శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శులు, సి .తాహీర్ వలీ, కె .శివ శంకర్, ఈ.నారాయణ స్వామి, సుబ్బారెడ్డి, సి .లక్ష్మీ నారాయణ, నరేష్ కుమార్, క్రిష్టప్ప, లతాదేవి, రామకృష్ణ నాయక్, నరసింహప్ప, ఆడిట్ కమిటీ కన్వీనర్ మహంతెశ్వర్, రాష్ట్ర కౌన్సిలర్స్, ఎం.వి.మారుతీ శ్రీనివాస్, మేరీ వర కుమారి తదితరులు డిమాండ్ చేశారు

మట్టి వినాయకులను పూజిద్దాం

ప్రజాశక్తి-ఉరవకొండ

వినాయక చవితి పండుగను పురస్కరించుకుని మట్టి వినాయకులను పూజించి వాతావరణ కాలుష్యాన్ని కాపాడుకుందామని తహశీల్దార్ మహబూబ్‌బాషా, ఎంపిడిఒ రవిప్రసాద్, వ్యవసాయ అధికారి రామకృష్ణ అన్నారు. టి.పవన్‌కుమార్, టి.సుమలత దంపతుల కవల పిల్లలు టి.ఓమిశా, టి.ఓమాన్స్ పుట్టినరోజును పురస్కరించుకుని మంగళవారం జైకిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేసు ఆధ్వర్యంలో ఉచిత మట్టి వినాయకులు, మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ గౌస్, లయన్స్ క్లబ్ మెంబర్ నాగేశ్వరరావు, ఆపద్బాంధవ ట్రస్ట్ వ్యవస్థాపకులు మురళి, జైకిసాన్ ఫౌండేషన్ సభ్యులు లావణ్య, మనస్వి, అక్రాంత్ రుషి, అక్షిత, తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ విగ్రహం వద్ద టిడిపి నాయకులు

హిందూపురంలో టిడిపి సంబరాలు

ప్రజాశక్తి - హిందూపురం

సినీనటులు, శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ పేరు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో నమోదు కావడం పట్ల తెలుగుదేశం స్థానిక నాయకులు సంబరాలు చేసుకున్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు నియోజకవర్గ వ్యాప్తంగా మంగళవారం హిందూపురం పట్టణం చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎస్.బి.ఐ. సర్కిల్ సమీపంలో ఉన్న నాలుగు సింహాల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. బాణసంచా పెంచుతూ జై బాలయ్య, జై జై బాలయ్య అంటూ కేరింతలు కొట్టారు. అవార్డులు, రివార్డులు ఒక్క బాలయ్యకే సొంతం అంటూ కొనియాడారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, ఇటీవలే కేంద్ర ప్రభుత్వం నుండి పద్మ విభూషణ్ అవార్డు అందుకున్న బాలకృష్ణ ప్రపంచ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం పొందడం గొప్ప విషయమన్నారు.. సినిమా, రాజకీయ రంగాలకు సమాన ప్రాధాన్యతలు ఇస్తూ ఓవైపు ప్రేక్షకులకు, అభిమానులకు సరికొత్త చిత్రాలను అందిస్తూ మరోవైపు నియోజకవర్గ ప్రజలకు పెద్ద ఎత్తున అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేస్తున్న ఘనత బాలకృష్ణ కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగుదేశం శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నాయి.

జిల్లాలో ఎరువుల కొరత లేకుండా చర్యలు

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

జిల్లాలో ఎరువుల కొరత లేదని రైతులు ఆందోళన చెందకుండా తమకు ఎంత అవసరమో ఆ మేరకు కొనుగోలు చేయాలని, అదనంగా కొని స్టాక్ పెట్టుకోవాల్సిన పనిలేదని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వై వి సుబ్బారావు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలో 2,19,950 హెక్టార్లకు సాగు భూమికి గాను ఇప్పటివరకు 82,369 హెక్టార్లు వివిధ పంటలను రైతులు సాగు చేశారన్నారు. వేరుశెనగ, కంది, మొక్కజొన్న, వరి, పత్తి, ఆముదం ప్రధానంగా సాగు చేయడం జరిగిందన్నారు. వాటికి యూరియా, డిఎపి,కాంప్లెక్స్, ఫొటాష్ తదితర ఎరువులు 20,154 మెట్రిక్ టన్నులు అవసరం అవుతాయన్నారు. ఇప్పటివరకు రైతులు కొనుగోలు చేయగా ఇంకా యూరియా 2720 మెట్రిక్ టన్నులు, డిఎపి 903 మెట్రిక్ టన్నులు మిగిలి ఉందన్నారు. రైతులు ఆందోళన చెంది ముందు జాగ్రత్తగా అవసరం లేకుండా కొనుగోలు చేయనవసరం లేదన్నారు. జిల్లాలో ఎరువులు డీలర్లు అక్రమంగా ఎరువులు దాచుకొని కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇప్పటికే ఆరుగురు డీలర్లపై చర్యలు తీసుకున్నామన్నారు.

'భారతీయ ముస్లిం లెజెండ్స్' పుస్తకానికి తెలుగు భాష పురస్కారం

ప్రజాశక్తి - హిందూపురం

హిందూపురం పట్టణానికి చెందిన సామాజికవేత్త, ముస్లిం నగారా వ్యవస్థాపకులు ఉమర్ ఫరూక్ ఖాన్ రచించిన భారతీయ ముస్లిం లెజెండ్స్ అనే పుస్తకానికి తెలుగు భాషా పురస్కారం దక్కింది. కల్లూరు ఉమర్ ఫారూఖ్ ఖాన్ భారతీయ ముస్లిం లెజెండ్స్ భారత దేశ నిర్మాణం లో ముస్లిం దేశ భక్తుల పాత్ర పై ఈ గ్రంథాన్ని రచించారు. ఈసందర్భంగా ఉమర్ ఫారూఖ్ ఖాన్ మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్య ఉద్యమం లో భారత దేశ నిర్మాణంలో ముస్లిం సామాజిక వర్గం చేసిన త్యాగాలను ఈ పుస్తకంలో వివరించామన్నారు. భారత దేశ అభివద్ధి జాతీయ సమైక్యత దేశ సుస్థిరత దేశభక్తి మత సామరస్యం పరమత సహనం సోదర భావం వసుధైక కుటుంబ నిర్మాణం తోనే దేశ నిర్మాణం దేశ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.

45
ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
45వ వార్షికోత్సవ ప్రత్యేక అనుబంధం
శ్రీ సత్యసాయి జిల్లా | బుధవారం 27-08-2025 | 12 పేజీలు

కదిరి అభివృద్ధి దిశగా 'కందికుంట'అడుగులు

సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట

వార్త 11లో

కదిరి శివారు ప్రాంతాల్లో పేరుకుపోయిన చెత్త

దుర్గంధ భరితం

అపరిశుభ్రానికి నిలయంగా కదిరి పట్టణ శివారు ప్రాంతాలు

కనిపించని చెత్త సేకరణ వాహనాలు

జాడలేని ఫాగింగ్.. అధికమైన దోమలు

పట్టించుకోని మున్సిపల్ అధికారులు-ఆందోళనలో ప్రజలు

ప్రజాశక్తి-కదిరి టౌన్

కదిరి పట్టణంలో జనాభా విస్తరిస్తున్నా అందుకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించడంలో మాత్రం అధికారులు విఫలమవుతున్నారు. ప్రధానంగా కదిరి పట్టణ శివారు ప్రాంతాల్లో కాలనీల్లో ఎక్కడిచెత్త అక్కడే ఉంటోంది. చెత్తతో దోమలు అధికమై రోగాల బారిన పడుతున్నామని శివారు ప్రాంత ప్రజలు వాపోతున్నారు. పట్టణ శివారులోని పార్థసారథి కాలనీ, దేవానంద్ కాలనీ, నిజాంవలి కాలనీ, వీవర్స్‌కాలనీ, వికలాంగుల కాలనీల్లోని రోడ్లపై పారిశుధ్యం అస్తవ్యస్తంగా తయారైంది. ఆయా కాలనీలకు చెత్త సేకరణ వాహనాలు వచ్చిన దాఖలాలు లేవు. దీంతో ప్రజలు ఇళ్లలోనీ చెత్తను ఎక్కడ పడితే అక్కడే వేసేస్తున్నారు. ఫలితంగా వర్షాకాలంలో దోమలు అధికమే జ్వరాలు బారిన పడుతున్నట్లు ప్రజలు వాపోతున్నారు. అలాగే మూడు నెలలకు ఒకసారి కూడా ఈ ప్రాంతాల్లో మున్సిపల్ అధికారులు ఫాగింగ్ చేయలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరకత మహాలక్ష్మి గుడి పరిసర ప్రాంతాలు వ్యర్థ పదార్థాలు, అసాంఘిక కార్యక్రమాలకు నిలయమై, వైశ్యాబ్యాంకు కాలనీ, దత్త నగర్, ఇందిరా కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గుడికి రావాలన్నా, రోడ్డుమీదికి రావాలన్నా ముక్కు మూసుకుని వెళ్లాల్సి వస్తోందని అంటున్నారు. పట్టణంలోని హోటళు ,, ఆటోమొబైల్, ఇతర వ్యర్థ పదార్థాలను రహదారిపైనే వదిలేసి వెళ్తున్నారు. దీంతో దుర్గంధ భరితంగా మారి భక్తులు గుడికి రావాలన్నా జంకాల్సిన పరిస్థితి. ఈ ప్రాంతంలో సంవత్సరాల తరబడి కొందరు ప్రయివేటు వ్యక్తులు వివిధ భవన నిర్మాణ యంత్రాలను పడేస్తున్నారు. అలాగే కోనేరు సమీపంలో మద్దిలేరు వాగును సైతం మున్సిపల్ అధికారులు మట్టితో పూడ్చడంతో చికెన్ నిర్వాహకులు తెల్లారకనే అక్కడికి వచ్చి వేసేసి వెళ్లిపోతున్నారు. ఫలితంగా మద్దిలేరు వాగు వ్యర్థాలతో నుండి దుర్వాసన వెదజల్లుతోంది. వినియోగంలో లేని పాత వాహనాల గుజిరీ సామగ్రిని కూడా ఇక్కడ వదిలి రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తున్నారు. ముళ్లపొదలు ఏపుగా పెరగడంతో రాత్రి పొద్దుపోయే వరకు అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారింది. ఇందువల్ల ఈ ప్రాంత ప్రజలు సాయంకాలం దైవ దర్శనం కోసం గుడికి రావాలంటే ముఖ్యంగా మహిళలు బెంబేలెత్తిపోతున్నారు. గతంలో మున్సిపల్ అధికారులకు ఈ విషయంపై పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ, పత్రికల్లో వార్తలు వచ్చినప్పటికీ ఏమాత్రం స్పందించడం లేదు. ఈ మధ్య కాలంలో కాలనీలో దొంగతనం జరిగిన తర్వాత ప్రజలు మరింత భయాందోళనకు గురవుతున్నారు. మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి ఈ ప్రాంతాలను శుభ్రం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

తిమ్మమ్మ మర్రిమానుకు దక్కని ప్రాధాన్యత

తిమ్మమ్మ మర్రిమాను

8.50 ఎకరాల్లో 6,869 ఊడలతో మహావృక్షం విస్తరణ

పాలకుల నిర్లక్ష్యం

పర్యాటకులకు సదుపాయాలు నిల్

ప్రజాశక్తి-కదిరి టౌన్

శ్రీసత్యసాయి జిల్లా కదిరికి 27 కిలోమీటర్ల దూరంలో నంబులపూలకుంట మండలం గూటిబైలు గ్రామంలో తిమ్మమ్మ మర్రిమాను మహావృక్షం 8.50 ఎకరాల్లో విస్తరించి ఉంది. ప్రపంచ చిత్రపటంలో గుర్తింపు పొందిన ఈ మహావృక్షం.

బుక్కపట్నానికి చెందిన వెంకటప్ప, దుంగమాంబ దంపతుల కుమార్తె తిమ్మమాంబను గూటిబైలుకు చెందిన బాలవీరయ్యతో వివాహం చేస్తారు. అయితే బాలవీరయ్యకు కుష్టువ్యాధి సోకుతుంది. దీంతో అప్పటి రాజులు గంగరాజులు ఆ గ్రామం నుంచి వెలివేస్తాడు. అప్పుడు తిమ్మమాంబ భర్త వీరనాయునితో కలిసి ఊరిబయట ఉన్న తమ పశువుల పాకనే కుటీరంగా చేసుకుని భర్తకు సేవ చేస్తూ జీవించేది. తిమ్మమ్మ తన పతివ్రత మహిమతో గ్రామాన్ని పాలించే గంగరాజును శపిస్తుంది. కోపోద్రిక్తుడైన రాజు ఫలితంగా వాళ్లు కోటను వదిలిపోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని చరిత్ర చెబుతోంది. భర్త అనారోగ్యంతో మృతి చెందడంతో సతీమణి తిమ్మమాంబ సతీసహగమనం చేసేందుకు ఆసక్తి చూపుతోంది. దీంతో 1434లో తిమ్మమ్మ సతీసహగమనం చేస్తుంది. తిమ్మమ్మ సతీ సహగమనం చేసిన చోట మొలిచిన చిన్న మొక్క ఈరోజు ఇంత పెద్ద మర్రిమానుగా వృద్ధి చెందిందని భక్తులు భావిస్తారు. ప్రతి శివరాత్రికి ఇక్కడ పెద్ద జాతర జరుగుతుంది. తిమ్మమ్మను, మర్రిమాను వృక్షంపైన ఏ పక్షి మల విసర్జన చేయకపోవడం విశేషం. అంతేగాకుండా సాయంత్రం ఆరుగంటకు పక్షులేవీ ఈ చెట్టుపై ఉండవు.



తిమ్మమాంబ ఆలయం, ఇన్‌సెట్‌లో తిమ్మమాంబ దంపతులు

8.50 ఎకరాల్లో విస్తరించిన మర్రిమాను

చిన్న మొక్కగా మొదలైన తిమ్మమ్మమర్రిమాను ప్రస్తుతం 8.50 ఎకరాలకు విస్తరించింది. దాదాపు 5 చదరపు ఎకరాల కన్నా ఎక్కువ విస్తీర్ణంలో వ్యాపించి ఉంది. 1989లో సత్యనారాయణ అనే వ్యక్తి తిమ్మమ్మ మర్రిమాను గిన్నీసు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ స్థానం పొందేందుకు కృషి చేశారు. తాజా సర్వేలో ఈమర్రిమాను 6,869 ఊడలతో 8.50ఎకరాల్లో విస్తరించి ఉందని తేలింది. మర్రిమానుకు దాదాపు 660 సంవత్సరాలు నిండాయి. మర్రిమాను కిందికి వెళ్తే ఏదో అరణ్యంలోకి వెళ్లిన అనుభూతి కలుగుతుంది. అడుగడుగునా ఓ ఊడ కనిపిస్తుంది. దేనికదే ఇదే చెట్టు మొదలేమో అనిపిస్తుంది. ఆకాశమంత హరిత పందిరి. భూమంతా ఆక్రమించిన వటవృక్షాన్ని చూసిన ఆశ్చర్యంలో గంటలు నిముషాల్లా గడిచిపోతాయి.

మర్రిమానును 1992లో అటవీశాఖ ఆధీనంలోకి తీసుకుంది. మర్రిమాను అభివృద్ధిలో భాగంగా గతంలో టిడిపి హయంలో ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ తరపున రూ.34 లక్షలతో అతిథి భవనం, ఆటవీశాఖతో వన్యప్రాణుల సంరక్షణ షెడ్డు, రూ.12 లక్షలతో శివఘాట్ నిర్మించారు. ఇటీవల కర్నాటకకు చెందిన కైవారం ట్రస్టు ఆధ్వర్యంలో రూ.10 లక్షలతో అభివృద్ధి పనులు చేశారు. అప్పట్లో ప్రస్తుత ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ చొరవతో తిరుమల తిరుపతి దేవస్థానం వారు వెంకటేశ్వరాలయం నిర్మాణం చేపట్టారు.

మౌలిక వసతులపై ఏదీ దృష్టి..

తిమ్మమ్మ మర్రిమాను వద్దకు వేల సంఖ్యలో పర్యాటకులు వస్తున్నా ప్రభుత్వాలు మాత్రం సౌకర్యాలు కల్పించడంలో దృష్టి పెట్టడం లేదన్న విమర్శలు ఉన్నాయి. చాలాచోట్ల పర్యాటక ప్రదేశాల్లో పర్యాటకుల్ని ఆకట్టుకునేలా హరిత హోటళ్లు, మనసును ఆకట్టుకునేలా కనువిందు చేసేలా లోయలు.. ఆహ్లాదకర వాతావరణంలో వెళ్లే వారికి మెరుగైన సదుపాయాలు కల్పించి మళ్లీ ఆ ప్రదేశానికి రావాలనే ఆశలు రేకెత్తిస్తున్నాయి అయితే తిమ్మమ్మ మర్రిమాను వద్ద సౌకార్యలు కల్పించడంలో ప్రభుత్వాలు, పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఫలితంగా పర్యాటకులు కేవలం గంటల్లోనే వెనుదిరిగి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది.

టెంపుల్ సర్క్యూట్ కేంద్రంగా ఎమ్మెల్యే అడుగులు

కదిరి నియోజకవర్గ అభివృద్ధి పరంగా వెనుకబాటుకు గురైంది. తద్వారా ఎలాంటి ఆదాయ వనరులు లేక ఆమడు దూరంలో ఉంది. కదిరిని అభివృద్ధి పథంలో నిలవాలనే ఆకాంక్షతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆదిశగా ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా డిల్లీ వెళ్లి కేంద్ర పర్యాటక మంత్రి గజేంద్రసింగ్ షకావత్‌ను కలిసి టెంపుల్ సర్క్యూట్ కేంద్రంగా కదిరిని తీర్చి దిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేసి నిధులు విడుదల చేయాలని కోరారు. ఆ దిశగా అడుగులు ముందుకు పడితే పర్యాటక కేంద్రంగా కదిరి అభివృద్ధి పథంలో నిలుస్తుందని చెప్పవచ్చు.

రైతులకు 'అతియ ఫార్మర్స్' చేయూత

'అతియ ఫార్మర్స్' ద్వారా రైతులకు సబ్సిడీ పరికరాలు

ప్రజాశక్తి-కదిరిటౌన్

అతియా ఫార్మర్స్ కంపెనీ రైతులకు అండగా నిలుస్తోందని కంపెనీ సిఇఒ వెంకటేష్‌నాయక్, ఎంసిఒ బాలకృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ప్రజాశక్తితో మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు మద్దతు ధర లభించేలా, రైతులను బలోపేతం చేసేందుకు రైతుసంఘాల ఏర్పాటుతో రైతులకు మేలు జరుగుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో గ్రామాల్లో ఎఫ్ఐజీ రైతులు పదిమంది సభ్యులు సంఘంగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆయా సంఘాలకు అతియ ఫార్మర్స్ కంపెనీ ద్వారా ఎంతో లబ్ధి చేకూరుస్తున్నట్లు తెలిపారు. సంఘాలుగా ఏర్పడిన సభ్యులకు అతియా ఫార్మర్స్ కంపెనీ ఆధ్వర్యంలో సబ్సిడీతో కూడిన దాణా, ఉచిత వేరుశనగ కాయలు, జెసిబి ద్వారా పొలాల్లో రాళ్లు తొలగించే పనులు, టార్పాల్ పట్టలు, గడ్డికోసే మిషన్లు, ఎరువులు, తదితర వాటిని అందజేశామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రైతుసంఘాల ద్వారా రైతులకు లబ్ధి కూర్చేందుకు జిల్లాకు ఎఫ్ఇఒ సంఘాల కోసం అనుమతి ఇచ్చిందన్నారు. ఇందులో భాగంగా అతియా ఫార్మర్ కంపెనీ తరపున శ్రీ సత్యసాయి జిల్లావ్యాప్తంగా రైతులు, పాడి రైతులను ఆదుకునే విధంగా కంపెనీ కార్యకలాపాలు నిర్వహిస్తోందన్నారు. ఈ కంపెనీ ద్వారా రాయితీతో రైతులు, పొలాల్లో రాళ్లు తొలగించడం, మల్చింగ్ షీట్లు, వ్యవసాయ యాంత్రీకరణ ద్వారా పొలాలను దుక్కి దున్నడం, టార్పాల్ పట్టలు, గడ్డికోసే మిషన్లు, పండ్ల మొక్కలు, డ్రిప్పు పరికరాలు, రైతు ఉత్పత్తులు కొనుగోలు చేయడం, వంటివి రైతులు పొందవచ్చున్నారు. సిఇఒ వెంకటేష్‌నాయక్ మాట్లాడుతూ పాడి రైతుల కోసం గేదెలకు సబ్సిడీతో కూడిన దాణా, ఎరువులు, విత్తనాలను సబ్సిడీతో అందజేస్తామన్నారు. సంస్థ తరపున మామిడి, చీనీ, వంటి మొక్కలను ఉచితంగా పంపిణీ చేస్తామని తెలిపారు.

రైతులకు సబ్సిడీ దాణాను అందజేస్తున్న అతియా ఫార్మర్స్ కంపెనీ ప్రతినిధులు

రైతుల పొలాల్లో జెసిబి పనులను ప్రారంభిస్తున్న అతియా ఫార్మర్స్ కంపెనీ ప్రతినిధులు

తాడేపల్లిలోని ప్రజాశక్తి ప్రధాన కార్యాలయం

తెలుగు నేలపై ప్రారంభమైన మొట్టమొదటి దినపత్రిక ప్రజాశక్తి. 1942లో వారపత్రికగా ప్రారంభమై 45లో దినపత్రికగా ఎదిగింది. ఇప్పటికి ప్రజాశక్తి స్వర్ణోత్సవాన్ని కూడా పూర్తి చేసుకుని 79 ఏళ్లుగా పురోగమిస్తోంది. ఈ 80 ఏళ్ల గమనంలో అనేక ఆటుపోట్లను, ఎత్తుపల్లాలనూ అధిగమించింది. 45 ఏళ్ల క్రితం ప్రజాశక్తి దినపత్రికగా పున:ప్రారంభమై నాలుగు దశాబ్దాలు పూర్తి చేసుకుని 45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సమయం ఇది. ప్రారంభమైంది మొదలు పాఠకుల ఆదరణ, శ్రేయోభిలాషుల సహకారంతో అప్రతిహతంగా పురోగమిస్తోంది. ప్రజా ఉద్యమంలోనూ, పత్రికా రచనల్లోనూ సవ్యసాచిలా రాణించిన మోటూరు హనుమంతరావు సంపాదకత్వంలో, మహానేత పుచ్చలపల్లి సుందరయ్య దార్శనికతలో 1981 ఆగస్టు 1న విజయవాడ కేంద్రంగా ప్రారంభమైన ప్రజాశక్తి అనతి కాలంలోనే ఉమ్మడి రాష్ట్రంలో 10 కేంద్రాలకు విస్తరించింది. నవ్యాంధ్రప్రదేశ్‌లో నేడు 8 కేంద్రాల నుంచి ప్రచురితమవుతోంది. పత్రికా రంగంలో వస్తున్న ఆధునిక సాంకేతికను అందుకోవడానికి ప్రయత్నిస్తోంది. రాష్ట్రంలో జరుగుతున్న ప్రజా పోరాటాలకు అక్షరసాయాన్ని అందిస్తూ ప్రత్యామ్నాయ జర్నలిజాన్ని ప్రోత్సహిస్తోంది. ప్రజల సహకారం, సిబ్బంది నిబద్ధత ఆధారంగా ప్రజాశక్తి పయనం మున్ముందుకు సాగుతోంది. రాష్ట్ర విభజన అనంతరం హైదరాబాద్ నుండి విజయవాడకు తరలి వచ్చిన ప్రజాశక్తి ప్రధాన కార్యాలయం కొన్నాళ్లు అద్దెభవనంలో సాగింది. 2020 నవంబరు 6వ తేదీన రాష్ట్ర రాజధాని కేంద్రం తాడేపల్లిలో నిర్మాణం పూర్తి చేసుకున్న సొంత భవనం నుండి కార్యకలాపాలను సాగిస్తూ అప్రతిహతంగా పురోగమిస్తోంది.

ప్రజాశక్తి అప్రతిహత ప్రస్థానం

ప్రజాశక్తి వారపత్రికగా నడిచింది. వారపత్రిక తేవడానికి అవసరమైనంత మేరకు కంపోజింగ్, ప్రెస్ ఉన్నాయి. దినపత్రికగా తీసుకురావడానికి చాలా సిబ్బంది కావాలి. యంత్రాంగమూ పెరగాలి. మూడు నెలల ముందు సన్నాహాలు మొదలయ్యాయి. సుందరయ్య ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. మోటూరు హనుమంతరావు పత్రికా నిర్వహణ సంబంధమైన ఏర్పాట్లు చూశారు.

ప్రజాశక్తి దినపత్రికగా రాబోతుందన్న వార్త వామపక్ష ప్రగతిశీల వాదులకు ఎంతో ఉత్సాహాన్నిచ్చింది. నాయకుల ద్వారా దాతలు సహాయ సహకారాలు అందజేశారు. పుచ్చలపల్లి సుందరయ్య అధ్యక్షతన నిర్వహించిన సభలో ఎ.ఎం.ఎస్ నంబూద్రిపాద్ పత్రిక తొలి ప్రతిని ఆవిష్కరించారు. ఆ సందర్భంగానే సుందరయ్య... కమ్యూనిస్టులు పత్రికను ఎంత విలువైనవిగా పరిగణిస్తారో వివరించారు. అప్పటివరకూ విశాలాంధ్ర మాత్రమే వామపక్ష దినపత్రికగా వెలువడుతుండేది. కమ్యూనిస్టు పత్రికలంటే అదే నమూనాలో ఊహించేవారు. సాధారణ వార్త ఎంత ముఖ్యమైనదైనా, అంతకంటే పార్టీ సంబంధమైన వార్తకే ప్రథమ ప్రాధాన్యతనివ్వడం, ఉద్యమ సంబంధమైన నాయకుల ప్రకటనలు మొదటి పేజీలో ఇవ్వడం ఇందులో ప్రధానాంశం. అయితే ప్రజాశక్తిని కేవలం వ్యూస్ పేపరుగా కాక న్యూస్ పేపర్‌గా తీసుకురావాలని నాయకత్వం భావించింది. అంటే కేవలం పార్టీ సంబంధిత వార్తలు మాత్రమే కాకుండా, అన్ని రకాలైనవి ఇవ్వాలని నిర్ణయమైంది. ఇదో కొత్త ఒరవడి. అయితే దాన్ని సంపూర్ణం గావించడానికి చాలా కాలం పట్టింది. ప్రజాశక్తి దినపత్రిక పున్నప్రారంభమైన కొద్ది రోజుల్లోనే కారల్ మార్క్స్ శతజయంతి ఉత్సవాలు వచ్చాయి. అ పైన సిపిఎం జాతీయ మహాసభలు విజయవాడలో అపూర్వంగా జరిగాయి. ఇవన్నీ కూడా పాఠకులకు ఆసక్తికరమైన సందర్భాలు కావడంతో పత్రిక చురుగ్గా నడిచింది. ఆదివారం అనుబంధం విభిన్నంగా ఉందని అభినందనలు వచ్చాయి. పెద్ద యంత్రాంగం లేకున్నా ఉత్సాహవంతులైన యువ పాత్రికేయులే శ్రమపడి రాస్తుండేవారు.

ప్రత్యేకతలు... ప్రతిబంధకాలు

1984లోనే తొలిసారిగా పరిశ్రమల సంచిక, స్వాతంత్ర్య దినోత్సవ ప్రత్యేక సంచికలు విడుదలయ్యాయి. ఇవన్నీ పత్రిక స్థాయి పెరిగేందుకు దోహదపడ్డాయి. 1984లో ఇందిరాగాంధీ హత్య జరిగినప్పుడు ప్రజాశక్తి ప్రచురించిన పెద్ద ఫొటో హిందూ దినపత్రిక తర్వాత అత్యుత్తమంగా ఉన్నట్లు ప్రశంసించారు. ఇవన్నీ ఉన్నా న్యూస్ ప్రింట్ వ్యయం, జీతభత్యాలు వగైరాలు పెరగడంతో, పత్రిక నిర్వహణ కష్టంగా మారింది. అడ్వర్‌టైజ్‌మెంట్లు చాలని స్థితి. ఆ దశలో యాజమాన్యం ఆరు పేజీల పత్రికను నాలుగు పేజీలకు తగ్గించాలని నిర్ణయించింది. ఇతర పత్రికల పోటీని తట్టుకోవడమే కష్టంగా ఉన్న తరుణంలో ఉన్న పేజీలను తగ్గించడం, పత్రికల్లో వచ్చే ప్రధాన విషయాలేవీ దెబ్బతినకుండా ముందే తగు ప్రణాళిక తయారైంది. ఏమైనా ప్రజాశక్తి రాజకీయ నిబద్ధత, పాఠకాభిమానం దాన్ని నిలబెట్టాయి.

ఈ కాలమంతటా సాంకేతికంగానూ, సిబ్బంది దృష్ట్యాను ప్రజాశక్తి హంగులు సమకూర్చుకుంటూనే వచ్చింది. ఉన్నంతలో అదనపు ఆకర్షణలు, శీర్షికలను జత చేసింది. అన్నిటికన్నా ముఖ్యంగా రాజకీయ నైశిత్యాన్ని నిలబెట్టడంలో విశేష కృషి చేసింది. రాష్ట్రంలోని రాజకీయ సీనియర్ నాయకుల్లో ఒకరుగా, కమ్యూనిస్టు వ్యాఖ్యాతల్లో అగ్రగణ్యుడుగా పేరెన్నికగన్న మోటూరు సంపాదకీయం దానికి పెద్ద పెట్టుబడి కాగా, ఉత్సాహం, అంకితభావం గల సంపాదకవర్గం, యాజమాన్యం, సిబ్బంది దాన్ని ముందుకు నడిపే సైన్యంగా పనిచేశారు. అప్పటికే రంగంలో ఉన్న పత్రికలకు ధీటుగా అది ముందుకు సాగింది.

1984 ఎన్నికల పోరాటంలో ప్రజాశక్తి ఇచ్చిన సమాచారం, ప్రత్యేక ఫీచరింగ్ నినాదాలు వంటివి అందరినీ ఆకర్షించాయి. 1985లో కారంచేడులో దళితులపై హత్యాకాండ జరిగింది. ఆ వార్తను ముందుగా ఇచ్చిన వాటిలో ప్రజాశక్తి ఒకటి. తర్వాత కూడా ఆ వివరాలను ప్రత్యేక ప్రాధాన్యతతో ఇస్తూ వచ్చింది. 1985 మే 25న సుందరయ్య కన్నుమూశారు. పత్రిక మొదటి పేజీలో ఆయన పెద్ద ఫోటోతో రాసిన లీడ్ పాఠకులను కదిలించింది. లౌకిక పార్టీల ఆధ్వర్యంలో సాగిన ఉద్యమాలకు ఎప్పుడూ ప్రజాశక్తి వాణిలా పని చేస్తూ వచ్చింది.

దానితో పాటు పలు శీర్షికల ద్వారా రాజకీయ, సైద్ధాంతిక చైతన్యం పంచిపెట్టింది. 1988 డిసెంబర్‌లో వంగవీటి మోహ నరంగా హత్యానంతరం అల్లర్లు తీవ్ర ఉద్రిక్తతలకు దారితీశాయి. సంయమనంతో, సమతుల్యతతో వ్యవహరించి వాస్తవాలను వెలికితీసి ప్రచురించింది. 1987 తర్వాత రాజీవ్‌గాంధీ బోఫోర్స్ కుంభకోణం దేశాన్ని కుదిపేసింది. ఆ సమాచారాన్ని తేవడంలో ప్రజాశక్తి ప్రముఖ పాత్ర వహించింది. హిందూ దినపత్రిక సహ సంపాదకునిగా ఉన్న ఎన్.రామ్ బోఫోర్స్ కుంభకోణం తాలూకా కీలక పత్రాలను తమ పత్రికలో ప్రచురించడానికి అప్పటి సంపాదకులు అంగీకరించనందున ఇతర పత్రికల ద్వారా విడుదల చేశారు. తెలుగులో ఆయన ప్రజాశక్తిని ఎంచుకున్నారు. బోఫోర్స్ వార్తల ఫీచరింగ్‌తో వచ్చిన ప్రజాశక్తి మార్కెట్లో పెద్ద సంచలనమైంది. ఆ నేపథ్యంలో 1989లో కేంద్రంలో నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం వచ్చింది. రాష్ట్రంలోని తెలుగుదేశం ఓడిపోయి, కాంగ్రెస్ అధికారం చేపట్టడంతో ప్రజాశక్తి రాజకీయ బాధ్యత పెరిగింది. రాజకీయాంశాలతో పాటు పత్రిక ఆదాయాన్ని పెంచే అడ్వర్‌టైజ్‌మెంట్లు, ఇతర యంత్రాంగాన్ని పెంచుకోవడంపై కేంద్రీకరణ పెరిగింది.

1991లో దశమ వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎన్.రామ్ ప్రజాశక్తి సాంకేతిక పద్ధతులను చూసి ఆనందాశ్చర్యాలు వెలిబుచ్చారు. చేతి కంపోజు నుంచి ఒకేసారి పేజినేషన్‌కు వెళ్లారంటే బూర్జువా దశను దాటి సోషలిస్టు దశలోకి ప్రవేశించారన్న మాట అని చమత్కరించారు. సుందరయ్య రాజకీయాలతో పాటు సాంకేతిక అభివృద్ధి గురించి తనతో తరచూ చర్చించేవారని, ప్రజాశక్తిని చూస్తుంటే ఆయన కలలు నిజమైనట్లు అనిపిస్తోందని రామ్ కరతాళధ్వనుల మధ్య అన్నారు. పదో వార్షికోత్సవానికి సోదర పత్రికల సంపాదకులందరూ హాజరై అభినందించారు.

కొత్త పుంతలు

విద్యుచ్ఛక్తి ఉద్యమంతో మొదలెట్టి ప్రజాశక్తి ప్రజా ఉద్యమాలతో, ప్రపంచీకరణ వ్యతిరేక పోరాటాలతో పూర్తిగా మమేకమైంది. పత్రికలో శీర్షికలు పెరుగుదలే కాక మరింత జనరంజకంగా మారాయి. యంత్రాంగం విస్తరించింది. చిరకాలంగా ఉన్న లోగో సహా అనేక మార్పులు జరిగాయి.

2001లో 20వ వార్షికోత్సవంలో తిరుపతి ఎడిషన్ మొదలైంది. ఇక ఆ తర్వాత చకచకా ఎడిషన్లు పెరిగాయి. ఖమ్మం, కర్నూలు, రాజమండ్రి, కరీంనగర్, శ్రీకాకుళం, ఒంగోలు ఎడిషన్లు వచ్చాయి. ఇంతేకాక వందల సంఖ్యలో కంప్యూటర్ కేంద్రాలు వెలిశాయి. జిల్లా సబ్ సెంటర్లు ఏర్పడ్డాయి. 2004 నుంచి జిల్లాల టాబ్లాయిడ్స్ కూడా మొదలయ్యాయి. సిబ్బంది పెరిగారు. పెరిగిన యంత్రాంగం, విస్తరించిన పునాది, మారిన దృక్పథం ఇవన్నీ కలిసి ప్రజాశక్తిని తెలుగు పత్రికా లోకంలో ఒక విలక్షణ ప్రగతిశీల పత్రికను చేశాయి. ఫలితంగా దాని ప్రతిష్ట, ప్రజాదరణ పెరిగాయి. 1997లో విశాఖ ఎడిషన్ రాష్ట్రంలో మూడో ఎడిషన్‌గా, 2006 నవంబరు 7వ తేదీన శ్రీకాకుళం ఎడిషన్ రాష్ట్రంలో తొమ్మిదో ఎడిషన్‌గా, ఆ తర్వాత ఒంగోలు పది, అనంతపురం 11 ఎడిషన్‌గా ప్రారంభమయ్యాయి. రాష్ట్ర విభజన అనంతరం నవ్యాంధ్రప్రదేశ్‌లో ప్రజాశక్తి కొనసాగుతోంది. తెలంగాణలో 2015 మార్చి 21 నుంచి 'నవ తెలంగాణ' పత్రికగా రూపాంతరం చెందింది.

ప్రజాశక్తి రజతోత్సవ సభలో పాల్గొన్న అప్పటి ప్రధాని మన్మోహన్‌సింగ్, ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి (ఫైల్‌ఫొటో)

మరిన్ని ఎడిషన్లు

1994లో హైదరాబాదు ఎడిషన్ ప్రారంభమైంది. ఆ ప్రతిపాదనకు మొదట చాలా మంది భయపడ్డారు. కానీ అధునాతన సాంకేతిక సదుపాయాలతో సులభంగానే ఎడిషన్ ప్రారంభమైంది. జయప్రదంగా నడిచింది. ఇది తెలుగులో వామపక్ష పత్రికల చరిత్రలో కొత్త అధ్యాయం. తర్వాత కాలంలో ప్రత్యేక సంచికలు మరింత ఎక్కువగా వచ్చాయి. పత్రిక ఎనిమిది పేజీలైంది. శీర్షికలు పెరిగాయి. కంప్యూటర్ కేంద్రాలు పెరిగాయి. 1999లో పత్రిక కేంద్ర కార్యాలయం విజయవాడ నుంచి హైదరాబాద్‌కు మారింది.

అనంతలో ప్రజాశక్తి ఎడిషన్ ప్రారంభం

2017 ఆగస్టు 7వ తేదీ అనంతపురం జిల్లాలో ప్రజాశక్తి ఎడిషన్ కార్యాలయాన్ని ప్రారంభించారు. అంతకు మునుపు కర్నూలు ఎడిషన్ కేంద్రంగా అనంతపురం జిల్లా పేజీలు ముద్రణ అయ్యేవి. జిల్లా పాఠకులకు ప్రజాశక్తిని మరింత చేరువ చేయాలన్న ఉద్దేశంతో ప్రజాశక్తి ఎడిషన్ కార్యాలయాన్ని ప్రారంభించారు. కేవలం రెండు నెలల వ్యవధిలోనే ఎడిషన్ కార్యాలయాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు. అప్పటి సమాచార శాఖ మంత్రి, ఇప్పటి రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్సీ గేయానంద్, అప్పటి ప్రజాశక్తి ఎడిటర్ ఎంవిఎస్.శర్మతో పాటు పలువురు ప్రజాశక్తి అభిమానులు, పాఠకుల సమక్షంలో ఎడిషన్‌ను ప్రారంభించారు. అప్పటి నుంచి జిల్లాలోనే ప్రజాశక్తి పత్రిక ముద్రణ అవుతూ పాఠకులకు ఉదయాన్నే చేరుతోంది.

మరో మలుపు

1990 ప్రజాశక్తిలో మరో మలుపు. అందులో ఒకటి కంప్యూటర్ల ప్రవేశం. మరొకటి రంగురంగుల ప్రత్యేక సంచికల ప్రారంభం. అప్పటికే పలు దినపత్రికలు కంప్యూటర్లను ప్రవేశపెట్టాయి. కాస్త ఆలస్యమైనా సమగ్రంగా ప్రజాశక్తి కంప్యూటరీకరణను చేపట్టింది. ఉద్యమ శ్రేయోభిలాషి కొండయ్య అందుకు దోహదపడ్డారు. 1999 మే 19 నుంచి కంప్యూటర్ మీద తేవాలనుకుంది. సిబ్బంది ఉత్సాహం వల్ల మే 1 నుంచే తేగలిగారు. ఇతర పత్రికలు మ్యాటర్ వరకూ కంప్యూటర్‌పై చేసి, లే అవుట్, పేస్టింగ్ చేసేవి. కానీ ప్రజాశక్తి ఒకేసారి పేజీనేషన్ చేయడం విశేషం. కంప్యూటర్ వ్యవస్థను లోతుగా అధ్యయనం చేసిన సిబ్బంది, బాధ్యులు అనేక నూతన ప్రక్రియలను అన్వేషించారు. ఆ విధంగా పత్రిక కొత్త ఆకర్షణ సంతరించుకోవడానికి దోహదపడ్డారు. 1990లో గోదావరి గైడ్ పేరిట పుష్కరాల ప్రత్యేక సంచిక వచ్చింది. ప్రజాశక్తి ప్రత్యేక సంచికలు ప్రతిష్టాత్మకంగా రావడానికి అది నాంది పలికింది.



కదిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయం

చారిత్రాత్మకం..ఖాద్రీశుడి ఆలయం

స్వయంభుగా వెలసిన నారసింహుడు-పాలబావిలో ఇప్పటికీ తగ్గని నీరు

రథోత్సవానికి హాజరైన అశేష జనవాహిని

ప్రజాశక్తి- కదిరి అర్బన్

శ్రీసత్యసాయి జిల్లా కదిరి పట్టణంలోని శ్రీ ఖాద్రీ నరసింహస్వామి ఆలయం చారిత్రాత్మక ఆలయంగా కీర్తింపబడుతోంది. క్రీశ 1332లో ఈ ఆలయం నిర్మితమైనట్లు చరిత్ర చెబుతోంది. ఆలయానికి ఎత్తయిన 4 రాజగోపురాలు, చుట్టూ ప్రాకారం, మధ్యలో గర్భగుడి ఉంటాయి. ఇక్కడ ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి స్వయంభుగా వెలిశాడని చరిత్రకారులు చెబుతారు.ఉగ్ర నరసింహుడు హిరణ్యకశివుడిని సంహరిస్తున్న ఆకారంలో నరసింహస్వామి భక్తులకు దర్శనమిస్తుంటారు. గర్భగుడిలో భక్త ప్రహ్లాదుడి సమేతంగా స్వామి దర్శనం ఇవ్వడం ఇక్కడి ప్రత్యేకత.

శ్రీదేవి భూదేవి మూలవిరాట్ విగ్రహాలు గర్భగుడికి కుడివైపున మరో ఆలయంలో ఉన్నాయి. ఆలయంలో స్వామివారిని నిత్యం ప్రాత:కాలమే అభిషేకిస్తారు. అనంతరం స్వామివారి వక్షస్థలం నుంచి చిన్నపాటి స్వేద బిందువులు ప్రత్యక్షమై నిరంతరం వస్తూనే ఉంటాయని ఆలయ అర్చకులు చెబుతారు. చాళుక్యుల కాలంలో ఆలయ నిర్మాణం మొదలుపెట్టగా విజయనగర సామ్రాజ్య కాలంలో పూర్తయినట్లు చరిత్రకారులు చెబుతున్నారు. ఇంతటి చరిత్ర ఉన్న ఆలయాన్ని మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ, విజయనగర సామ్రాజ్య చక్రవర్తి శ్రీకృష్ణ దేవరాయలు సందర్శించినట్లు తెలుస్తోంది. స్వామివారి ప్రధాన ఆలయంతోపాటు నాలుగు ఉప ఆలయాలను ఇక్కడ చూడవచ్చు. అలాగే ప్రధాన ఆలయానికి ఈశాన్యంలో స్వామివారి పుష్కరిణి ఉంటుంది. ఈ పుష్కరిణిలో స్నానం ఆచరించి అనంతరం శ్రీవారిని దర్శించుకోవడం అనవాయితీ.

పక్షం రోజులపాటు బ్రహ్మోత్సవాలు

ఆలయ ప్రాంగణంలోనే కళ్యాణ మంటపం, పాకశాల, యాగశాల, ఆస్థాన మండపాలను నిర్మించారు. శ్రీదేవి భూదేవి సమేత స్వామివార్ల ఉత్సవమూర్తులను ఆస్థాన మండపంలో కొలువుదీర్చి భక్తుల దర్శనార్థం ఉంచడం సంప్రదాయం. ఇక్కడ పక్షం రోజులపాటు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రతిఏటా ఫాల్గుణ మాసం బహుళ పౌర్ణమి నాడు రథోత్సవం నిర్వహిస్తారు. రథోత్సవాన్ని తిలకించేందుకు రాష్ట్రంతో పాటు తెలంగాణ, కర్నాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తజనం తరలివస్తారు. సుమారు రెండు లక్షల మంది ఉత్సవాన్ని తిలకిస్తారనేది ఒక అంచనా.

కరువులోను పాలబావిలో తరగని నీరు

కోనేరు పూడికతో నిండిపోయినా ప్రజలకు సేవలు అందిస్తూనే ఉంది. ఈ పాలబావికి శతాబ్ధాల క్రితం సంబంధించిన అనేక కథనాలు ప్రాచుర్యంలో ఉన్నాయి. దర్శించుకునేందుకు భక్తులు కాలినడకన వచ్చే వాళ్ళు. దీంతో చాలా మంది భక్తులు అలసటకు గురై నీటి కోసం దిక్కులు చూసే పరిస్థితి ఉండేది. అసలే అత్యల్ప వర్షపాతం.. బావుల మీదే ఆధారపడే రోజులు కూడా కాబట్టి సాసవల చెన్నమ్మ అనే భక్తురాలు భక్తుల సౌకర్యార్థం బావిని తవ్వించింది. ఈ బావిలో ఇప్పటికీ మంచి నీరు వస్తూనే ఉంటుంది. దీంతో స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులు అందరూ బావిలోని నీటితో శుభ్రం చేసుకుని స్వామివారి దర్శనానికి వెళ్లేవారు. కరువు అంటే గుర్తుకు వచ్చేది ఉమ్మడి జిల్లాలో కదిరి నియోజకవర్గం. అలాంటి కరువుకు మారుపేరైనా ఇక్కడి బావి శతాబ్ధాలుగా నీటిని ప్రజలకు అందిస్తూనే ఉంది. ఆలయం నుంచి ఐదు కిలోమీటర్లు వెళితే హిందూపురం ప్రధాన రహదారి పక్కనే ఈ బావి ఉంటుంది. అనేక బావులు కాలగర్భంలో కలిసిపోయాయి, మరికొన్ని శిథిలావస్థకు చేరుకుని పూడికతో మునిగిపోయాయి. కానీ ఈ బావిలో ఇప్పటికీ నీరు ఉండటం భావి విశిష్టత విశేషం. ఇంత పవిత్రమైన చరిత్ర కలిగి ఉన్న కాంతిరి లక్ష్మీనరసింహ దేవస్థానానికి స్థానిక శాసనసభ్యులు ప్రసాద్ పథకంతో అభివృద్ధి చేసి ఆధ్యాత్మిక పర్యాటిక కేంద్రంగా చూపించి కదిరి ప్రాంతానికి ఆర్థిక వనరులుగా మలచడానికి ప్రయత్నాలు ముమ్మురంగా జరుగుతున్నాయి.

ప్రత్యేక సంప్రదాయం

రథోత్సవం సమయంలో మిరియాలు, దవణం, పండ్లను భక్తులు రథంపైకి చల్లడం ఆనవాయితీ. రథంపై నుంచి కింద పడిన వీటిని ప్రసాదంగా భావించి స్వీకరిస్తారు.

అందుబాటులోకి రాని భృగుతీర్థం

లక్ష్మీనరసింహస్వామి ఆలయ భృగుతీర్థం నాలుగు సంవత్సరాలుగా అందుబాటులో లేక శ్రీవారి దర్శనానికి వచ్చే యాత్రికులు స్థానమాచరించక ఇబ్బంది పడుతున్నారు. గత వైసిపి ప్రభుత్వంలో రూ.2 కోట్ల విలువజేసే భృగుతీర్థంలో పూడికతీత పనులు చేపట్టారు. ఆ పనులు పూర్తిగా కాకుండానే అప్పట్లో భారీ వర్షాలు రావడంతో కొట్టుకుపోయిన పరిస్థితి. మురుగునీరు కోనేరులోకి ప్రవేశించకుండా అడ్డుకట్ట వేసేందుకు తిరిగి మళ్లీ అదనంగా రూ.2కోట్లు వెచ్చించి పనుల చేపట్టారు. అలా చేసిన మురుగనీరుకి అడ్డుకట్ట వేయలేకపోయారు. కూటమి అధికారంలోకి వచ్చాక కోనేరు ఆధునీకరణ పనులు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ నిపుణులను పిలిపించి చూపించారు. ప్రస్తుతం అంచనాలు మారడంతో మరో రూ.2కోట్లు వెచ్చించి పనులకు సంబంధించి ప్రణాళికలు సిద్ధం చేశారు.

పంటలకు మార్కెటింగ్ సౌకర్యం

చిరుధాన్యాల నిల్వలకు ప్రత్యేక గిడ్డంగులు-వ్యవసాయ మార్కెట్ యార్డు ఆదాయానికి కృషి

ప్రజాశక్తి-కదిరి టౌన్

రైతులు పండించిన పంటలకు మార్కెటింగ్ సౌకర్యంతో పాటు సీజనల్ పంటలకు అనుగుణంగా ఆహార పంటల నిల్వలకు కదిరి మార్కెట్ యార్డులో గిడ్డంగులు సౌకర్యం కల్పిస్తామని మార్కెట్ యార్డు కార్యదర్శి జగదీష్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రజాశక్తితో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ రైతుల ఆదాయం పెరిగేలా చొరవ తీసుకుంటున్నారన్నారు. ఇందులో భాగంగా రైతులు పండించిన ఆహార ధాన్యాల నిల్వల కోసం ప్రత్యేక గిడ్డంగుల సౌకర్యం కల్పించిందన్నారు. ప్రభుత్వ సహకారంతో చిరుధాన్యాల సాగుపై రైతుసంఘాలకు అవగాహన కల్పించడంతోపాటు పండించే ఏ పంటకైనా మార్కెట్ సౌకర్యం కల్పించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. మార్కెటింగ్ సదుపాయంపై రైతులకు అవగాహన కల్పిం చేందుకు ఇప్పటికే మార్కెట్ వ్యాపారులు, ప్రయివేట్ వ్యాపారులతో పలుమార్లు చర్చలు జరిపామన్నారు. కదిరి ప్రాంతంలో ప్రధాన జీవనాధారమైన వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న రైతాంగానికి ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకారం అందించడానికి సిద్ధంగా ఉందన్నారు. ఈ ప్రాంతంలో ఎక్కువ శాతం రైతులు వేరుశెనగ పంట సాగు వైపు మొగ్గు చూపుతున్నారని, అయితే వాతావరణం అనుకూలించకపోవడం, తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా రైతులు ప్రత్యామ్నాయంగా చిరుధాన్యాల సాగుపై దృష్టి సారించాలన్నారు. ఇక కదిరి మార్కెట్ యార్డులో జరుగుతున్న గొర్రెలు, మేకలు, పశువుల సంతలకు కర్నాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి వ్యాపారులు రావడంతో ఈ ప్రాంత రైతులకు జీవనోపాధి లభిస్తుందన్నారు. మార్కెట్ యార్డులో ప్రతి మంగళవారం గొర్రెలు, మేకల సంత, బుధవారం ఆవులు, ఎద్దులు, పెద్ద పశువుల సంత నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో వారంలో రోజు చిరుధాన్యాల సంత నిర్వహించేందుకు కృషి చేస్తామన్నారు. రైతుకు అండగా నిలిచి దళారుల బెడద లేకుండా చేయడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. రైతు పండించిన పంటకు క్రయ, విక్రయాలు జరగకపోతే మార్కెట్లో నిల్వ ఉంచేందుకు గోదాములు ఉన్నాయన్నారు. మార్కెట్ యార్డు పరిధిలో రెండు చెకోపోస్టులు ఉన్నాయన్నారు. వారంలో రెండు రోజులు జరుగుతున్న పశు వుల సంతలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. పశు వులకు తాగునీటి కోసం తొట్టెలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. త్వరలో కొలువుదీరనున్న నూతన పాలకవర్గంతో కలిసి మార్కెట్ అభివృద్ధికి మరింత కృషి చేస్తామన్నారు. రైతుకు మార్కెట్ పరంగా ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా కలవవచ్చని మార్కెట్ యార్డ్ కార్యదర్శి జగదీష్ తెలిపారు.

జగదీష్ మార్కెట్ యార్డు సెక్రటరీ

కదిరి అభివృద్ధి దిశగా కందికుంట అడుగులు

కదిరి నియోజకవర్గం అభివృద్ధిపై ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ దృష్టి సారించారు. సంక్షేమం అందిస్తూనే అభివృద్ధి పనులపై దృష్టి సారిస్తున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలతో పాటు స్థానిక సమస్యలపై దృష్టి సారించి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నారంటూ ప్రజలు భావిస్తున్నారు. కదిరి రాజకీయ ముఖచిత్రంలో కందికుంట వెంకటప్రసాద్‌కు ప్రత్యేక స్థానం ఉంది. టిడిపి నాయకునిగా కదిరి రాజకీయాల్లో ఈయన చెరగని ముద్ర వేసుకున్నారు. అధికారం ఉన్నా, లేకున్నా ప్రజలతో మమేకం అవుతూ ముందుకు సాగుతున్నారు. రాజకీయంగానే కాకుండా నారాయణమ్మ ట్రస్టు పేరుతోనూ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తుంటారు. ఎన్ని ఆటంకాలు.. ఇబ్బందులు ఎదురైనా.. తట్టుకుని ప్రజల పక్షాన నిలబడుతూ వారికి ఏ సమస్య వచ్చినా ఎదురొడ్డి పోరాడుతున్నాడు. రాజకీయాలు, కుల,మతాలకు అతీతంగా సొంత నిధులు ఖర్చు చేస్తూ అండగా ఉంటారని ప్రజలు పేర్కొంటున్నారు.

ప్రజాశక్తి-కదిరి టౌన్

ఉచిత బస్సు సందర్భంగా మహిళా ప్రయాణికురాలికి టికెట్ అందిస్తున్న ఎమ్మెల్యే

సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

తలుపుల మండలానికి కృష్ణ జలాలు విడుదల చేస్తున్న ఎమ్మెల్యే కందికుంట

అసెంబ్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో ఎమ్మెల్యే కందికుంట

హంద్రీనీవా నీటికి జలహారతి ఇస్తున్న ఎమ్మెల్యే కందికుంట

సార్వత్రిక ఎన్నికల సందర్భంగా కదిరి ప్రచారంలో నందమూరి బాలకృష్ణతో కందికుంట

కొండమనాయన పాలెం వద్ద హంద్రీనీవా సుజల స్రవంతి కాలువను అప్పటి మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావుతో కలిసి పరిశీలిస్తున్న కందికుంట వెంకటప్రసాద్

బ్రాహ్మణపల్లిలో మినీ గోకులానికి భూమిపూజ చేస్తున్న కందికుంట

ప్రజాశక్తి 45 వార్షికోత్సవ శుభాకాంక్షలు
చెట్లను సంరక్షించండి..
పర్యవరణాన్ని కాపాడండి
వర్షపు నీటిని పొదుపు చేద్దాం..
భూగర్భ జలాలను పెంచుకుందాం..
ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని నిషేద్దాం..
కాలుష్యాన్ని నివారిద్దాం..
ప్రజాశక్తి దినపత్రిక 45వ వార్షికోత్సవం సందర్భంగా మండలంలోని అధికారులకు మిత్రులకు రైతులకు, శ్రేయోభిలాషులకు "హృదయపూర్వక శుభాకాంక్షలు"
ఆవుల విజయలక్ష్మి కార్యదర్శి
నంగి నారాయణరెడ్డి కోశాధికారి
ఎం.బాబాఫక్రుద్దీన్ మేనేజర్
బండ్లపల్లి మదన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షులు
RADS సంస్థ కార్యాలయము సిబ్బంది, తలుపుల

ప్రజాశక్తికి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
K.G.P పాఠశాల
విద్యార్థినీ విద్యార్థులకు తల్లిదండ్రులకు పాఠశాల ఉపాధ్యాయులకు, సిబ్బందికి
45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కె.దుర్గ, S.O.
గాండ్లపెంట మండలం

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కూలీలకు పని కల్పించడం.
ప్రతికూలికి 100 రోజులు పని కల్పించటం
చిన్న, సన్నకారు రైతులకు పండ్ల తోటల పెంపకం
మిత్రులకు, శ్రేయోభిలాషులకు ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.
పి. శ్రీధర్‌రెడ్డి, ఎ.పి.ఓ.,
ఎన్.పి.కుంట మండలం, శ్రీ సత్యసాయి జిల్లా

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
వెంకటలక్ష్మమ్మ, సి.డి.పి.ఓ కదిరి
కె.పద్మావతి, ఐ.సి.డి.యస్ సూపర్‌వైజర్
తల్లి పాలు, బిడ్డకు శ్రేష్టం
బడి ఈడు పిల్లలను అంగనవాడి కేంద్రాలో చేర్పించండి
పిల్లలకు గర్భవతులకు, బాలింతలకు పౌష్టిక ఆహారం అందజేస్తాం
అంగన్‌వాడి కమిటి సభ్యులు
ఎం.లక్ష్మీదేవి
బి.శివమ్మ
బి.భారతి
ఎం.సుజాత
అంగన్‌వాడి సిబ్బంది, గాండ్లపెంట మండలం

ప్రజాశక్తికి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కదిరి నియోజకవర్గ అభివృద్ధి అహర్నిశలు కృషి చేస్తున్న శాసన సభ్యులు శ్రీ కందికుంట వెంకటప్రసాద్ గారికి హృదయపూర్వక శుభాకాంక్షలు
ఎస్.గంగాద్రి
టీడిపి నాయకుడు, కోటూరు మల్లిమీదపల్లి పంచాయితి
గాండ్లపెంట మండలం

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
మీ ఎం.ఎల్.ఎ మీ ఇంటికి
వృద్ధులకు ప్రతినెల 1వ తేదీనా పెన్షన్
గ్రామలలో త్రాగునీటి సరవరా
మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం
మిత్రులకు, శ్రేయోభిలాషులకు ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ఆర్. పార్థసారధి, ఎం.పి.డి.ఓ,
ఎన్.పి.కుంట మండలం, శ్రీ సత్యసాయి జిల్లా

ప్రజాశక్తికి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.
మొట్టమొదటి సారిగా మన కదిరిలో..
బిందు ట్రేడ్ ఫేర్
& రోబోటిక్ అనిమల్స్ ఎక్సిబిషన్
స్థలం: కదిరి ఆర్.టి.సి బస్ స్టాండ్ దగ్గర, కదిరి
నేడే చూడండి..!
Don't Miss to take Selfie Show with Robotic Animals
అనునిత్యం ప్రజా సమస్యల పట్ల స్పందిస్తూ శ్రామిక వర్గ ప్రజల పక్షపాతిగా ముందుకు సాగుతూ 45వ వసంతంలోకి అడుగు పెడుతున్న "ప్రజాశక్తి" దిన పత్రికకు, హార్థిక శుభాకాంక్షలు.
Robotic Animals World
Biggest Shopping with Amusement Park
Over 15 Joy Rides
ఘనంగా ప్రారంభము 28-07-2025
సమయం : సా|| 5.00 గం|| నుండి 10.00 గం|| వరకు

ప్రజాశక్తికి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ఆంధ్రరాష్ట్ర అభివృద్ధి కోసం శ్రమిస్తున్న మా నేత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారికి ఎం.ఎల్.ఎ కందికుంట ప్రసాద్ మండల కూటమి నాయకులు, ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ఎన్.నరసింహులు
అలియాస్ చిన్నోడు, మండల టీడిపి నాయకుడు
గాండ్లపెంట మండలం

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
1. రైతులకు అన్నదాత సుఖీభవ.
2. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం.
3. ఏడాది పాలన, కార్యక్రమము.
4. ఈ ఏడాది పంటలు బాగా పండాలి.
5. మిత్రులకు, శ్రేయోభిలాషులకు ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ
లోకేశ్వరరెడ్డి, A.O. ఎన్.పి కుంట మండలం
సత్యనారాయణరెడ్డి, A.D. ఎన్.పి కుంట మండలం

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రతి అక్షరం ప్రజాపక్షం అనే నినాదంతో ప్రతినిత్యం వెలువడుతున్న ప్రజాశక్తి దిన పత్రిక దిన దిన అభివృద్ధి చెందాలని కోరుతూ ప్రజాశక్తికి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు....
పిడుగు రవీంద్రబాబు
కదిరి తాలూకా భవన నిర్మాణ కార్మికుల సంఘం, గౌరవ అధ్యక్షుడు, ప్రముఖ న్యాయవాది
రామకృష్ణ
బాబా ఫక్రుద్దీన్ ఉపాధ్యక్షుడు
బాబ్జాన్ కార్యదర్శి
టోపి వలి సహాయక కార్యదర్శి
బక్ష్య సాబ్ కోశాధికారి
ఆర్.ఎస్.రమణ
జె.సురేష్ బాబు
వలి
ఆర్.నారాయణ
రాజేంద్రకుమార్
అనంతకుమార్
పూల వెంకటరమణ

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
గ్రామ ప్రాంతాలలో త్రాగునీటి సమస్య తీర్చడం
గ్రామలలో సి.సి రోడ్లు ఏర్పాటు చేయడం
గ్రామ ప్రాంతాలను శుభ్రంగా ఉంచడం
మిత్రులకు, శ్రేయోభిలాషుకు ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
మాదవరెడ్డి, ఈ.ఓ.ఆర్.డి,
ఎన్.పి.కుంట మండలం, శ్రీ సత్యసాయి జిల్లా

ప్రజాశక్తికి 45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
ప్రజాసమస్యలను నిత్యం
వెలుగులోకి తెస్తూ..
ప్రజల పక్షాన నిలుస్తున్న
"ప్రజాశక్తి" దినపత్రికకు
45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు..
ప్రజాశక్తి
45వ వార్షికోత్సవం
మీ... శ్రేయోభిలాషి
కదిరి

నవోదయ, ఎ.పి.ఆర్.జె.యస్, సైనిక్...
మొదలైన పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ
అడ్మిషన్లు ప్రారంభమైనవి
బస్సు సౌకర్యం కలదు
మీ.. బిడ్డలను కలల ప్రపంచం
"శ్రీ చైతన్య" తో తరంభం
బలిమిడ్డి పవన్ కుమార్ MBA,B.ped
డైరెక్టర్
CONTACT: 9703171077 - 9550707979
చదువుల కోవెల..... శ్రీ చైతన్య!
సంస్కారం నేర్పే అమ్మఒడి.... శ్రీ చైతన్య!!
శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్
నర్సరీ నుండి 10వ తరగతి వరకు
(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే గుర్తింపు పొందిన సంస్థ)
చదువుకు... సంస్కారానికి సరైన వేదిక
అమడగూరు రోడ్డు, కొక్కంటి క్రాస్ - తనకల్లు మం॥

ప్రజాశక్తికి
45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం
అన్ని వర్గాల ప్రజల
అధిరాభిమానాలు చూరగొంటూ..
45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న
"ప్రజాశక్తి" దిన పత్రికకు,
అభిమానులు, సిబ్బందికి
శుభాకాంక్షలు.
పి.జి.నరేష్
ప్రిన్సిపల్
సనత్
కరస్పాండెంట్
ఉత్తమ విద్యాబోధనకు, క్రమశిక్షణకు మారుపేరు ఉత్తమ
ఫలితాలకు తమ విద్యాసంస్థలో చేర్పించండి..!
శ్రీ సరస్వతి విద్యామందిర్
కొక్కంటి క్రాస్, తనకల్లు మం॥, శ్రీ సత్యసాయి జిల్లా

ప్రజాశక్తికి 45వ
వార్షికోత్సవ
శుభాకాంక్షలు
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం
వాస్తవాలను
వెలుగులోకి తెస్తూ..
ప్రజల మన్ననలను పొందిన
"ప్రజాశక్తి" దిన పత్రికకు
45వ వార్షికోత్సవం
శుభాకాంక్షలు
బి.శ్రీనివాసులు
డి.ఈ.ఈ
ఆర్.డబ్ల్యూ.యస్.ఇంజనీర్లు మరియు సిబ్బంది,
కదిరి డివిజన్

ప్రజాశక్తి 45వ
వార్షికోత్సవ శుభాకాంక్షలు
SFAC
CSC
1. అతియా ఫార్మర్స్ కంపెనీతో రైతులకు లబ్ధి.
2. ఎఫ్.ఐ.జీ. సంఘాల ద్వారా రైతులకు ఉపయోగం.
3. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు.
4. రైతులకు సబ్సిడీతో దాన, ఎరువులు,
టార్పల్ పట్టాలు, వ్యవసాయ పనిముట్లు పంపిణీ.
5. రైతు సంఘాల బలోపేతంతో దళారి వ్యవస్థకు స్వస్తి.
వాస్తవాలను వెలుగులోకి తెస్తూ..
ప్రజల మన్ననలను పొందిన
"ప్రజాశక్తి" దిన పత్రికకు
45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
NEPTUNE
PREMIUM BLACK TARPAULINS - KOHINOOR BRAND | 300 GSM
AVAILABLE IN ALL SIZES
PERFECT FOR AGRI USE, TRANSPORT, STORAGE & MORE!

ప్రజాశక్తికి 45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
ఏడాది పాలన కార్యక్రమము
మీ ఎం.ఎల్.ఎ మీ ఇంటికి
రైతులకు అన్నదాన సుఖీభవ
మిమ్ములకు ఉచిత బస్సు సౌకర్యం
మండలో కుటమి నాయకులకు రైతులకు ప్రజలకు, 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
పి.కేశవరెడ్డి
గాండ్లపెంట మండల టి.డి.పి.నాయకుడు
వి.దాసిరెడ్డి
గాండ్లపెంట మండల
టి.డి.పి.ప్రధాన కార్యదర్శి

ప్రతి అక్షరం - ప్రజల పక్షం
ప్రజాశక్తి
దినపత్రిక
45 వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే
నినాదంతో పేద, బడుగు, బలహీనవర్గాల
సమస్యలపై నిరంతరం వార్తలు, కథనాలు,
నిజాలను నిర్భయంగా రాస్తూ దినదినాభివృద్ధి
చెందుతున్న ప్రజాశక్తి దినపత్రిక 45వసంవత్సరంలోకి
అడుగిడుతున్న సందర్భంగా ప్రజాశక్తి పత్రిక
యజమాన్యానికి,
విలేకర్లకు, సిబ్బందికి వార్షికోత్సవ
శుభాకాంక్షలు....
ప్రజాశక్తి అభిమాని
కదిరి

ప్రజాశక్తి
45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం
5 సం॥ల లోపు బాల, బాలికలను
బడులకు పంపండి..!
పౌష్టికాహార లోపంతో
బాధ పడకూడదన్నది ప్రభుత్వ లక్ష్యం
ప్రజాశక్తి 45 వార్షికోత్సవం
ప్రతి అక్షరం ప్రజల పక్షం అంటూ పత్రికా రంగంలో అంచెలు అంచెలుగా
ఎదుగుతూ పాఠకుల ఆకాంక్షలకు అనుగుణంగా మారుతూ
రైతులు,కార్మికులు ప్రజాసమస్యలు వెలుగు లోకి తెస్తూ ప్రజల పక్షాన నిలుస్తున్న
ప్రజాశక్తి తెలుగు దిన పత్రిక45వ వార్షికోత్సవం సందర్భంగా ప్రజాశక్తి సంస్థకు,
సిబ్బందికి శుభాకాంక్షలు తెలుపుతూ ప్రజాశక్తి మరింతగా అభివృద్ధి చెందాలని
ఆకాంక్షిస్తూ.......
మీ..శ్రేయోభిలాషి, కదిరి

కదిరిలో ట్రాఫిక్ అస్తవ్యస్తం..

◆ రోడ్లపైనే ఆటోలు, తోపుడుబండ్లు..

◆ ప్రధాన కూడళ్లలో నిత్యం ట్రాఫిక్ జామ్..

కదిరి పట్టణంలో అస్తవ్యస్తంగా రాకపోకలు సాగిస్తున్న వాహనాలు

ప్రజాశక్తి-కదిరి టౌన్

కొందరు వ్యాపారుల బాధ్యతా రాహిత్యంతో పట్టణంలోని ప్రధాన రోడ్లపై నిత్యం ట్రాఫిక్ జామ్ అవుతోంది. దీంతో పట్టణంలో రోడ్లపైకి వస్తే పద్మవ్యూహంలో ఇరుక్కున్నట్లే అని ద్విచక్ర వాహనదారులు, పాదచారులు పేర్కొంటున్నారు. ఓ వైపు రోడ్లపై ఎక్కడ పడితే అక్కడ ఆటోలు, మరోవైపు తోపుడు బండ్లు. వీరు చాలదన్నట్లు మైనర్లు సైతం బైక్‌లపై రయ్‌మంటూ దూసుకెళ్తున్నారు. తల్లిదండ్రుల బాధ్యత రాహిత్యంతో పట్టుమని పదేళ్లు కూడా నిండని పిల్లలు ఇద్దరు, ముగ్గురు ఒకే బైక్‌పై ప్రయాణిస్తూ ప్రాణాల మీదకి తెచ్చుకుంటున్నారు. దీంతో పట్టణంలోని ప్రధాన కూడళ్లలో నిత్యం ట్రాఫిక్ జామ్ అవుతోంది. ఇక పండుగలు, ప్రధాన రోజుల్లో అయితే ట్రాఫిక్ గురించి చెప్పాల్సిన పనే లేదన్న విమర్శలు ఉన్నాయి. పట్టణంలో ట్రాఫిక్ సమస్య రోజురోజుకీ పెరిగిపోతుందని చెప్పవచ్చు. ప్రధానంగా మున్సిపాలిటీ పరిధిలోని ఒలిసా బోర్డు, చౌకు మార్కెట్, ఇందిరాగాంధీ కూడలి, హిందూపురం కూడలి, ఎన్టీఆర్ కూడలి, అంబేద్కర్ కూడలి వద్ద ఆటోలను ఇష్టారాజ్యంగా నిలిపి ఉంటారు. దీనికి తోడు తోపుడుబండ్లను కూడా రోడ్డుపైన ఎక్కడ పడితే అక్కడ ఉంచి వ్యాపారాలు సాగిస్తుండడంతో ఇటు పాదచారులు, అటు వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్న సంఘటనలు లేకపోలేదు. ఇదంతా తెలిసిన సంబంధిత అధికారులు ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

కదిరి పట్టణంలో అడ్డదిడ్డంగా వెళ్తున్న వాహనదారులు, పాదచారులు

అలాగే మున్సిపాలిటీ పరిధిలో ఉన్న టీ కేఫ్‌లు, పబ్లిక్ ప్రదేశాల్లో మైనర్లు సైతం సిగరెట్లు కాలుస్తూ చిన్న వయసులోనే వారి జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారనేది నిజం. కొత్త బైపాస్ రహదారిలో బైక్‌పై అతి వేగంగా వెళ్లి ఇప్పటికే పలువురు ప్రమాదాలకు గురైన విషయాన్ని కూడా గుర్తు తెచ్చుకుంటున్నారు. ఈ మధ్యకాలంలోనే మైనర్లు ద్విచక్ర వాహనాలు అతివేగంగా నడుపుతున్నారనే విషయంపై పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నారాయణరెడ్డి పిల్లలను, వారి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చిన విషయం తెలిసిందే. అయినా మున్సిపాలిటీ పరిధిలోనే కాకుండా కదిరి ప్రాంతంలో బైక్ రైడింగ్ జరగక మానలేదు. వారు యథేచ్ఛగా వాహనాలు నడుపుతూ ప్రమాదాలు సృష్టించడమే కాకుండా అమాయకుల ప్రాణాలు తీస్తున్నారు. ఒకవేళ అలాంటి వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నా రాజకీయ నాయకులతో ఒత్తిళ్లు తెచ్చి బయటికి తీసుకెళుతుండడంతో పిల్లల్లో భయం లేదనే విమర్శలు ఉన్నాయి. కదిరి పట్టణంలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని, ద్విచక్ర వాహనాలు, ఇతర వాహనాలను వేగంగా నడిపితే అలాంటి వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఏదో ఒక సమయంలో సంబంధిత అధికారులు హడావిడి చేస్తూ వెళ్లిపోవడమే గాని ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు చేపట్టకపోవడంతోనే ఇలాంటి సమస్యలు రోజురోజుకీ పెరిగిపోతున్నాయనే వాదనలు ఉన్నాయి. చిన్న చిన్న రహదారులపై ఏసమయంలోనైనా లోడింగ్, అన్ లోడింగ్ చేయడంతో కూడా కొంతవరకు సమస్య తలెత్తుతుంది. వీటన్నిటిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని పట్టణ ప్రజలకు ప్రశాంత వాతావరణాన్ని కల్పించాల్సిన అవసరం అధికారులపై ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఉదయం పాఠశాలలకు వెళ్లే సమయంలో ట్రాఫిక్ మరింత దారుణంగా ఉంటుంది. పట్టణంలోని ప్రధాన కూడలిలో సిగ్నల్స్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉన్నా అధికారులు, ప్రజాప్రతినిధులు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పాదచారుల కోసం ప్రత్యేకంగా సిగ్నళ్లు లేవు. దీని వల్ల వీరు ప్రమాదకర పరిస్థితుల్లో రోడ్డు దాటుతున్నారు. పాదచారులే కాకుండా వాహనదారులు ఇష్టానుసారం అడ్డదిడ్డంగా దాటుతున్నారు. చాలా రద్దీగా ఉండే కూడళ్లలో వాహనం నడుపుతున్నా కనీస స్పృహ లేకుండా తాపీగా మొబైల్ చూస్తున్నారు. పక్క నుంచి ద్విచక్ర వాహనాలు, కార్లు, ఆటోలు, బస్సులు వెళ్తున్నా మాకే సంబంధం లేదు అనే విధంగా సెల్‌ఫోన్‌లో నిమగ్నమై వారి పనులు వారు సెల్‌ఫోన్ చూసుకుంటూ ప్రమాదాలకు గురవుతున్నారు. కొందరు నిండు నూరేళ్ల జీవితాన్ని మొబైల్ కారణంగా అర్ధాంతరంగా ముగించుకుం టున్నారు. మరి కొందరు వైకల్యాన్ని కొని తెచ్చుకుంటున్నారు. పరిస్థితులు ఇలాగే కొనసాగితే పిల్లల భవిష్యతు ఏమవుతుందోనని పెద్దలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కావున తల్లిదండ్రులు కూడా పిల్లల పట్ల శ్రద్ధ వహించి వారి వ్యవహార శైలిపై నిఘా ఉంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఏదేమైనా కదిరి ప్రాంతంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారం కావాలంటే ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

కదిరి అభివృద్ధికి కట్టుబడి ఉంటా..

కదిరి పట్టణంతో పాటు నియోజకవర్గ అభివృద్ధి, నిరుద్యోగులు, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, పరిశ్రమల ఏర్పాటు, రోడ్లు, డ్రెయినేజీ, తాగునీరు, తదితర సమస్యల పరిష్కారం, అసాంఘిక కార్యకలాపాల కట్టడికి తీసుకుంటున్న చర్యలపై ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ప్రజాశక్తికి వెల్లడించిన విశేషాలు..

◆ నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకోలేనిది..

◆ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం.

◆ ప్రజాశక్తితో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

ప్రజాశక్తి : గ్రామాలకు సరైన రహదారులు లేవు.. ఈ సమస్యను ఎలా పరిష్కరిస్తారు.?

ఎమ్మెల్యే : 2014-19లో అప్పటి టిడిపి ప్రభుత్వ హయాంలో పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగా నారా లోకేష్ ఉన్నప్పుడు రహదారుల అభివృద్ధికి నిధులు కేటాయించి పనులు ప్రారంభించే సమయానికి ఎన్నికలు వచ్చాయి. ఆ నిధులతోనే గత ప్రభుత్వం అరకొరగా పనులు చేసింది. కూటమి ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ప్రతి మండలంలో రూ. 3 కోట్ల నిధులతో రహదారుల అభివృద్ధికి చర్యలు తీసుకుంది. ప్రతి గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం.

ప్రజాశక్తి : మున్సిపాల్టీలో అస్తవ్యస్తంగా ఉన్న డ్రెయినేజీపై.?

ఎమ్మెల్యే : గత టిడిపి పాలనలో డ్రెయినేజీ కాలువలు నిర్మించాం. వైసిపి అధికారం చేపట్టాక డ్రెయినేజీ వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తంగా మారింది. కూటమి అధికారంలోకి వచ్చాక డ్రెయినేజీల అభివృద్ధిపై దృష్టి సారించాం. ఇప్పటికే పుడికతీత పనులు ప్రారంభించాం. మిగిలిన సమస్యలను పరిష్కరిస్తాం.

ప్రజాశక్తి : వలసలను ఎలా నివారిస్తారు..?

ఎమ్మెల్యే : నిరుద్యోగులు, యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించేందుకు అవసరమైన పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నాం. సొంత ప్రాంతాల్లో జీవనోపాధి కల్పించడానికి, ఆర్గానిక్ కేంద్రాలు ఏర్పాటు చేయడానికి ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేశాం. దీనిపై కొన్ని సంస్థలతోనూ మాట్లాడాం.

ప్రజాశక్తి : గంజాయి, మట్కా, లాటరీ నివారణచర్యలేంటి..?

ఎమ్మెల్యే : వైసిపి ప్రభుత్వ పాలనలో గంజాయి మొక్కలు వనాలుగా మారాయి. వీటికి అలవాటు పడిన యువత జీవితాలు నాశనం అవుతున్నాయి. గత ప్రభుత్వం గంజాయి సంస్కృతిని ప్రోత్సహించింది. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక గంజాయి, లాటరీ, కల్తీ మద్యం, తదితర అసాంఘిక కార్యక్రమాలపై ఉక్కుపాదం మోపింది.

ప్రజాశక్తి : టెక్నికల్ కళాశాలల ఏర్పాటుకై చర్యలేమైనా..?

ఎమ్మెల్యే : నియోజకవర్గంలో ఇంజినీరింగ్ కళాశాల ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకున్నాం. గతంలో మైనార్టీలకు కళాశాల మంజూరు చేశాం. కొంత మేర పెండింగ్ ఉన్న పనులను వైసిపి ప్రభుత్వం పూర్తి చేయలేక పోయింది. త్వరలోనే మైనార్టీ కళాశాలను పూర్తి చేసి అందుబాటులో తెస్తాం.

ప్రజాశక్తి : పర్యాటక కేంద్రాల అభివృద్ధి ఎలా .?

ఎమ్మెల్యే : కదిరిని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్ది తద్వారా ఈ ప్రాంత ప్రజలకు జీవనోపాధి కల్పించాలన్న లక్ష్యంతో చర్యలు చేపడుతున్నాం. అందులో భాగంగా కదిరి, బత్రేపల్లి, తిమ్మమ్మ మర్రిమాను, హార్స్ లీ హిల్స్‌ను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం.

ప్రజాశక్తి : పట్టణ ప్రజలకు తాగునీరు ఎలా అందిస్తారు..?

ఎమ్మెల్యే : పార్నపల్లి నుంచి పట్టణ ప్రజలకు తాగునీరు సరఫరా అవుతోంది. కొన్ని సాంకేతిక సమస్యల వల్ల నీటి సరఫరాకు ఖర్చు ఎక్కువ అవుతోంది. ఈ ఖర్చులను తగ్గించేందుకు చెర్లోపల్లి డ్యాం నుంచి పట్టణ ప్రజలకు తాగునీరందిస్తాం.

ప్రజాశక్తి : కదిరి పట్టణ అభివృద్ధిలో ఏవిధంగా ముందుకెళ్తారు.?

ఎమ్మెల్యే : చిన్నచిన్న వ్యాపారులకు ఇబ్బందులు లేకుండా అనుకూలంగా ఉండేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నాం. ఆ మేరకు పనులు కూడా ప్రారంభించాం. వ్యాపారులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తూనే పట్టణాన్ని అభివృద్ధి చేస్తాం.

ప్రజాశక్తి : మండలాల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలేంటి..?

ఎమ్మెల్యే : నిరుద్యోగ, రైతుల సమస్యలను తీర్చేందుకు చర్యలు చేపడతాం. ఆర్థిక వనరులు కల్పించడానికి సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిపేందుకు మేధావుల సలహాలు, సూచనల మేరకు ముందుకెళ్తున్నాం.

ఖనిజ సంపదల నిలయం 'అనంత'..!

అనంతపురం జిల్లా అంటే కరువుకు నిలయంగా పిలుచుకుంటున్నప్పటికీ భూగర్భంలో మాత్రం అనంతమైన సంపదలను కలిగుంది. బంగారం, వజ్రాలు, ఇనుప ఖనిజం లైమ్ స్టోన్, క్వార్జు ఇలా రకరకాలైన విలువైన ఖనిజ సంపద అనంతపురం జిల్లా భూగర్భంలో దాగుంది. ఈ ఖనిజ సంపద ఆధారంగా పరిశ్రమలు నెలకొల్పేందుకు వీలున్నా పాలకుల దృష్టి లేక ఇప్పటికీ పేద జిల్లాగానే ఉండిపోయిందన్న విమర్శ ఉంది.

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

బంగారం

ఉమ్మడి అనంతపురం జిల్లా పరిధిలోని రామగిరి మండలంలో బంగారు నిక్షేపాలున్నాయి. ఈ విషయం స్వాతంత్ర్యానికి పూర్వమే గుర్తించి వెలికితీసే పనులు సాగాయి. మధ్యలో అవి ఆగిపోయాయి. తిరిగి ప్రారంభిస్తామన్న ప్రకటనలు వెలువడుతున్నప్పటికీ పాలకుల శ్రద్ధ లేక పనులు మూతపడి ఉన్నాయి. ఇవి కాకుండా జిల్లాలోని ఇతర ప్రాంతాల్లోనూ కొత్తగా గుర్తించినట్టు ప్రచారం నడుస్తోంది.

వజ్రాల గని

జిల్లాలో అనేక ప్రాంతాల్లో కింబర్‌లైట్ పైప్స్ ఉన్నట్టుగా పరిశోధనాల్లో తేల్చారు. అనేక సంస్థలు ఇప్పటికే అధ్యయనం చేసి తవ్వకాలకై దరఖాస్తులు చేసుకున్నాయి. ప్రధానంగా ఉరవకొండ ప్రాంతంలో ఈ ఖనిజాలు అధికంగా ఉన్నట్టు గుర్తించారు. వజ్రకరూరు, కనగానపల్లి, కళ్యాణదుర్గంలోని తిమ్మసముద్రం ప్రాంతాల్లో ఈ ఖనిజ నిపేక్షాల ఆనవాళ్లు ఉన్నాయి

విలువైన ఇనుప ఖనజం

రాయదుర్గం ప్రాంతంలో విలువైన ఇనుప ఖనిజం ఉంది. డీ.హీరేహాళ్ మండ లంలోని ఓబుళాపురం, మలప నగుడి, హెచ్.సిద్దాపురం గ్రామాల పరిధిలో విలువైన ఇనుప ఖనిజముంది. ఇది వరకే ఈ ఖనిజాన్ని పెద్దఎత్తున తవ్వి విదేశాలను తరలించి వేలాది కోట్లు ఒకరే వెనకేసుకన్న ఘటనలు చోటు చేసుకున్నాయి. ఇప్పటికీ ఈ ఖనిజం నిలువలు ఇక్కడున్నాయి. దీన్ని వైజాగ్ స్టీల్ పరిశ్రమకు కేటాయించాలన్న డిమాండ్ ఉంది. కాని పాలకులు ప్రభుత్వ రంగం సంస్థలకు కాకుండా ప్రయివేటు వ్యక్తులకు కేటాయించడానికి మొగ్గుచూపుతుండటం గమనార్హం.

ఇతర ఖనిజ సంపద

లైమ్‌స్టోన్, డొలమైట్, అస్‌బెస్టాస్ వంటి ఖనిజాలు తాడిపత్రి ప్రాంతంలో విరివిగా ఉన్నాయి. వీటి ఆధారంగా ఇప్పటికే కొన్ని సిమెంటు పరిశ్రమలు ఇక్కడ ఏర్పాటై ఉన్నాయి. ఇవి కాకుండా డీ.హీరేహాళ్, గుత్తి, గుంతకల్లు, చెన్నే కొత్తపల్లి ప్రాంతాల్లో క్వార్జు ఉంది. యాడికి, పెద్దవడుగూరు సీటైట్ ఉండగా, అనేక ప్రాంతాల్లో గ్రానైట్ ఉంది. ఇలా విలువైన ఖనిజ సంపద ఉన్నా ప్రయివేటు వ్యక్తులకు లాభాలు చేకూరుతున్నాయి. తప్ప సామాన్యులకు చేకూరుతున్న ప్రయోజనం లేదు.

C M Y K

పరిశ్రమల ఏర్పాటు హుళక్కేనా..!

- దశాబ్దం క్రితమే భూ సేకరణ చేపట్టిన ఎపిఐఐసి
- అందులో షెడ్లు మాత్రమే వేసిన యాజమాన్యాలు
- చిత్తశుద్ధి లోపించిన పాలకులు, ప్రభుత్వాలు
- 'ఉపాధి' కోసం నగరాలు, గల్ఫ్ దేశాల బాటలో యువత

ప్రజాశక్తి-కదిరి టౌన్

కదిరి నియోజకవర్గం పూర్తిగా వ్యవసాయ ఆధారిత ప్రాంతం. ఈ ప్రాంతంలో ఎక్కువగా రైతులు, రైతు, వ్యవసాయ కూలీలు, చిరు వ్యాపారులు, దినసరి కూలీలు, భవన నిర్మాణ కార్మికులు, జీవనం సాగిస్తున్నారు. ఈ నియోజకవర్గం ఏర్పడినప్పటి నుంచి నేటి వరకూ పాలకులు, ప్రభుత్వాలు మారుతున్నా ప్రజల జీవన ప్రమాణాలు మాత్రం మెరుగుపడడం లేదు. ఈ ప్రాంతంలో ఓకేచోట కనీసం వంద మందికి ఉపాధి అవకాశాలు కల్పించే ఒక్క కంపెనీ కూడా నెలకొల్పిన దాఖలాలు లేవు. రెండు దశాబ్దాల క్రితం నుంచే ఎందరో ఆణిముత్యాలు చదువుల్లో రాణించి పట్టాలు పొందినప్పటికీ వారికి స్థానికంగా ఉపాధి అవకాశాలు లేవనే చెప్పాలి. దీంతో నిరుద్యోగ యువత ఉద్యోగాల వేటలో పడి పొట్ట చేతపట్టుకుని తల్లిదండ్రులు, పుట్టి పెరిగిన ప్రాంతాన్ని వదిలేసి బెంగళూరు, హైదరాబాద్, చెన్నై, ముంబై, తదితర నగరాలతో పాటు గల్ఫ్ దేశాలకు వెళ్తున్న పరిస్థితులు నెలకొన్నాయి. కదిరి చుట్టుపక్కల ప్రాంతాలైన పాలసముద్రం, కొడికొండ చెక్‌పోస్ట్, పులివెందుల, వంటి ప్రాంతాల్లో గార్మెంట్స్ పరిశ్రమలు ఉన్నాయి. దీంతో ఇక్కడి నుంచి వందలాది మంది మహిళలు ఆయా గార్మెంట్స్ పరిశ్రమల్లో పనికి వెళ్తున్నారు. పాలకులు, అధికారుల నిర్లక్ష్యం కారణంగా కదిరి నియోజకవర్గం పారిశ్రామికీకరణ పరంగా వెనుకబాటుకు గురైనట్లు నిరుద్యోగులు, ప్రజల నుంచి విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

వాస్తవానికి కదిరి నియోజకవర్గంలో పరిశ్రమల ఏర్పాటు చేసే కోసం ఎపిఐఐసి(ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్) 2015లో కదిరి రూరల్ మండలంలోని ముత్యాల చెరువు గ్రామ సమీపంలో పచ్చని పంట పొలాలు పండే వంద ఎకరాల వ్యవసాయ భూములను రైతుల నుంచి అతి తక్కువ ధరకు సేకరించారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో కదిరి, మడకశిర, హిందూపురం సమీపంలోని కొటిపి, రాప్తాడులో ఎంఎస్ఎంఈ పార్కుల కోసం భూమి సేకరించారు. అయితే దాదాపు పదేళ్ల క్రితం నుంచి యాక్షన్ ప్లాన్ వేసి ఇండస్ట్రీ పనులు ప్రారంభించిన పరిస్థితులు ఎక్కడా కనబడలేదు. మడకశిర, హిందూపురం ప్రాంతంలో కొంతమేర ఇండస్ట్రీస్ పనులు ప్రారంభమై అక్కడ కొద్దిమందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారు. అయితే కదిరిలో నేటికీ కార్యరూపం దాల్చలేదు. కదిరి ప్రాంతంలో ఉపాధి అవకాశాలు లేక బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, ముంబై, వంటి నగరాలతో గల్ఫ్ దేశాలకు నిరుద్యోగులు, కార్మికులు వలస వెళ్తున్నారు. ఈ ప్రాంతాల్లోని నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు ఎవరూ ఇక్కడి యువత, కార్మికులకు స్థానికంగా ఉపాధి కల్పించే దిశగా చొరవ చూపడం లేదన్న విమర్శలు ఉన్నాయి. దీంతో నైపుణ్యం కలిగిన ఎందరో యువతీ, యువకులు బయటి ప్రాంతాలకు వలస వెళ్తున్నా చోద్యం చూస్తున్నారు తప్ప పరిశ్రమల స్థాపనకు ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదు. ముత్యాల చెరువు సమీపంలో అప్పట్లో రైతుల నుంచి ఎకరా రూ. 5 లక్షల చొప్పున అతితక్కువ ధరకు భూమిని సేకరించారు. అయితే ఆ భూమిలో

పరిశ్రమలు ఏర్పాటు చేయకపోవడంతో దశాబ్ద కాలంగా చెట్లు పెరిగిపోయాయి. అటు పరిశ్రమలు ఏర్పాటు చేయక ఇటు వ్యవసాయం చేయక వందల ఎకరాలు భూములు నిరుపయోగంగా మారాయి. దీంతో ఎపిఐఐసి సేకరించింది పరిశ్రమలు నెలకొల్పేందుకా లేక బీడు భూములుగా మార్చడానికా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

అన్ని సదుపాయాలు ఉన్నా పరిశ్రమలు సున్నా..!

ఎపిఐఐసి ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యంగా కారణంగా కదిరి ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందలేదు. ప్రధానంగా ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేస్తే ఇక్కడి నుంచి సరుకు రవాణాకు మెరుగైన రహదారులు అందుబాటులోకి వచ్చాయి. కదిరి నుంచి బెంగళూరు అంతర్జాతీయ విమానాశ్రయం కేవలం 160 కిలోమీటర్ల దూరంలో ఉంది. అలాగే చెన్నై, ముంబై జాతీయ రహదారి కదిరి మీద వెళ్తోంది. రైలు సౌకర్యం, నీటి సదుపాయం పుష్కలంగా ఉన్నాయి. ఇన్ని అవకాశాలు ఉన్నప్పటికీ ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వాలు చొరవ చూపడంలేదు. స్థానిక ప్రజాప్రతినిధులు కూడా ఆ దిశగా అడుగులు వేయడంలేదు. ఇక్కడి నాయకులు, ప్రజాప్రతినిధులకు ఎన్నికల సమయంలో ఓట్ల కోసం ప్రజలు గుర్తొస్తారు తప్ప వారికి ఏదైనా మంచిచేద్దామనే ఆలోచన చేయడం

గతంలో కదిరి మండలం ముత్యాల చెరువు గ్రామంలో ఏపిఐఐసి రైతుల నుంచి సేకరించిన భూములు

లేదు. దీంతో బతుకుతెరువు, ఉపాధి, ఉద్యోగాలకు సమీప నగరమైన బెంగళూరు ఇక్కడి నిరుద్యోగులు, కార్మికులు, దినసరి కూలీలకు వరప్రదాయినిగా మారింది.

ఎపిఐఐసి భూములు సేకరించింది షెడ్లు వేయడానికా..

ఎపిఐఐసి గతంలో పరిశ్రమల కోసమని కుమ్మరవాండ్లపల్లిలో కొందరు పారిశ్రామికవేత్తలకు భూములు కేటాయించింది. అయితే అందులో 100 మందికి ఉపాధి అవకాశం కల్పించే ఏ ఒక్క పరిశ్రమ నెలకొల్పకపోగా షెడ్లు వేసి నెల నెలా అద్దెలు తీసుకుంటున్న పరిస్థితి కళ్ల ముందే కనపడుతోంది. ఇప్పుడు మళ్లీ పరిశ్రమల కోసమని ఎపిఐఐసి కదిరి రూరల్ మండలంలోని ముత్యాలచెరువు వద్ద రైతుల నుంచి భూమి సేకరించింది. అయితే అక్కడ పరిశ్రమలు నెలకొల్పడానికా లేక షెడ్లు వేయడానికా అనే ప్రశ్నలు ఇక్కడి మేధావులు, ప్రజల నుంచి వినిపిస్తున్నాయి.

పారిశ్రామికంగా అత్యంత వెనుకబడిన ప్రాంతం

కదిరి నియోజకవర్గంలో పారిశ్రామికంగా కనీసం ఓ వంద మందికి ఉపాధి అవకాశాలు కల్పించే ఒక్క పరిశ్రమ కూడా లేకపోవడం దౌర్భాగ్యం. ఈ ప్రాంతంలోని నిరుద్యోగులు, మహిళలు, రైతు కూలీలు ఉపాధి అవకాశాలు వెతుక్కొంటూ బెంగళూరు, హైదరాబాద్, చెన్నై, లాంటి మహా నగరాలకు వలస వెళ్తున్నారు. ఈ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేయాలన్న చిత్తశుద్ధి స్థానిక ప్రజా ప్రతినిధు లకు లేకపోవడం విచారకరం. ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేసి స్థానికంగా ఉపాధి అవకాశాలు కల్పించాలని గతంలో పలుమార్లు ప్రజాసంఘాలు, వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఉద్యమాలు చేసిన సందర్భాలు ఉన్నాయి. కదిరి రూరల్ మండలంలోని ముత్యాలచెరువు సమీపంలో ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటుకు సుమారు పదేళ్ల క్రితం భూములు సేకరించారు. అక్కడ సరైన మౌలిక సదుపాయాలు కల్పించి పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని పలుమార్లు జిల్లా స్థాయి అధికారులకు సూచించాం. జిల్లా స్థాయి పరిశ్రమల ప్రోత్సాహక మండలి సమావేశంలో కూడా గతంలో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లా..

- కోలా రమణ, డిక్కీ రాయలసీమ జోన్ ప్రెసిడెంట్

సమాజ హితం.. వేమన సాహిత్యం..!

అంటరానితనంపై ఆనాడే వెలిగెత్తి చాటిన కవి
తెలుగుకు కవిత్వానికి విశ్వవ్యాప్త గుర్తింపు తెచ్చిన మహోన్నతుడు



ప్రజాశక్తి-కదిరి అర్బన్

'సమాజంలోని రుగ్మతలు అంటరానితనాన్ని, మూఢ విశ్వాసాలను నాలుగు శతాబ్దాల క్రితమే ఎలుగెత్తిచాటిన ప్రజాకవి వేమన. ఆయన రచనలు ఏ ఒక్క ప్రాంతానికి పరిమితమైనవి కాదు. ప్రపంచ వ్యాపితం. అందుకే వేమన మన వేమన, ఘన వేమనగా అందరి చేత కీర్తింపబడ్డాడు. వేమన పద్యంలోని ప్రతి అక్షరం జీవిత సారాంశం, పరమార్థాన్ని అందరికీ అందిస్తుంది. విశ్వవ్యాప్తంగా తెలుగు సాహిత్యానికి పునాదులు పటిష్ఠ పడడానికి వేమన లాంటి మహోన్నత వ్యక్తుల సాహిత్యమే కీలకం. అంత గొప్ప చరిత్ర కలిగిన వేమన రాయలసీమ ప్రాంతంలో తిరగటం, జిల్లాలోనే ఆయన సమాధి ఉండటం ఓ చారిత్రాత్మకం. శ్రీసత్యసాయి జిల్లా కదిరి నియోజకవర్గం గాండ్లపెంట మండల పరిధిలోని కటారుపల్లిలో ఆయన సమాధి ఉంది. ప్రస్తుతం ఈ ప్రాంతం పర్యాటక కేంద్రంగా ఉంది. చాలా మంది ఇక్కడికి పర్యాటకులు వస్తుంటారు.

పునరుజ్జీవ కాలంలో పుట్టాల్సిన వేమన మధ్యయుగంలోనే జన్మించటంతో సిపి బ్రౌన్ ప్రత్యేకంగా దృష్టి సారించి వేమన సాహిత్యాన్ని వెలుగులోకి తెచ్చారు. రాయలసీమ ప్రాంతానికి చెందిన ప్రజాకవి అని బ్రౌన్ అభివర్ణించారు. గురజాడ, జాషువా, వేమన ముగ్గురు సాహిత్య రంగంలో ఆణిముత్యాలుగా నిలిచారు. వేమన సమాధిపై అనేక సందేహాలున్నప్పటికీ ప్రజల మనస్సుల్లో మాత్రం ఆయన సజీవంగా ఉన్నారు. వేమన సమాధి గాండ్లపెంట మండలం కటారుపల్లి గ్రామంలో ఉంది. ఈ ప్రాంతాన్ని పర్యాటక రంగంగా మార్చేందుకు ప్రభుత్వాలు చర్యలు చేపట్టాయి. అందులో భాగంగా ప్రభుత్వం పర్యాటక శాఖ ఆధ్వర్యంలో వేమన జయంతి ఉత్సవాలు నిర్వహిస్తోంది.



2017 ఆగస్టు 7వ తేదీ ప్రజాశక్తి ఎడిషన్ తొలి సంచికను విడుదల చేస్తున్న అప్పటి ప్రజాప్రతినిధులు, అధికారులు, కవులు, ప్రజాశక్తి సిబ్బంది(ఫైల్‌ఫొటో)

అనంతలో ప్రజాశక్తి ఎడిషన్

ప్రజాశక్తి దినపత్రిక అభివృద్ధి క్రమంలో భాగంగా 2017 ఆగస్టు 7వ తేదీ అనంతపురం జిల్లాలో ఎడిషన్ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. అంతకు మునుపు కర్నూలు ఎడిషన్ కేంద్రంగా అనంతపురం జిల్లా పేజీలు ముద్రణ అయ్యేవి. జిల్లా పాఠకులకు ప్రజాశక్తిని మరింత చేరువ చేయాలన్న ఉద్దేశంతో ప్రజాశక్తి ఎడిషన్ కార్యాలయాన్ని ప్రారంభించారు. కేవలం రెండు నెలల వ్యవధిలోనే ఎడిషన్ కార్యాలయాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు. అప్పటి సమాచార శాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు, ఎమ్మెల్సీ గేయానంద్, కలెక్టర్ వీరపాండియన్, ఎస్పీ అశోక్‌కుమార్‌తో పాటు పలువురు ప్రజాశక్తి అభిమానులు, పాఠకుల సమక్షంలో ఎడిషన్‌ను ప్రారంభించారు. అప్పటి నుంచి జిల్లాలోనే ప్రజాశక్తి పత్రిక ముద్రణ అవుతూ పాఠకులకు ఉదయాన్నే చేరుతోంది. కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో సైతం ఒక్క రోజు కూడా పత్రిక ముద్రణను ఆపకుండా పాఠకులకు చేరవేసింది.

అనంతపురంలో ప్రజాశక్తి ప్రింటింగ్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న అప్పటి మంత్రి, ఇప్పటి రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు (ఫైల్‌ఫొటో)

నూతన రైళ్లు పరుగు పెట్టేనా..?

కదిరి రైల్వే స్టేషన్

- ◆ దశాబ్దకాలంగా రాని వెంకటాద్రి ఎక్స్ ప్రెస్,బళ్ళారి తిరుపతి రైలు
- ◆ సర్వేలకే పరిమితమైన కదిరి పుట్టపర్తి,కదిరి చిక్కబల్లాపూర్,కదిరి కోలార్, కదిరి రాయచోటి మార్గాలు
- ◆ ఆ మార్గాల పై ఊసెత్తని ఎంపీ, ఉన్నతాధికారులు
- ◆ అమృత్ పథకం కింద కదిరి రైల్వే స్టేషన్ ఆధునీకరణ

ప్రజాశక్తి - కదిరి టౌన్

శ్రీ సత్యసాయి జిల్లా కదిరి నియోజకవర్గ మీదుగా మరిన్ని రైలు పరుగులు పెట్టేనా అని ఈ ప్రాంత ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నారు. నియోజకవర్గంలో ప్రధాన పుణ్యక్షేత్రాలతోపాటు పర్యాటక కేంద్రాలు కూడా ప్రాంతం కదిరి ప్రాంతంలో ఉన్నాయి. ప్రధానంగా పేరు ప్రఖ్యాతలు కలిగిన ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఉంది. ఈ దేవస్థానానికి కర్నాటక, తమిళనాడు, కేరళ, ఆంధ్ర రాష్ట్రాల నుంచి భక్తులు భారీ ఎత్తున తరలివస్తుంటారు. వీటితోపాటు నియోజకవర్గంలో యోగవేమన సమాధి, తిమ్మమ్మ మర్రిమాను, ఎర్రదొడ్డి గంగమ్మ దేవస్థానాలు ఉన్నాయి. వీటిని సందర్శించడానికి సుదూర ప్రాంతాల నుంచి భక్తులు వస్తూఉంటారు. అదేవిధంగా ఈ ప్రాంతం పూర్తిగా వ్యవసాయ ఆధారిత ప్రాంతం. ప్రధానంగా రైతులు రైతు కూలీలు, వ్యవసాయ కూలీలు , ఇక్కడనుండి ఉన్నత చదువులు కోసం విద్యార్థులు తిరుపతి, నెల్లూరు, విజయవాడ, గుంటూరు, చెన్నై, మదురై, వేలూరుకు వెళుతుంటారు. వివిధ వ్యాధుల బారిన పడి వైద్య సేవల నిమిత్తం బెంగళూర్, తిరుపతి, చెన్నై, మధురై, ప్రాంతాలకు వెళ్తుంటారు. అలాగే వాణిజ్య వ్యాపారులు బెంగళూరు, తిరుపతి, చెన్నై, ఈరోడ్ , కోయంబత్తూర్‌కు వెళుతుంటారు. అంతేకాకుండా తమిళనాడులోని ప్రధాన ఆలయాలకు ఇక్కడ ప్రజలు వెళ్తుంటారు. వీరిలో ఎక్కువగా రైల్వే ప్రయాణానికి ఇష్టపడుతుంటారు. దీంతో కదిరి రైల్వే స్టేషన్ ప్రయాణికులతో ఎప్పుడూ రద్దీగా కిటకిటలాడుతూ ఉంటుంది. అయితే ఈ మార్గం గుండా తిరుపతి గుంతకల్ మధ్య కేవలం రోజుకు నాలుగు రైళ్లు మాత్రమే రాకపోకలు సాగిస్తున్నాయి. మిగతావి వారాంతపు ఎక్స్‌ప్రెస్‌లు వారంలో ఒకరోజు రాకపోకలు సాగిస్తున్నాయి. గతంలో 15 సంవత్సరాల క్రితం మీటర్ గేజ్ రైల్వే లైను ఉండేది. ఆ మార్గాన్ని తీసేసి బ్రాడ్ గేజ్ గా మార్చారు. మీటర్ గేజ్ ఉన్నప్పుడు ప్రతిరోజు హైదరాబాద్ తిరుపతి మధ్య వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ రాకపోకలు సాగించేది. అలాగే కర్నాటక ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల మధ్య బళ్లారి తిరుపతి రైలు రాకపోకలు సాగించేది. బ్రాడ్ గేజ్ పనులు జరుగుతుండడంతో ఈ రెండు రైళ్లను వేరే మార్గాల గుండా దారి మళ్ళించారు. అయితే బ్రాడ్ గేజ్ పనులు పూర్తయి దశాబ్ద కాలం గడిచినా బెళ్లారి తిరుపతి మధ్య తిరిగే రైలు, హైదరాబాద్ తిరుపతి మధ్య తిరిగే వెంకటాద్రి రైలును ఉన్నతాధికారులు ఇప్పటికీ పునరుద్ధరించలేదు. ఆ రైలును తిరిగి ఈ మార్గం గుండా పునరుద్ధరించాలని స్థానికులు కోరుతున్నారు. అలాగే సర్వేలకే పరిమితమైన ప్రయాణికులకు అనుగుణంగా కదిరి నుండి కర్నాటక రాష్ట్రం చిక్ బల్లాపూర్, కోలార్,పుట్టపర్తి ,రాయచోటి మీదుగా కడప మార్గాలకు మోక్షం లభించేలా పార్లమెంట్లో గలవెత్తాలని ఎంపీలను ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. ఈ మార్గం మీదుగా మరిన్ని రైలు రాకపోకలు సాగించేలా హిందూపూర్ పార్లమెంటు సభ్యుడు పార్థసారథి ప్రజల పక్షాన లోక్‌సభలో గళం విప్పాలని కోరుతున్నారు. అదేవిధంగా రైల్వే ఉన్నతాధికారులతో మాట్లాడి ఆ రైళ్లను తిరిగి కదిరి మీదుగా పునరుద్ధరించాలని ఈ మార్గం గుండా మరిన్ని రైళ్లు పరుగులు పెట్టేలా చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత ప్రజలు నుండి డిమాండ్లు వినిపిస్తున్నాయి.

అమృత్ పథకం కింద కదిరి రైల్వే స్టేషన్ ఆధునీకరణ

అమృత్ పథకం కింద కదిరి రైల్వేస్టేషన్ ఆధునీకరణ పనులు ప్రారంభమయ్యాయి. ఈ పథకం కింద కేంద్ర ప్రభుత్వం కదిరి, పుట్టపర్తి, హిందూపురం, ధర్మవరం రైల్వేస్టేషన్లకు నూతన హంగులను అద్దుతోంది. ఈ పథకం కింద ప్రస్తుతం ఉన్న రైల్వే స్టేషన్ రూపురేఖలు మారబోతున్నాయి. కదిరి రైల్వేస్టేషన్లో ప్రస్తుతం 600 మీటర్ల పొడవుతో ప్లాట్‌ఫాంలు ఉన్నాయి. వీటిని 760 మీటర్ల నుంచి 840 మీటర్ల వరకూ పెంచనున్నారు. దశలవారీగా ఈ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని రైల్వే శాఖ నిర్ణయించింది.

కదిరి రైల్వే స్టేషన్లో ప్రస్తుతం 12 మీటర్ల వెడల్పుతో ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు ఎస్కలేటర్లు, లిఫ్టు ఎయిర్ కండిషన్, ఆడిటోరియంలో ఫుడ్ కోర్ట్ వసతులు ఉన్నాయి. వెయిటింగ్ హాల్, అధునాతన మరుగుదొడ్లు, ఉచిత లగేజ్ సౌకర్యం, సుశాలమైన పార్కింగ్, పిల్లలు ఆట స్థలాలు, బేబీ కేర్ గదులు, ప్రయాణికుల సమాచార వ్యవస్థను మెరుగుపరచడం, వికలాంగుల కోసం ప్రత్యేకించి ర్యాంపులు, స్పర్శ మ్యాపులు, తదితర వంటివి ముందుకు రానున్నాయి. దేశవ్యాప్తంగా 1,275 రైల్వే స్టేషన్లలో నూతన హంగులతో ప్రత్యేక మాస్టర్ ప్లాన్ తయారు చేసినట్లు కదిరి రైల్వే స్టేషన్ మాస్టర్ శివప్రకాష్ తెలిపారు. ఇందుకోసం రూ.24,470కోట్లు కేటాయించినట్లు ఆయన చెప్పారు. ప్రస్తుతం రైల్వేస్టేషన్లో ఉన్న సౌకర్యాల కన్నా 53 రకాల మౌలిక సదుపాయాలను సమకూర్చుతున్నట్లు తెలిపారు.

ప్రత్యేక మాస్టర్ ప్లాన్

అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద పనులు కొనసాగుతున్నాయి. ఇకపోతే రైల్వే స్టేషన్ల అభివృద్ధిలో ప్రయాణికులను భాగస్వాములను చేస్తోంది. ఇందులో భాగంగా రైల్వేస్టేషన్లలో చేపట్టాల్సిన అభివృద్ధి, సౌకర్యాలపై ప్రయాణికులు, ప్రజలతో అభిప్రాయాలను తీసుకోనుంది. రైల్వేశాఖ ఆయా స్టేషన్లలో ఎలాంటి సౌకర్యాలు కావాలో ప్రజల నుంచి సూచనలు సలహాలు కోరుతోంది. ఇందులో భాగంగా ఈమెయిల్, ట్విట్టర్ ద్వారా ప్రజల నుంచి అభిప్రాయాలను తీసుకుంటోంది. ఇప్పటికి జిల్లావ్యాప్తంగా 185 మంది తమ సూచనలు, సలహాలను అందజేసినట్లు అధికారులు తెలిపారు.

కదిరి రైల్వే స్టేషన్‌కు వస్తున్న రైలు

పేరుకే పెద్ద ఆసుపత్రి.. రోగం వస్తే అంతే ...

- ఇరుకు గదులలో వైద్య సేవలు
- నాలుగేళ్లుగా కొత్త భవన నిర్మాణ పనులు
- ఓపి కోసం ఎండలో పడిగాపులు
- కొన్ని విభాగాలకు డాక్టర్లు లేని పరిస్థితి

పజాశక్తి - కదిరి టౌన్

కదిరి పరిసర పది మండలాలకు కదిరి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి పెద్దదిక్కు. అనారోగ్యానికి గురై ఆస్పత్రికి వస్తే అక్కడ వైద్యం కోసం నరకయాతన పడాల్సిన పరిస్థితి.గతంలో వైసిపి హయాంలో ఉన్న భవనాలు పడగొట్టి కొత్త భవనాల నిర్మాణాలు చేపట్టారు. నాలుగేళ్ల కావస్తున్నా ఆస్పత్రి భవనాల నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎమ్మెల్యే కందికుంట చొరవ తీసుకోవటంతో ఆస్పత్రి భవనాల నిర్మాణ పనుల్లో వేగం పుంజుకుంది. కదిరి చుట్టుపక్కల 10 మండలాలు ఉండడంతో కదిరి ఏరియా ఆసుపత్రి ఏకైక పెద్దదిక్కు. వైద్యం కోసం ఆసుపత్రికి వెళ్తే అవుట్ పేషెంట్ విభాగం గదిలేక ఆరుబయట ఎండలో గంటల తరబడి రోడులు నిలబడే పరిస్థితి నెలకొంది. వివిధ వైద్య సేవల నిమిత్తం కదిరి ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి ప్రతిరోజు 600 మంది పైబడి రోగులు వస్తున్నట్లు అక్కడ గణాంకాలు తెలుపుతున్నాయి. ఇంత పెద్ద ఆసుపత్రిలో 24 మంది వైద్యులు విధులు నిర్వహించాల్సి ఉండగా కేవలం 19 మంది వైద్యులు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. పీడియాట్రిక్, జనరల్ సర్జన్, కంటి వైద్యం, ఆర్థో వంటి విభాగాలకు డాక్టర్లు లేనట్లు తెలుస్తోంది. అలాగే హాస్పిటల్‌లో సరైన వసతులు లేక రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు రోగులు వాపోతున్నారు.

వసతులు నిల్ : ప్రభుత్వం వైద్యం కోసం అధిక నిధులు కేటాయిస్తున్నట్లు చెబుతున్నప్పటికీ కదిరి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సరైన మౌలిక వసతులు కరువు. ప్రతిరోజు బెడ్ పైన దుస్తులు ఉతికి మార్చాల్సి ఉంది. అలాగే కిటికీలకు దోమల మెస్ లేక దోమలు గదులలోకి వచ్చి రక్తం పిల్చి పిప్పి చేస్తున్నట్లు రోగులు వాపోతున్నారు. వ్యాధి నయం అవడం అటు ఉంచితే మరింత అనారోగ్యానికి గురికాకుండా ఇక్కడి నుంచి వెళ్ళిపోతే మంచిదన్న ఉద్దేశంతో రోగులు వెళ్ళిపోతున్నట్లు సమాచారం.

అధిక సంఖ్యలో ఇతర ఆసుపత్రులకు రెఫర్

కార్పొరేట్ ఆసుపత్రికి వెళ్లి చూపించుకునే స్తోమతలేని పేదలు ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం వస్తుంటారు. అలాగే సాధారణంగా మధ్యతరగతికి చెందిన కుటుంబాలు, కూలీలు, కార్మికులు, వర్గాలవారు ఆసుపత్రికి వస్తుంటారు. వీరిని ఇక్కడ వైద్యులు పరీక్షించకుండానే అత్యవసరమని ఈ ఆస్పత్రిలో తగినన్ని వసతులు లేవని వెంటనే వెళ్లకపోతే ప్రాణాపాయం అని భయభ్రాంతులకు గురిచేసి బయట ప్రాంతాలకు రెఫర్ చేస్తుండడం గమనార్హం. సాధారణంగా ప్రతిరోజు కదిరి ఏరియా ఆసుపత్రి నుండి నాలుగు నుంచి ఐదుగురు రోగులను రెఫర్ చేస్తున్నారు.

కాసుల కక్కుర్తి : కదిరి ఏరియా ఆసుపత్రికి వచ్చే రోగులను ఇక్కడి కొందరు వైద్యులు పీల్చి పిప్పి చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కదిరి రూరల్ మండలంలోని ఓ గ్రామానికి చెందిన మహిళ డెలివరీ కోసం ఆస్పత్రికి వస్తే అత్యవసరమంటూ ఎక్స్‌రేను బయటకు రాయించిన ఘటన చోటు చేసుకుంది. అలాగే నల్లమాడ మండలంలోని ఓ గ్రామానికి చెందిన మహిళ కాన్పు కోసం వస్తే కాసులు కక్కుర్తి పడినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

కదిరి ఏరియా ఆసుపత్రి

సరిపడా భవనాలు లేక ఇబ్బంది

కదిరి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు సేవలందించేందుకు తగిన భవనాలు లేక రోగులకు కాస్త ఇబ్బందులు ఎదురవుతున్న మాట వాస్తవమే. కొత్త భవన నిర్మాణ పనులు పూర్తవుగానే సమస్య పరిష్కారం అవుతుంది. అలాగే కదిరి ఆసుపత్రిలో 24 మంది వైద్యులు విధులు నిర్వహించాల్సి ఉండగా 19 మంది వైద్యులు విధులు నిర్వర్తిస్తున్నారు ఐదుగురి వైద్యుల కొరత ఉంది.

విజయలక్ష్మి,
కదిరి ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్

కదిరి నియోజకవర్గ అభివృద్ధే 'కందికుంట' అజెండా

కదిరి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి పథంలో నడిపేందుకు స్థానిక ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆదిశగా ముందుకు సాగుతున్నారు. అందులో భాగంగా ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని టెంపుల్ సర్క్యూట్ కేంద్రంగా కదిరిని తీర్చి దిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ప్రజల ఆదాయం పెంచేలా కృషి చేసి వారి జీవన ప్రమాణాలలో మార్పు తీసుకొచ్చేందుకు ఆయన కృషి చేస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో భవిష్యత్తులో నియోజకవర్గ రూపురేఖలను మార్చేందుకు కృషి చేస్తున్నారు.

ప్రజాశక్తి - కదిరి టౌన్

- పట్టణాభివృద్ధిపై ప్రత్యేక ప్రణాళికలు
- చెర్లోపల్లి జలాశయం నుండి కదిరి పట్టణానికి నీరు
- బైపాస్ రోడ్డు పూర్తి తో తొలగిన ప్రజల కష్టాలు
- కూటమి అధికారంలోకి వచ్చాక సంక్షేమం అభివృద్ధికి పెద్దపీట

ప్రజలు, అధికారుల సహకారంతో కదిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు 20 ఏళ్ళుగా రాజకీయాల్లో స్థిరంగా కొనసాగుతున్నట్లు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ చెప్పారు. ఈసందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ కదిరి ప్రాంత సమస్యలపై తనకు స్పష్టమైన అవగాహన ఉందన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం లక్ష్యాలను నిర్దేశించుకుని, నిర్దిష్టమైన ప్రణాళికలతో ముందుకువెళుతున్నట్లు పేర్కొన్నారు. ఖాద్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానంను అభివృద్ధి చేయడానికి మంచి సంకల్పంతో ముందుకు వెళుతున్నానన్నారు. గత ప్రభుత్వాలకు ముందు చూపు లేకపోవడంతో కదిరి అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ప్రస్తుతం ఇలాంటి సమస్యలకు చెక్ పెట్టి కదిరి నియోజకవర్గ సమగ్రాభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు వివరించారు.కదిరి రాయచోటి ప్రధాన రహదారిని బాగు చేసినట్లు చెప్పారు. ఖాద్రీనరసింహస్వామి ఆలయ భృగుతీర్థం పనులను వేగవంతం చేసి త్వరలోనే భక్తులకు సౌకర్యంగా తీర్చిదిద్దనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఖాద్రీ లక్ష్మీ నరసింహ స్వామి క్షేత్రమైన కదిరిని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసి ఆర్థిక వనరుల రూపంలో స్థానికులకు ఉపాధి కల్పించడానికి మెరుగైన చర్యలు చేపడుతున్నామని వివరించారు. హంద్రీనీవా సుజల స్రవంతి మెయిన్ బ్రాంచ్ కెనాల్ ద్వారా సాగునీరు అందించి రైతులను అన్ని విధాలా ఆదుకుంటున్నామన్నారు. కుప్పం బ్రాంచ్ కెనాల్ ద్వారా నియోజకవర్గ పరిధిలోని పలు మండలాలకు సాగునీరు అందిస్తున్నామన్నారు. గతంలో వినాయక చవితి సందర్భంగా శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు సమయంలో తిరువీధులలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగేదన్నారు. ఈ నేపథ్యంలో విద్యుత్ అంతరాయం లేని పట్టణంగా తీర్చి దిద్దడం కోసం 4 కోట్ల రూపాయలు వెచ్చించి నూతన విధానంతో పట్టణ వ్యాప్తంగా విద్యుత్ టవర్ల్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. పట్టణ ప్రధాన రహదారి గుండా భారీ వాహనాలు వెళ్తుండటంతో చాలా మంది ప్రజలు శ్వాస కోస సంబంధిత వ్యాధుల బారిన పడి ఇబ్బందులు పడేవారన్నారు. అలాగే శ్రీమత్ ఖాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి వచ్చే యాత్రికులతో కదిరి నిత్యం రద్దీగా ఉంటుందన్నారు. ఈ నేపథ్యంలో ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని గత టిడిపి ప్రభుత్వంలో రూ. 220 కోట్లు ఖర్చు చేసి బైపాస్ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టామరు. అయితే అనంతరం వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పనులు మందగించాయని తిరిగి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పనులలో వేగం పెంచి నిర్వీర్యమైన బైపాస్ మార్గాన్ని ఈ వంద.్య కాలంలోనే ప్రారంభించామన్నారు. అదే విధంగా మున్సిపాలిటీలోని ప్రధాన కూడళ్లలో జీవిమాను సర్కిల్, జ్యోతిరావు పూలే, అంబేద్కర్, ఎన్టీఆర్, ఖాద్రీ లక్ష్మి నరసింహ స్వామి ప్రధాన కూడలిలలో హైమాస్ విద్యుత్తు దీపాల ఏర్పాటు పనులను చేపట్టామన్నారు. నియోజకవర్గంలో ఉన్న విద్యార్థుల సౌకర్యం కోసం టెక్నికల్ కళాశాలను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే కందికుంట వివరించారు. మున్సిపాలిటీలో భూగర్భ డ్రైనేజీ ఏర్పాటుకు త్వరలోనే పనులు చేపడతామన్నారు. నియోజకవర్గ పరిధిలో ఉన్న పురాతన దేవాలయాలను సైతం అభివృద్ధిలోకి తీసుకొచ్చి వాటి ద్వారా కదిరి నియోజకవర్గానికి ఆర్థిక వనరులను పెంచే విధంగా చొరవ తీసుకుంటున్నట్లు చెప్పారు.

ఇలా కదిరి అభివృద్ధిపై సంబంధిత అధికారులతో సమీక్షలు ఏర్పాటు చేసి ఇటు పట్టణ ప్రముఖులు అటు సంబంధిత అధికారుల పర్యవేక్షణలతో కూటమి నాయకులను కలుపుకొని సమీక్షలు నిర్వహిస్తున్నట్లు స్థానిక టిడిపి నాయకులు చెబుతున్నారు.కదిరి రూరల్ మండలంలోని చెర్లోపల్లి డ్యాం నుంచి పట్టణ ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఇటీవల కాలంలో ప్రణాళికలు సిద్ధం చేసి టెండర్లకు కూడా ఆహ్వానం పలికినట్లు చెప్పారు. వైసిపి ప్రభుత్వంలో అప్పటి నాయకులు ఎన్నికల ముందర తూతూమంత్రంగా నీటిని విడుదల చేశారని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎమ్మెల్యే కందికుంట ప్రత్యేక దృష్టి సారించి కదిరి నియోజకవర్గం తలుపుల మండలానికి హంద్రీనీవా కాలువల ద్వారా నీటిని విడుదల చేశారని వివరించారు. కదిరి మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న నేరాలను అరికట్టి ప్రజలు మంచి వాతావరణంలో ఉండాలన్న ఉద్దేశంతో ఈ మధ్యకాలంలోనే 40 లక్షల రూపాయలు వెచ్చించి 100 సిసి కెమెరాల ఏర్పాటుకు ఎమ్మెల్యే తనవంతు కృషి చేశారని స్థానికులు కొనియాడుతున్నారు.

2004 లో ప్రారంభమైన కందికుంట రాజకీయ అడుగులు

కందికుంట వెంకట ప్రసాద్‌ను మాజీ మంత్రి పరిటాల రవీంద్ర 2004లో రాజకీయాల్లోకి తీసుకొచ్చి ఆయనకు అండగా నిలిచారు. కదిరి నియోజకవర్గంలో మొట్టమొదటిసారి రాజకీయ సమావేశం రోడ్లు భవనాల అతిథి గృహంలో ప్రస్తుత ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆనాడు ఏర్పాటు చేశారు. రాజకీయాల్లోకి వచ్చిన తరువాత కందికుంట 2004లో జరిగిన శాసనసభ ఎన్నికలలో కొన్ని కారణాల వల్ల కదిరి నుండి స్వతంత్ర అభ్యర్థిగా రైలు గుర్తు తో పోటీ చేసి ఓటమిపాలయ్యారు. అయితే వచ్చిన ఓట్లు మాత్రం ప్రధాన పార్టీల అభ్యర్థుల కన్నా ఎక్కువ శాతం ఓట్లు పోల్ అవడంతో ప్రధాన పార్టీ కందికుంట వైపు మొగ్గు చూపింది. ఆనాడు జరిగిన పెను మార్పులతో టీడీపీలో చేరి పార్టీలో వివిధ పదవులు పొంది, 2009లో జరిగిన శాసనసభ ఎన్నికలలో టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి బత్తల వెంకటరమణపై 14977 ఓట్ల మెజారిటీతో గెలిచి తొలిసారి ఎమ్మెల్యేగా అసెంబ్లీలో అడుగు పెట్టారు. తరువాత 2014, 2019లో జరిగిన ఎన్నికలలో కందికుంట పోటీ చేసి ఓడిపోయారు. 2024లో జరిగిన ఆంధ్రప్రదేశ్ శాసనససభ ఎన్నికలలో కదిరి నుండి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన కందికుంట తన సమీప ప్రత్యర్థి వైసిపి అభ్యర్థి బి.యస్.మక్బూల్ పై 6265 ఓట్ల మెజారిటీతో గెలిచి రెండోసారి అసెంబ్లీ కి వెళ్లారు. కదిరి ఎమ్మెల్యేగా రెండవసారి గెలిచిన దాఖలాలు ఏ ఒక్క ఎమ్మెల్యేకి లేదు. ఆ చరిత్రను కూడా తిరగరాసిన ఏకైక ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్. కందికుంట వెంకటప్రసాద్ రాజకీయ జీవితంలో ఎన్నో ఆటుపోట్లు, ఆర్థిక ఒడిదుడుకులు ఉన్నా అన్నిటిని లెక్కచేయకుండా కదిరి ప్రజలే తన కుటుంబ సభ్యులు కదిరి ప్రాంతమే నా సొంత నివాసం అని భావించిన కందికుంట వెంకటప్రసాద్ ప్రజల ఆదరాభిమానాలను పొందుతున్నారు.కదిరి పట్టణంలోనే నివాసముంటూ తనను నమ్ముకున్న తన వాళ్లను తన ప్రాంతాన్ని అభివృద్ధి చేయడమే ధ్యేయంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ముందుకు వెళుతున్నారని తెలుగు తమ్ముళ్ల చెప్పుకుంటున్నారు.



బైపాస్ రోడ్డు ప్రారంభోత్సవంలో పాల్గొన్న కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, తదితరులు

గేట్లు ఎత్తి నీటిని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే కందికుంట

ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో భాగంగా వాహనాల నిలుపుదలకు బారికేడ్ల ఏర్పాటు

కొనసాగుతున్న ఖాద్రీశుడి ఆలయ కోనేరు ఆధునీకరణ పనులు

45వ వార్షికోత్స శుభాకాంక్షలు...
ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో అక్షరమే ఆయుదంగా
ప్రగతి పథంలో పయనిస్తున్న దిన పత్రిక ప్రజాశక్తి
45వ వార్షికోత్సవం సందర్బంగా పాఠకులకు,
సిబ్బందికి ఇవే మా
శుభాకాంక్షలు..
పి.వి.పవన్ కుమార్ రెడ్డి
టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక
కార్యదర్శి, కదిరి
పి.వి.అనిల్ కుమార్ రెడ్డి
కందికుంట వెంకట ప్రసాద్ గారు
కదిరి శాసన సభ్యులు

ప్రజాశక్తికి 45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
వాస్తవాలను వెలుగులోకి తెస్తూ,
ప్రజల మన్ననలను పొందిన
"ప్రజాశక్తి" దిన పత్రికకు
45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
యస్.బి.చలపతి
టిడిపి నాయకులు, మున్సిపల్ కాంట్రాక్టర్, కదిరి.

ప్రజాశక్తికి 45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
ఈ ఏడాది వర్షాలు బాగా పడాలి
రైతులు పంటలు పండి దినసలు బాగా రావాలి
మండలంలోని ప్రజలు రైతులు విధ్యార్థులు
సుఖ సంతోషాలతో ఉండాలి కోరుచున్నాను
రైతు : కె.జయరామిరెడ్డి
గాండ్లపెంట మండలం

ప్రజాశక్తికి 45వ
వార్షికోత్సవం
శుభాకాంక్షలు...
వాస్తవాలను వెలుగులోకి తెస్తూ
ప్రజాశక్తి పత్రిక దినదినాభివృద్ధి చెందుతున్న
సందర్భంగా "ప్రజాశక్తి" దినపత్రికకు
45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు..
ప్రజాశక్తి
45వ
వార్షికోత్సవం
నెంబలి జశ్వంత్
నెంబలి మహేష్

ప్రజాశక్తికి 45వ
వార్షికోత్సవం
శుభాకాంక్షలు...
అనునిత్యం ప్రజా సమస్యల పట్ల స్పందిస్తూ,
శ్రామిక వర్గ ప్రజల పక్షపాతిగా వారి సమస్యలు వెలుగులోకి తెస్తూ,
ప్రభుత్వం సాధించిన ప్రగతిని వెలుగులోకి తెస్తూ,
సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ముందుకు సాగుతున్న
ప్రజాశక్తి కి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
తుమ్మల అయూబ్ ఖాన్
మాజీ కౌన్సిలర్, టిడిపి నాయకులు, కదిరి